ఉ॥ కత్తుల బోనిశల్యములు గాజియపెట్టెడి జాతినేల పై
నొత్తిడిఁ జేయుచున్నదన నొయ్యనలేఁ జివురాకు పూవులన్
మొత్తఁగవైచి భర్తనిడి మించినభక్తిఁ జెలంగఁ బాదముల్
చిత్తమెలర్ప నొత్తి పతిసేవ సతీతిలకంబు భాసిలెన్.

చ॥ తొలుతఁ బ్రభాతవాద్యములతోఁ గనువిచ్చెడి
కన్య కోడికూఁ
తలు విని లేచుచుం జెలులు తన్గొలువ న్మనుకాంత మానిసే
వలు నొనరించుచుం బగటు బంగరుచేలముగట్టు నింతి నా
రలనె ధరించుచున్ మదిఁదిరంబగు భక్తిఁజెలంగె నిష్ఠమై

సీ॥ నెమ్మేను చెమరింపఁ గొమ్మలల్లనఁ గొట్టి
పర్ణశాలనుగట్టు బాటనేర్చె
కేలునొవ్వఁగఁ గంద మూలాదులను త్రవ్వి
తెచ్చి పక్వమునర్పు తీరునేర్చె
బడలికచేఁ దప్పటడుగు లొప్పఁగముంచి
నీరుపాత్రలలోన నింపనేర్చె
నలసటకోర్చి పూవులు పండ్లు దేవతా

ర్పనవస్తువులమర్చు సరణి నేర్చె

గీ॥ జడుపుతో మౌనిసేవించు నడతనేర్చె
బట్టఁదల నాశ్రమము శుద్ధ పఱుపనేర్చెఁ
చెలిమితో మూఁడుజాముల తిండినేర్చె
బుడమితేఁడైన శర్యాతి ముద్దుబిడ్డ !

శా॥ ఆరాకన్నెగుణంబు మెచ్చుకొనుచా రాయశ్వి నీదేవతల్
నీరంబుల్గొననామె వచ్చుతఱి వర్ణింపన్మది న్గోరి శృం
గారం బొప్పెడిరూపముల్దనర నక్కాంతామణి న్వాక్చ
మత్కారోదారులు నీతిబాహ్యమగు వాక్యశ్రేణినో నాడినన్.

మ॥ అతిరోషాన్వితచిత్తయై తరుణికింపైదోచు కన్దోయితోఁ
బతిభక్తిన్ దగునన్ను నిట్లనఁగ మీ వాకెట్టులాడెన్ మహో
గ్రతపశ్శ్రీయుతు మద్విభుం దలఁపరౌరా దుర్మతుల్ మీరు దే
వత లైతిరఁటంచు భర్త కెఱిఁగింపం బోయె నమ్మాటలన్.

ఉ॥ ఆవిధ మేర్పడ న్విని హుతాశనునట్టెఁడ యౌచుఁ గ్రిమ్మఱన్
దేవ భిషగ్వరుల్వనులు దీనిగుణంబు పరీక్ష చేసి మ
ద్భావ మెలర్చు టెట్లో యని భావిఁ గనుంగొని దివ్యదృష్టితో
ధీవరుఁ డౌట నత్తరుణి తెల్వికి మెచ్చు మునీంద్రుఁ డిట్లనున్

శా॥ వ రింగన్గొని వృద్ధుఁడౌ పతి వయోవంతుండుగా సద్వరం
బీ రేయం చనుమీ మదాజ్ఞనని నయ్యేణాక్షి పెన్భీతియుం

[illegible]

[illegible]

మ॥ చనవోక్కింతయు లేక మాఱుపలుకన్ శాస్త్రాత్మ నెప్డు దు:
ష్పిన నూఁకొంటయ కాని యొండెఱుఁగఁ బెక్ భీతివ్రతర్కింప
మనునో యంచు గుణబ్జనించె నీకధైర్యం బెట్లు వాటిల్లు
ట్లనుమానించుట ధర్మలోపమగు నంచకాంత దీనాత్మయై

మ॥ వరుఁడౌ సన్మునిచంద్రుని స్మనములో భావించుచుం జేల ౘ
గరుమేనిం గనుమాటు చేయఁ బదము ల్గంపింపఁ గ్రాల్గన్నుల
ధరణిం జూచుచు మైం వడంకఁ దలఁపు ల్తార్మాఱుగా నత్తఁ
దరుణీరత్నము మానికోర్కి తెలిపెం దాల్మిన్ సురల్మెచ్చగ

ఉ॥ దానికి మెచ్చివార లల తాపసుఁ డోడ్కొని రమ్మ నాఁగ
మ్మానవతీలలామ కడు మన్నన భర్తను దెచ్చె నమ్మదా
నూనజలంబుల న్మ్రపురు నూత్నవిధంబునఁ గ్రుంకి రమ్మఁజ
దీనిధు లొక్కపోలికనె తీరము చేరిరి దివ్యమూర్తులై.

చ॥ చిఱునగ వంకురింప సరసీరుహలోచన దిక్కుఁ జూచి సి
వఱపుర లేక నిల్చి మును నాకసి యొవ్వని గోరుకొందు ని

జీవరుఁడౌ నతండని యుదాత్తవచస్స్ఫూర్తి నుగ్గడిం పని
వ్వ అపడిచూచె నించుకయు భేదమెఱుంగమి సాధ్వి ముర్వరన్

॥ అక్కట మోసకృత్యమున నారడిబుత్తువె నన్ను నీశ్వరా
కనుచు సత్ప్రవర్తనము నిల్పఁగ దేయని నిశ్చలాత్మయై
క నిజ్ఞానదృష్టిఁ గని సాధ్విపతివ్రత సత్యకీర్తియా
కమలాక్షి మారసముఁడౌ చ్యవనర్షి కరంబుగైకొనెన్

॥ కురిసెఁబువ్వులవాన తెల్వఁగనెదిక్కుల్దుందుభుల్ మ్రోసెన
వరపాణిగ్రహణంబు నశ్వినులు తృప్తస్వాంతులై మెచ్చి రు
ర్వర సౌఖ్యోన్నతి నొప్పుపుత్త్రిఁగని యెవ్వాఁడీతఁడన్భ్రాంతిని
కరుణన్ భీకరచంద్రహాసధరుఁడై శర్యాతి చూపట్టినన్

॥ బొటబొటఁ గన్నీరొలుకఁగ
నటుమొగమై భీతచిత్తయై సతి నిలిచెం
గటకటపడి చ్యవనుండౌ
కపటివృద్ధుండగుచు మామ పదముల కెఱఁగెన్

సీ॥ ధన్యోస్మి యసి మెచ్చి తనయ నల్లునిఁ బ్రీతి
దీవించి హర్షాబ్ధిఁ దేలె ఱేఁడు;
ఒకజన్న మొనరించుటకు మామఁ బురికొల్పి
యాశ్వినేయులఁ బిల్వనంపె మౌని
యది గాంచి వీరు సోమార్హులని వజ్రి
హస్తమెత్తెను సహస్రాక్షుఁ డల్గి

తద్భుజాస్తంభనోదగ్రుఁ డమ్ముని వేల్పు
నతిఘోరకృత్యా యుద్ధతి నెదిర్చె

గీ॥ శరణుఁ జొచ్చితిననుసురేశ్వరుని బ్రోచి
యనఘు లశ్వులు సోమాహార్హు లని విధించి
కడు సమర్థుండు చ్యవనర్షి గణనఁ గాంచెఁ
బరమసాధ్వి సుకన్య యుర్వరఁ జెలంగె.

మంగళాంబ.

క॥ [illegible]

ఉ॥ మంగళనాటి ప్రాజ కుసుమాంబులఁ గోయుచు బాలికామణీ
రింగనిబొమ్మపైఁ బొసఁగె సతి గుచ్ఛము లంటి ప్రాచుతే
వం గనిపింపఁ జూచునృప బాలుని మామతలంచె సాధ్వియా
బంగరుబొమ్మ సత్యమని భావనచేసివినిశ్చితాత్ముఁడై

శా॥ ఈబాలుండు వరప్రసాది మనువాఁడీగండముం బాసి నేఁ
డీబాలన్వరియించుఁగాకనుచు వేయేతెంచితాఁగొంగును
ల్లాబాటన్వడిపైచె నత్తరుణిరోషాశ్చర్య భీతాత్మయై
తాఁబైకొంగువిదల్చి విప్పికొనిభర్తంజూచుచుం గ్రిమ్మతోన్

ఉ॥ యెవ్వరొ రాకుమారుఁడని యే మదిఁదోఁచెను వానిసోయగం,
బెవ్వరియందుఁజూచితిమె యిందు జయంత వసంత కంతులున్
గవ్వకుసాటిరా రతనిఁగన్గొనవర్ధని మేమ మేని నే
నవ్వనిసల్పనైతినక ౦రా! వెనులజ్జకులొంగి బేలనై

మ॥ జనకుఁడున్ యాచన చేయునిం ప్రజకు లేరై నాగనుంగొంమరం
చనువాసించిను జగకు నొచ్చుకొనఁ బేరాస న్వితర్కించుఁగ

[illegible]

[illegible] దిక్కులన్నియు [illegible]
పుడు దక్షిణ [illegible] యా [illegible] తమ్ము [illegible]

ఉ॥ గౌరికిఁ బూజఁ జేసి తనకన్నవ నర్పిలు బాలు బాల నా
కోరినభర్తఁ గూర్పుమని కోమలి భక్తిని మ [illegible]
ఘోరున వాద్యసంతతి సభాంగణమంతయు [illegible]
రారమణీయ మంటపము [illegible] జేర్చి [illegible]

చం॥ అనుకొను పెండ్లిబాలుకున కప్పుడె వచ్చెను కాకినాడ [illegible]
ఘనమగు వ్యాఘ్ర లగ్న శుభకాలము చేరువ యయ్యెఁ బాలకో
టనుగల రాజకుమారకు నడంకువఁ దెచ్చిరి వారె యందఱున్
బనిచిరి మేనమామ ముదమందుచు నల్లునిఁ దెచ్చెఁ బెండ్లికిన్

కం॥ అప్పుడు వస్త్రత్రయమును
చెప్పిరి పాణిగ్రహణము జేయుండని నే
రొప్పఁగ బ్రాహ్మణవచనముల
నప్పెండ్లి వధూవరులు ముదంబున దేలన్

ఉ॥ మంగళవాద్యనృత్తవర మంత్రిసమాదరధర్మసత్క్రియన్
మంగళసూత్రధారణము మవ్వపుఁ గూర్మిఁ జెలంగె నెల్లరున్
బొంగుచుఁ జూడ సప్తపదముల్ మొదలౌ విధులెల్లఁ దీర్చి
రింగని సాధులెల్ల భళిరే యని దీవన లిచ్చి రత్తఱిన్॥

శా॥ శయ్యాగార మలంకరించి ఇటులా శ్చర్యంబు సంధి

మంగళాంబ.

క॥ [illegible]

ఉ॥ మంగళనాగపూజ కుసుమంబులఁ గోయుచు ... కాలాను వా
లింగని బొమ్మపైకిఁ గసరెన్ సతి గుచ్ఛము లంటి పూచుకే
వం గనిపింపఁ జూచు నృపబాలుని మామ తలంచె సాధ్వి యా
బంగరుబొమ్మ సత్యమని భావనచేసి వినిశ్చితాత్ముఁడై

శా॥ ఈబాలుండు వరప్రసాది మనువాఁడీగండముంబాసి నేఁ
డీబాలన్వరియించుఁగాకనుచు వేయేతెంచి తాఁగొంగుము
ల్లాబాటన్వడివైచె నత్తరుణి రోషాశ్చర్య భీతాత్మయై
తాఁబైకొంగువిదల్చి విప్పికొని భర్తంజూచుచుం గ్రిమ్మరెన్

ఉ॥ ఎవ్వరొ రాకుమారుఁడని యే మదిఁదోఁచెను వానిసోయగం,
బెవ్వరియందుఁజూచితిమె యిందు జయంత వసంత కంతులన్
గవ్వకుసాటిరా రతనిఁగన్గొనవర్ధని మేన మేని నే
నవ్వానికిల్వనైతినకటా! పెనులజ్జకులోఁగి బేలనై

మ॥ అనుచున్ ... యాచనచేయుచున్ భుజచతుర్ధై నాగనుంగొంమరం
చనుమా ... సింహ ను జంతు నొచ్చుకొనుఁ బేరాస న్వితర్కించుఁగ

[illegible]

[illegible]

గ్రైవేన క్షత్రం ... ప్రాగ్జ్యోతిషము దిక్కులన్నియు ... [illegible]
పుత దప్పైన ... గి యూ ... [illegible]

ఉ॥ గౌరికిఁ బూజఁ జేసి తన కన్నవ నశ్రులు జాలువారఁగా
శ్రీరి నభర్తృఁ గూర్పుమని కోమలభక్తిని మ్రొక్కె ... [illegible]
భోరున వాద్యసంతతి నభోగతిఁ బర్వఁగ తెర్లు ... [illegible]
రాచమహేయ మంగళము ... [illegible]

చం॥ అనుకొను పెండ్లి బాలకున కప్పుడె వచ్చెను శాకిపాన్నులు
ఘనమగు వ్యాఘ లగ్న శుభకాలము చేరువ యయ్యెఁ బూలతో
టనుగల రాజమారికు నడంకువఁ దెచ్చిరి వారెయందఱున్
బనిచిరి మేనమామ ముదమందుచు నల్లుని దెచ్చెఁ బెండ్లికిన్

కం॥ అప్పుడు వస్త్రత్రయములు
చెప్పిరి పాణిగ్రహణము జేయించిరి నే
ర్పొప్పఁ బ్రమాణవచనముల
నప్పెండ్లి వధూవరులు ముదంబున దేలన్

ఉ॥ మంగళవాద్యనృత్తవర మంత్రసమాదరధర్మసత్క్రియా
మంగళసూత్రధారణము మవ్వపుఁగూర్మి జెలంగ నెల్లరున్
బొంగుచుఁ జూడ సప్తపదముల్ మొదలౌ విధులెల్లఁ దీర్చి
రింగని సాధులెల్ల భళిరే యని దీవన లిచ్చి రత్తఱిన్।

శా॥ శయ్యాగార మలంకరించి చెలులా శ్చర్యంబు సంధిల్లఁ

ట్లైమ్యోకేడక్కల నవ్యభూవరుల నత్యాసక్తిఁగ్రన్నేసి రా
యొయ్యారంపు గడానిబొమ్మ కెదురై యుగాంహిగన్పట్ట న
య్యయ్యో భర్త కపాయమౌనొ యనడాయఁ వచ్చిధీరాత్మయై

మ॥ తనకై మంగళగౌరి నోముసకు నా స్థఁ దల్లియుద్యాపనం
బొనరఁ జేసిన కుండ చెంతనిడి లోనూహించి సర్పంబు పు
ట్టనపైఁ బెఁ వసిఁచుంచుఁ గనుచు కుండఁ రైకతోఁ గట్టివా
సెనఁ గట్టెఁ దగుచోట భద్రమొనరించెఁ సాధ్వినిశ్చింతయై

మ॥ తొలిజావాటను మేనమామ యతనిఁ దోడ్కొంచు నే
గంబ్రభా
తలసద్వాద్య చయంబు మ్రోయ తజ్జికాంతారత్నముఁ మే
ల్కనెఁ॥
తెలిసెఁ మగార్భ వసుండితండనిరి సాధ్వీరత్న మీక్షించి బి
ట్టులికెఁ మత్పతిగాఁడితం డెవఁడటంచూహించి బేరల్కతోఁ

ఉ॥ కూడదు కూడదంచు తనకుఁ గలవారలు దెల్పనెచ్చెలుల్
వీడుట పాడి కాదని వివేకముపోలె వచింప నీతఁడె
వ్వాఁడని ధిక్కరించి నృపబాల చివాలున లేచికమ్మ తేఁ
వాడిఁ గలట్టి తెల్వికొక వన్నియగా మది నేవగించుచుఁ

మ॥ అగునే యింతటి నీతిబాహ్యమగు కార్యంబిద్ధరఁ జెల్లునే
తగువారంచను పేరుఁ బెట్టికొను పెద్దల్ జెప్పు వాక్యంబులి
టగునే సిగ్గఁటే తాను పెండ్లికొడుకం చాతండెటు లంచ్చె బే

లగునే నా మనసెట్టు లోకప్రవర్తనకటా యన్యాయమై తోఁచెడిన్

ఉ॥ కాలము శీతలమైన వడ గ్రీష్మని యోశిడి వస్తుజాలము
క్షాళనమొ యున్నతిఁ బొరయఁగఁ జేసెడి నిష్ఫలంబె! దోఁచు న
శ్లీలిక చిత్తవృత్తి మది నెన్నుచు నెప్పుడుఁ బెంప నక్కటా
శీలము దూల బోధనము చేసెద నింతటి పాపమున్నదే

శా॥ రానీ శోష మెంచారిక్రైన విడనే రస్తీతిమార్గంబెదన్
కానీ దైవము నాదెసం గలిగి సత్కారుణ్యముం జూపడే
నేనే నిక్కపుగా చబిక్షవని మనస్సిల్ మెచ్చఁ బ్రాశస్త్యముం
జ్ఞానానందముఁ జెలఁగ వర్తిలెద నా హ్లాదంబు సంధిల్లఁగన్॥

మ॥ అని తీర్మాన మొనర్చు నెమ్మనముతో నక్కాంత దీపింపఁ ద
జ్జనకుండుం గని సంతసిల్లి తనయన్ స్వాదూక్తులన్ దేర్చి తా
ల్పనయాతార్థులెవారో యేగుటను స్వాస్థ్యైరత్నమావ్వారలే
జని రేమో యను సందియం బొదవ బజ్జన్ ద్రిప్పి లో నిల్పినన్॥

ఉ॥ పట్టితి నొక్కసద్వ్రతము పాంథజనాళికి నన్నసత్రమున్
బెట్టి భుజించు వారలకు వీడెములం బెదనొక్కయేఁడు నా
కట్టెదుటన్ హృదీశ్వరుని గన్గొని ప్రాణము నిల్పుదాన న
ట్టిట్టననేల దీనికిఁ గడింది విచారము నొందనేటికిన్

చం॥ అనుచు విరక్తయైనసుతకా యిది కాదదనాఁగ నోడిత
జ్జనకుఁడు సమ్మతించె నలసాధ్వి వ్రతంబటు సల్పఁజొచ్చెనో

య్యన దెఱచాటుగా నిలిచి యాకులఁబోగల నందువారల్
గనుగొను చుండె నిత్యమును గన్నులు కాయలు గాచునట్లుగన్

శా॥ ఏ రాజ్యంబున వాఁడొ యిల్వెడిచిరా నేకారణంబౌనొ, యూ
రూరేలన్ దిరుగాడఁగా వలసెనో యుద్యానకేళీవశన్
జేరన్ గారణమేమొ పెండ్లికెటువచ్చెన్ గ్రమ్మఱన్ బోవఁగా
నా రాజన్యునకెట్లొసఁచె జనకుండమ్మాయ నూహింపఁడో॥

మ॥ వ్రతకాలావధి చేరువయ్యెనిఁక నా భాగ్యంబదెట్లున్నదో
యతఁడేలా గనుపించు నాకనుఁ గత్యాపన్ననై యుంటి ని
వ్వెతలన్ బాపుట కెవ్వరోపుదురు దేవీ సన్గటాక్షించి మ
త్పతిరాకన్ గనఁ జేసి కావఁగదె త్వత్పాదాబ్జముల్ నమ్మితిన్

ఉ॥ నవ్వుల కేని గష్టములు నాటునటంచును నేనెఱుంగనీ
అవ్వెకు బాలుగావలసి యాయిగ నాహృదయంబొనర్చెనో
యివ్వెత లెట్లువాయు పరమేశ్వరి బ్రోవఁదలంపుమక్కటా
గవ్వకు సాటిరాదనెడి కాయము మోయుటకెట్టులోపుదున్

ఉ॥ గండముగాచి కొమ్మనచుఁ గన్నులఁగట్టిన యట్లు సర్పము
ద్దండతరాఁగలన్ బలికి తల్లిరొ బొట్టనవ్రేలఁ గట్టుల
ఖ్యండనుగాటునందుచు మహోహారగ మప్పుడె కుండ జేరనా
ధుండు మనన్ గటాక్షమిడు తొయ్యలి మంగళగౌరి ప్రోవవే॥

మ॥ అనిలోలోన, గృశించు కూర్మిసుత నత్యాపన్నఁగన్గొంచున

జ్జనపాలుండును బంచె వేగరుల దీక్షఁ సద్రిసల్ మూఁడు బు
ణ్యనదీక్షేత్రచయంబులన్ వెదకి కానన్ రాఁగ వారట్లు చె
ల్పిన ఖిన్నుండయి యల్లునింగనక నిర్వేదంబుతో వర్తిలెన్ ॥

మ॥ తెరచాటై విడెమందు పాడతత్రిపై దృక్సంతతుల్ వర్వన
చ్చెరువౌనట్లు మనోహరుండు గనుపించెన్ బ్రాణరక్షామ
త్తరుణీరత్నము, ముద్దుటుంగరములం దార్కొనఁగా బాపె
నెల్లరు మెచ్చన్ సురదుందుభుల్మ్రోసె మ్రోలన్నాకౌకసా నా
నవన్

సీ॥ పుత్రిప్రాణము నిల్పి ప్రోచితేయని కౌఁగి
లించి యల్లునిగారవించె ఱేఁడు
ననుఁ గూర్చి నీవిటు నవసితేయని మెచ్చు
కొని ప్రేమఁ జూపె నవ్వనితభర్త
బ్రతికివచ్చితె తపఃఫలమయంచనురక్తి
పతి సేవఁ జెలఁగె నున్నత గుణాఢ్య!
తల్లిఁ దండ్రిలఁ జూడఁ దలచితే యని వారి
నానందమునఁ దెచ్చె మేనమామ

అచట హా! పుత్ర ! యను వార లలర మ్రొక్కు
తనయుఁ గాంచు మోదము బలంబొనరఁ గూర్చె
దంపతుల వేడ్క తామరతంపరయ్యె
సతత మిల మెచ్చె మంగళవతి చరిత్ర

సత్యవతి

శా॥ శ్రీవీరార్జ నిరతాన్నదాత యను వాసిం గాంచుచుం
గాఢము
గ్రామస్థుండు గుణోత్తరుండొకఁడు మిత్రఖ్యాతి దీపించు న
మ్మాన్యమ్ము న్గొల్చును భక్తుఁడై తనరు శ్రీరామానందగోస్వామినిం
తే మన్నించను సాధ్వి సత్యవతి తస్నిక్షించు వారౌ ననన్

శా॥ లాహోర్ప్రాంతమునన్ జనాళి మది నుల్కం దొమ్మి
గావించుచుం
బేహారుల్వాట గంది ఆచ్ఛవడ గేవీ సింహుఁ డుద్యోగి యై
బాహాటంబగు కంపెనీ ప్రభుత పర్వన్ హల్లకల్లోల మా
నాహారావమెసంగఁ బన్నిగొను నిత్యంబున్ దయాశూన్యుఁడై॥

ఉ॥ లేదు సుభిక్ష మర్ఘ పలుకు లేఁజివురుం గనరాదు చెట్లఁబై
లేదియు మొల్వ నేల పదునెక్కదు గ్రీష్మము మెండు కాపుఁలం
బేదఱికంబు నొంద పను వీథికి నల్లని మబ్బు కప్పదున్
రాదు పోటుకన్ జినుకు రాలుట లేదది యేమి చిత్రమో!

శా॥ మాన్యంబై తగుభూమి పన్నడిగి రామానందగోస్వామిసా
త్రన్యాయంబుగ నాక్రమించి కొనె వాఁడా తండు రంగాపురిన్
ధన్యుల్ శిష్యులటంచుఁ దావలస పోదారి న్నిరోధించి దా
ర్ఢ్యం బొప్పఁగ రాట్సభ న్నిలిపిరా రక్షాభటుల్ క్రూరులై

సీ॥ క్రూరశిక్షలకు నలుఁగుచు దంపతుల వచ్చి
కానలేక బెగఁ బొందు గుంపులొకచోఁ;
గొల్లఁ గొట్టి సొత్తు నెల్లఁ జూచుచు నొక్క
నడఁచి వాపోవు జనులొకచోఁ;
మరియాద గలకుటుంబముల రచ్చలఁ బెట్టి
పట్ల భీతిలు మానవతుల యొకచోఁ;
సిగపట్టి యీడ్చి తమ్మగను చేయఁగఁ దాళఁ
జాలక విలపించు సతులొకచోఁ;

గీ॥ పెద్ద కొరడాల దెబ్బల పెంపుతోడ
దండి మగలైన నరవారు పిండుతోడఁ
గొలువు దీరు దేవీసింహు బలిమిఁ దూఁక
ఖడ్గ మెత్తెఁ బ్రేమానంద ఘనభుజుండు!

మ॥ జడుపొక్కింతయు లేని యాఘనభుజుండంకించుచు నా
డ్యాటుల్
పెదతక్కువ్యాఢింగట్టి వీపుపనులన్ బెన్దెబ్బల న్మోదుచుం
బడవైవం గని శోకవేగమున రామానంద గోస్వామి యా
కొమరుం బాసి తపించుకొండలిని దోడ్కొంచు జనె న్గానల।

చ॥ సహగమనం బొనర్తువని సారెకు వేడెడి ముద్దుకోడలిన్
బహువిధ నీతివాక్తతి నివారణఁ జేసె నతండు మామయై
సహనము దాల్చి సత్యవతి చక్కఁగ సేవలొనర్చి కొల్చుచున్
విహితగతిం బ్రవర్తిలెఁ బవిత్రచరిత్ర వివేకసంపదన్

సీ॥ పను లేమి వలయునో యన భీతి మాకు లే
వక మున్నె సమకూర్చు వలయువాని
గమ్మనికూరఁ జక్కఁగఁ జేసి యన్నంబు
నాదరంబునఁ బెట్టు నమితభక్తి
మడిపంచె మొదలుగా నిడువస్తుసముదయం
బడుగక మున్నె నెయ్యమున నిచ్చు
బనిలేని తఱిఁ గనంబడ స్వామి నూహించి
యొదిగి కాలము పుచ్చు నొక్కరీతి

గీ॥ నేల బ్రతికితి నే నంచుఁ జాలి నొందు
సహగమనము మాన్పుట దుఃఖ జనక మార
యేమియుపకార మిది యంచు నేవగించు
మతికి విశ్రాంతిలేమి సన్నుతగుణాఢ్య॥

ఉ॥ అట్టు లరణ్యమార్గచరులై చనువారికి భీకరంబుగా
గట్టుఁడు కొట్టుఁ డానరులఁ గాలియ పెట్టుఁడు స్త్రీలఁ బెన్ జెరల్
పట్టుఁడు నిల్పుఁ డన్నతిన వాక్కులు వీనులసోఁక మామ హా!
కట్టిఁడి దైవమా! యని వగన్ దనకోడలిఁ జూచియిట్లనున్.

శా॥ బిడ్డా! నన్నొకతండ్రిగా మనుతు నీ పేరెల్గులన్ వింటివే
బిడ్డండాగతి దూరమయ్యె నిఁక దే వీసింహుఁ డిక్కానలో
నడ్డంబై చెఱఁ బట్టునన్విడిచి పోమ్మమ్మాయనన్ దుఃఖమే
యొద్దుంగానని సంభ్రమమట్లొదవ ధైర్యోపేత దానిట్లనున్.

చ॥ నినునొక [illegible]
చనుగొను [illegible] నుదా [illegible]
ఱ్ఱును జెప్పు [illegible]
స్నసూమ [illegible]

మ॥ సుకుమారీ [illegible]
మ్మిక చేకొంది కడాసి యీమె గొని పో [illegible] నై
యిక నాలస్యము లేదు లేదనియె నవ్యో ణాక్షి యాజెట్ల చెం
తకు డాఁగంజనె ముట్టడించి రతసం దర్పాన్వితు లార్పిద్భటుల్

చ॥ కుటజము చెంత నిల్చి యల కోమలి దుష్టుల దుర్వినీతికిం
గటకట నొంది ఱచ్చవడిఁ గన్గొనెఁ గన్గవఁ గెంపు దోఁప వా
రటు మొఁగమాఱెఱింగి హృదయంబు చలింపసుశీల సువ్రితం
బెటు లగునోయటంచు వగ నెంతయు యోజనసల్పె నెమ్మదిన్

సీ॥ హా! జీవితేశ్వర యడవిపా లగునన్న నా
దరించుటకు రా వైతివేల?
పలుమాఱు గని యింటి పనులు సేయుట కేని
సైపక తిరుగు నీచందమేది?
గృహకృత్యముల నెల్ల నెఱిఁగి చేయుదువంచు
నుప్పొంగుచుండు నీయూహ లేవి
పరవశపాటుల భంగ పాటొర్వ లేవు నీ
యిల్లాలికష్టంబు లెట్లుతప్పు?

నేమి చేయుదు నీమఃఖ మీఁదు బెట్టు
లనుచు బెగ డొందె మూర్ఛిల్లి యపుడె తెలిసి
మాటలోఁ బ్రాణవిభు వస్త్రములను దీసి
గోలుగోలున విలపించెఁ గోమలాంగి

శా॥ నీకై తెచ్చితిఁ గొన్ని వస్త్రముల వీని న్రీతుగా నిచ్చితే
నా కీరూపము దాచికో ల్వలసె హా నాథా! యనుజ్ఞార్థమై
నే కేల్మోడ్చెద దీనురాలి మొఱ మన్నింప న్మదిం గోరెదన్
లోకుల్ల న్నురుపాకృతి న్గనఁగ నాలో నిల్చి కాపాడవే!

మ॥ అని శోకం బాక కొంత మ్రింగుకొని యయ్యా వస్త్రము
ల్దాల్చుచున్
జనము ల్తన్గనుఁగొందురే మొ యనుచున్సంకోచమున్పొన్న మా
టను నల్దిక్కులఁ బాఱఁజూచి తనదండ న్గల్గు నయ్యార్యరం
దను రక్షింపఁగఁ గోరె నామె విధికృత్యం బంచు వారెన్నగన్

శా॥ నేనెపుత్రుఁడనొ చుఁబట్టుదలతో నెగ్గింతు నికార్యమున్
మానప్రాణము లిప్డు కావవలె రామానందగోస్వామి కం
చానారీమణి పూర్ణియాదరిశే కారాగారనాథు న్ఘనుం
దానై గాంచెను రామసింహుని జమాదారంచు విఖ్యాతిచేన్

మ॥ భయభక్తుల్గల బాలకుం డనుచు విశ్వాసంబు గల్పించి త
ద్దయకుం బాత్రతఁగాంచియల్పమగు జీతంబందుచుం గొల్వులో
నయమొప్పం బని చేయుచు న్మెలఁగి నానక్నామధేయంబు ని

శ్చయమై వ్రాసి గడింప నయ్యధిపు నుత్సాహంబున న్వర్తిలెన్

చ॥ తనపను లెల్లఁ దీరిచి యథార్థముగా మనుచుండి యెవ్వరే
పని నొనరింప వేడిన నవశ్యము చిక్కను దీసినట్టులా
పని నెఱవేర్చును న్మెలఁగి పన్నియు వ్రాసియుఁగాంచుచుంటమ
న్నన గలవాఁడటంచును ఘనంబగు నమ్మిక ముంచి రెల్లరున్

ఉ॥ ఇట్టులు కొల్వుచేయఁగఁ దదీశ్వరుఁడా కొక్కెడ బందిశాలలోఁ
బెట్టినవారిఁ జూచుపని పెట్టెను వీనికి మామ నానవాల్
పట్టి సదూహఁబన్ని యొక వైఖరిగా విడిపించె కానఁ గ
న్పట్టిన యోగినీగృహము పజ్జ వసించిరితాను వారలున్

శా॥ వారల్ మాటల వెంటమాటలుగ దుర్వారంబు లౌకష్టముల్
ప్రారంభించిన దాది వాకొనెడుచో నాలించి కంటిన్నుమీ
మారాకారుని బందిశాలకడఁ బ్రేమానందుఁడన్వాని నం
చారూఢి న్వచియించె యోగినియు హర్షస్వాంతులై రెల్లరున్

మ॥ పదిరెండేడుల నుండి దుఃఖముల కై పాల్పడ్డ డెందంబుచే
బ్రిదిరెన్ భర్తయ టన్న వార్తవినికిన్ బల్మారు యోజించినే
నిది నిక్కంబనఁ జాల న న్తలఁపుతో నెంతే వితర్కించి యా
పద వాయు న్సతి యోగినిం బిలిచె సంభాషించి రాయిర్వురున్

ఉ॥ చూచితె సుందరాంగుఁడనుచు న్వచియించితి యక్కాను వీరిలోఁ
నాచెలువంబె వారికడ నైనఁ జెలంగునె తాతపోలికం

రో, చెనుబెద్దవాఁడాఁ యటు తోపవ నింపునయాస్సు కాఁడెయా
నా చెఱసాల యొక్క మహాత్మ్యలు త్రిక్రమము కాళికాపురీ

చ॥ కనుకు ప్రహ [illegible] కల్పగించిరా
సిరి బంచాక్కఁ జేసు సనిచె గెంభక్తి [illegible] చింది వా
రను కుఱ్ఱఁ జేసి కి [illegible] ంగఁగ భృత్యుఁడు [illegible] కు సూప న
చ్చె సతి కాళికపుట్టము విశేషములు గ్గన రామకృష్ణుఁ డై

ఉ॥ అక్కడి కార్యసాధన ధనార్జనకెద్దియుపాయ మంచుఁ దా
నొక్కడ నిల్చి నిండుమది యోజనఁ జేయుచు నున్కి నెవ్వరో
చక్క నికాకితంబు లఁట జారు టెఱుంగక యేగుచుండ నా
దిక్కున కేగి వాని నిడె ధీనిధి గైకొని యాతఁ డిట్లనున్

ఉ॥ ఇచ్చితి ప్రాణదాన మిపు డేమిగొనొనర్చి ఋణంబు తీర్తుమీ
వచ్చినకార్యమే మనిన వానికిఁ దద్విధ మెల్లఁదెల్పెనా
వచ్చిన చిక్కుదీర్చి తనభర్త నతండిడె భక్తిమీఱఁదో
డ్తెచ్చెను సాధ్విమామ తన తెల్వికి నీతికి మెచ్చి మేలనన్

సీ॥ తండ్రి గుర్తించి వందనమొనర్చుచు దాసి
సేమం బడిగిభృత్యుఁ జేరఁబిలిచి
యటునిటుఁజూచి సత్యవతి యెక్కడగాన
రాదుగాయనుచు సంభ్రమతనొంది
మునుపటి స్త్రీరూపమునుదాల్చి సతియుంట
గనులారఁ గనిహర్ష కలనఁగాంచి

Sree Satkathamanjari.

Vol. III.

(SITA)

By

G. ATCHAMAMBA.

PRINTED AT THE CHANDRIKA PRESS, GUNTUR

1920

PRICE RE. 1.

శ్రీ సత్యభామమఞ్జరి.

(తృతీయ భాగము)

శ్రీమతి గుంము, అచ్చమాంబికా ప్రణీతము.

చంద్రికా ముద్రాక్షరశాల

గుంటూరు.

1920

దీనివెల 1-0-0

శ్రీ రస్తు.

విషయసూచిక

శ్రీపరబ్రహ్మణేనమః.

పీఠిక.

ఇయ్యది శ్రీ సత్యకథామఞ్జరియందు తృతీయభాగము. ఇందు సీతమనోభావములు తొమ్మిదిస్థితులయందు వర్ణింపబడియున్నవి.

ఈగ్రంథమున మొదటి సంపుటమును బ్రచురించునపుడు నామేనమామగారైన కీ॥ శే॥ గుండు వాసుదేవశాస్త్రిగారు నాపేర పండితాగ్రేసరులకుఁ జేసిన విజ్ఞాపననే తిరిగి వక్కాణించుచు నీ సంపుటమును బ్రచురించుచున్నాను.

చ॥ ఇలఁగల సత్యవిప్రవరు లెంతయు లక్షణవేత్తలై సభా
స్థలులఁ జెలంగు పండితపితామహులుం దమకూర్మిపుత్రియుం
జెలియలుఁగాఁ దలంచి ననుఁ జిత్తములన్గరుణించి తప్పుల
న్గలిగినఁ జూచిదిద్దుదురుగాత క్షమింతురుగాత నిచ్చలున్॥

వాసుదేవసదనమ్
అరండల్ పేట
గుంటూరు, 14—12—20.

ఇట్లు,
గుండు అచ్చమాంబ.

క౦॥ శ్రీమెఱయంగ ముమ్మూర్తులుఁ
దామై మేఁగ్గోరఁదగు సుధానిధి వాత్మా
రామబ్రహ్మము సీతా
రామా! యవధారు లోకరక్షణకామా॥

శ్రీరస్తు.

శ్రీ సత్యభామఞ్జరి.

—• సీత •—

(విల్లుగాంచిన తరువాత)

ఉ॥ శ్రీ విలసిల్లఁ బాటఁబొలిచెన్ శివువిల్లటు నైదువేవురా
చేవను రాకుసోపములచే జనకాత్మరుజార్తి కశ్యేనీ
దేవతలట్లరాఘవులు తేజరిలన్ వరకన్యసీత స
ద్భావసుఖాబ్ధి నూహాలోకభంగిఁ దరంగములై ప్రవర్తిలన్॥

మ॥ తలఁపుల్మిన్ముట్టమైన వేనగన్ననంతంతన్ వెసం బుచ్చునె
చ్చెలులంజూచినఁజంకుక్రొత్తసొగసై చెన్నొందునెమ్మొ
ముకొం
దళుకుల్ చిల్కెడువింతమూడ్కలోలయందన్వ్యంగిచిత్తంబుకొం
దల మొందంగదు వెచ్చనూర్పులు చెంతల్ దాఁబరీక్షించుచున్॥

॥ఏమది? విల్లదెచ్చుటకె? నెవ్వరికై? మునివెంట వచ్చు శ్రీ
రామకుమారశేఖరుఁడె ప్రాణవిభుండగుఁగాక యీశ్వరుం
డామహనీయ కార్ముకము నల్లన వంపఁదలంచుఁగాక నా
క్షేమమె కోరుమాజనకు చిత్తమెలర్చునుఁగాత నెమ్మిమై॥

మ॥ కనునో వింటిని బ్రాఁతిదన్ తలఁపుశోఁ గ్రైకోలుపేక్షించునో
నకుండిప్పని చెప్పఁ బూనుకొనునో సందిగ్ధమంచెంచునో
మునిచిత్తం బెటులుండునో! విభుని తమ్ముండెట్లు భావించునో
యనుమానాస్పదమైన గొప్పవిషయంబై నట్లు కన్పించెడిన్॥

ఉ॥ రాజకుమారవర్గము పరాజయమొందు టెఱింగి శౌర్యవి
భ్రాజితమూర్తిఁ గైకొనుచు రాఁడుగదా రఘురాముఁడిత్తఱిన్
మాజనకుండు మెచ్చఁగ నమానుషవిక్రమ మాచరించువాఁ
డై జిగిసూపుఁబెల్లి హృదయంబున నమ్మికదోఁచె నియ్యెడన్॥

ఉ॥ వన్నెలరాచబిడ్డ గురువంబిగురొత్తమునుల్ నుతింపఁగా
జన్నముఁ గాచి రక్కసుల జక్కడఁగించిన దిట్టయాట వి
ద్యోన్నత వైఖరిన్ ధనువుదగ్గిఱ నొంపఁదలంచి శౌర్యమ
త్యున్నతిఁజూపకున్నె? సమరోగ్రజయావహ బాహుసంపదన్॥

ఉ॥ చెంపకుఁ జేరెఁడై సిరులఁజిల్కు కనుంగవవాఁడు సిక్కువా
మెంపెదఁగోరువాఁడు తగు పెద్దలమన్ననఁజూచువాఁడు వ
ర్జింపఁ దరంబుగాని కరణిన్ నెఱిచేకఁదనంబువాఁడు పా
లింపఁగలాఁడు నన్నుఁదగు లీలనటంచుఁదలంతు నాత్మలో॥

ఉ॥ ఎక్కడఁబోవు నద్ధనువు నెల్లరుఁజూడఁగ దీర్ఘబాహువుల్
చక్కఁగఁజూచి గైకొని ప్రశస్తగుణాఢ్యుఁ జేయు వేళనే
నక్కడనిల్చి యా సొబగునారయ నర్హత లేనిపుట్టువౌ
టక్కట! యెన్నుకోవలసె నవ్విధి చెయ్దికి మాఱుకల్గునే!

చ॥ అనుపమమై చెలంగు జనకాజ్ఞను బువ్వులదండఁ జేతిలోఁ
గొని నును సిగ్గునొందుచును గూర్మిఁ జెలుల్ బలవంత పెట్టితోఁ
డ్కొనిచనఁ దద్గళంబునఁ దగుల్కొన మాలికవైచు టెట్లొ? తీ
అవిపెనులజ్జయున్ భయము నాపిడికయ్య మొనర్చుఁ బేర్మితోఁ॥

మ॥ జనకుండచ్చటనిల్వ మంత్రివరులున్ సామంతరాజన్యులున్
జనముల్ గన్గొన యజ్ఞశాలకడ నిక్ష్వాకుప్రభుంజూడనే
జననెట్లా? నిసుమంత లజ్జవలదా? సద్బుద్ధి నీక్షించి యో
చననొక్కించుకయైనఁ జేయవలదా? సందర్భ మెబ్భంగియో॥

చ॥ తెలినునుసోగకన్నుఁగవ తెల్వి సిరుల్వెదచల్లు చూడ్కులా
యెలనగవుం గనుంగొనిన నించుక పల్కఁదలంచి నట్లగున్
బలుకఁదొడంగఁ దేనియకుఁ బ్రాపగుఁ దియ్యఁదనంబుతోఁ జుము
ద్దులొలుకు మోముఠీవి కనుఁదోయికి బంధువు సేయు నిచ్చలున్॥

చ॥ ఘనిచెను బ్రేమ నన్ను నభిమానము పెంపున రాజవీరులన్
ఘనబలసంపదం బ్రథమ గణ్యునకీయఁదలంచె దానికై
యనుపమకష్టముల్ వడియె నత్యనురక్తినిఁగాచి పెంచు మ
జ్జనకుఁడు కోర్కెఁదీర్చుకొన జాలెడి కాలమువచ్చె నేఁటికిన్॥

కం॥ ఎక్కడ నయోధ్యా గాసుతుఁ
డెక్కడ మిథిలేశునగర మింతటి ప్రేమం
బెక్కడదని చెలులు నగద
రక్కట! యూర్మిళయు నిచట నారయుచున్నే!॥

మ॥ తనయాత్మన్ ఘనయోజనల్ దగిలి చిత్తంబుత్తలం బందనో
ర్పాపఁ బెన్ లజ్జకు నాట్యరంగమగు మోమున్ వంచి నంజూచిమ
న్నన నొప్పెన్ నృపవీరు తమ్ముదెస నెన్నన్ గాంక్ష గ్రైసేసెనో
యనుమానింపఁగ నేల యట్లైయగు నెయ్యంబగ్గలం బారయన్॥

ఉ॥ రారె నృపాల నందనులు ప్రాభవ మొప్పగ విల్లుఁజూడరే
పోరె యెదుర్పరే జనక భూవిభు గౌరవమాత్మ మెచ్చరే
వారల గాక పోకలోక వైఖరి నీనృపబాలు డాటిరా
గౌర త్రిలోక పూజితుఁడైయొకనుపట్టెడు నాదు బుద్ధికిన్॥

చ॥ పలుకు సదుత్తరంబె వరభావ గభీరత కాటపట్టువె
న్నెల వెదఁజల్లుఁజూడ్కులవి నీటగు నెమ్మొగ మెన్ననౌర స
ల్లలిత సువర్ణనంబు శుభలక్షణ లక్షిత దివ్యమూర్తి రా
చిలుక వజీరునబ్బయయి చిత్తమెలర్చు హాయల్గనుంగొనన్॥

చ॥ అగునది యట్లె ధీరహృదయప్రతిభన్ గనుచారెవారు సో
యగమన నట్టిదే, భళిర యందముఁజెప్పఁ దరంబు కాదు ని
న్నఁగదె, యొయారపున్నడల నాడెపు సోయగమెన్న కొంటవిం
తగు ముదముప్పతిల్లెడుగదా విధి చిత్ర మెఱుంగ శక్యమే॥

కం॥ ఒక కొఱఁత యైన నెఱుఁగక
యకలంకాభ్యుదయ హేతువగు వస్తువు నె
న్నికొనం దగియెడి భాగ్యం
బె కాదె ముల్లోకములఁ బవిత్రితఁ గాంచున్॥

ఉ॥ రాఁగల మేలుకీళ్ళకు నిరంతరమున్ దనయంతరాత్మయే
బాగుగ సాక్ష్యమిచ్చునను పల్కు బుధుల్ వచియింతు రిగాదె న
న్నీగతి నొంపఁజాలువిధి యేక్రియనా నొసటన్ లిఖించెనో
రాగ మిదేల కల్గె నల రాచకుమారు తలంప దెట్టిదో॥

శా॥ తానై కోరెనొ భూపుఁడో ముని యొయిద్దానిం బ్రశంసించిరో
యీనిక్కంబెటు లే నెఱుంగనగు దైన్యంబొందెడుం జిత్తమా
రా! నిశ్చింతతనుండు నామనసునోర్వన్ రాని వెంగొంతలం
బై నిర్విణ్ణతనొందె నిట్టితరి నాహా! యేమి కానున్నదో ?॥

ఉ॥ మవ్వపుఁ బేర్మి నెమ్మనము మార్చి చికాకొనరింపఁజొచ్చె నీ
రవ్వకు నేమికారణము రాముఁడె నన్ను నిరాకరించునో
నెవ్వగపాలు కావలయు నేనిఁక! నెట్లు భరింపనేర్తునో
నవ్వెదరేమొ నెచ్చెలులు న్యాయమెఱుంగక యున్నదైవమున్॥

మ॥ మనసున్ వాక్కునునీదెసన్ జనుట రామా! నిక్కమెబ్భంగినై
ననుగానీ హరువిల్త్రుణంబనుచు నెన్నంబోలు నీశక్తికే
ననుమాసింపను గాని నీమనసదెట్లై యుండునో నేనెఱుం
గను నా ప్రాణములెట్లునిల్పెదవొ నిక్కంబారయన్ లేవుకో

ఉ॥ తీర్పొనరించు దైవగతి దెల్వికతీతమయాటఁ జేసి యే
నేర్పును జెల్లదౌర ! ధరణిన్ నగుబాట్లగునేమొ? దైవమా
యూర్పులు మెండుగాదొడఁగెనొక్కెడ నిల్వఁ దలంపు రాదు హ
యోర్పిక యింత లేమిమది నూహలు పిల్లుగ నుద్భవిల్లెడున్॥

ఉ॥ ఏగతినైన నన్ను వరియించిన మేలగుమాట యమ్మహా
భాగుఁడు తా నిరాకరణ భావముఁ జూపఁ దలంచెనేని స
ర్వాగమవంద్య నిశ్చలసుఖాబ్ధికిలోనయి చిత్తశాంతితోఁ
దూగిని రీతినుండెద నొహోహో యిఁక సందియమందనేటికిన్


మ॥ బదులేలా వచియింప లేదనుచు నే భావింతు నౌరౌర! శా
త్తదశన్ బొందుట కేమికారణము? చిత్తంబేల? యిట్లయ్యె? వ
చ్చెదరేమో చెలులంచు లజ్జవొడముల్ జిత్రింబగున్ జూడఁగ
నిది యేపిచ్చిగదా యటంచు మదిలో నేనే వితర్కించెదన్॥

మ॥ ఎదలోఁ జొప్పడునూహ లేయుబికి పైకేతెంచునన్ భీతియా
వదనంబెవ్వరుకందుగో తలఁపుదీప్తంబౌనెయన్ లజ్జయా
బెదరుంబోతువలెన్ దెసల్ గనుట విస్వ్యధిన్ విలోకించుటన్
మదిలోఁ బక్కున నవ్యనూహ పొడమెన్ మర్యాదయిల్లేగదా॥

సీ॥ పెళపెళనినదంబు పిల్లుగాఁ జెలరేగ
దిమ్మనమ్రోసె నల్దిశలదేల ?
బెదరిపక్షులుగుంపు చెదరఁ బారియును గ్రి
మ్మరఁబ్రదక్షిణముగాఁ దిరుగుటేల?

భూమిక్రిక్కదల నిప్పుడెగుభిల్లనుశబ్ద
మొక్కమ్రోడినిదోఁచె నిక్కమేల?
మేలు మేలనుశబ్దజాలంబు వినువీధి
కెగయభోరున మ్రోసె జగమదేల?

గీ॥ విల్లువిఱిచెను శ్రీరామ విభుఁడటంచు
సాటిభేరులు మొఱయించు మాటలాడవె
ననుచు సంభ్రమాశ్చర్యహర్షాత్మ దనరె
వచ్చుసీతాపతియటంచు మెచ్చిరిలను॥



సీత

(వరనిశ్చయమైన తరువాత)

శా॥ శ్రీరంజిల్లసుహార్ద తోయనిధియై శ్రీరాఘవుండొప్పి నేఁ
డో రేపో పయనంబటండ్రకట! యెట్లో ముద్దుచెల్లెండ్ర నా
గారాబుంజెలులన్ నిమేషమును నేగన్గొకవర్తింపలే
కారా! యన్ తలఁపుల్ సతింగలఁచె నెయ్యంబొప్ప విశ్వోన్నతిన్॥

సీ॥ అకటా! యెంతటి కష్టదాయకము గానౌ నాఁడు జన్మంబుక
కి రెప్పెట్లటుచూచి పెంచికొను పుట్టింటిన్ వెసంబాసి
కుసత్కీర్తికి సర్వసంపదలకున్ మర్యాద కత్తింటికే
కనన్ గ్రొత్తప్రపంచమట్టులయి జంకించున్ గదా నెమ్మదిన్॥

వ॥ ఇలపయినాఁడుపుట్టువనహీనతఁజూతురు కొందఱాక్రియన్
కలఁపక తల్లిదండ్రులు ముదంబునఁబెంచిరి మమ్ము ప్రేమతో
మెలఁగితి మింతకాలమును మే మొకరిన్ విడనేర మిత్తఱిన్
లువుర మొక్కచో మనికినామదికిన్ బ్రియమై కనంబడున్॥

॥ నాలుగు సౌధముల్గలవు నాకడనే నివసించి యుందురే
లలకేని నేఁబిలిచి లెమ్మని చెప్పక చేయఁబోరు నా
లిటిముద్దుగుమ్మలగు బంగరు బొమ్మలు నెయ్యపుం గనుల్
బాలిక లెట్లువీరి నెడఁబాసి సహింపగ నేర్తు దైవమా॥

సీ॥ జనములెన్నెలన రాచకన్నియలుగా జన్మించి మే మొక్కచో
నకతొమ్మవరు ముద్దుబిడ్డలన నిచ్చల్ మెచ్చికోల్లగె నౌ

క్ష నిమేషం బెడఁబాయఁ జాలరను ప్రఖ్యాతిఁ దెసల్నిండెనే
[illegible] బ్రహ్మలిఖించెనో నొసట! కార్యంబెట్లు కానున్నదో॥

ఉ॥ దవ్వులనుండి నన్నుఁగని తాతయటంచునుఁ జేతులెత్తుటన్
జివ్వున లేచి నిల్చికడుఁ జిత్రమొగా న్నిడు తప్పటడ్గులున్
నవ్వుచు నాటపాటల మనంబలరించుట నిన్నమొన్నగా
నివ్వటిలున్ దలంప విడనేర్తునె నాకడఁగొట్టు చెల్లెలిన్॥

కజ.
రగా అనురాగంబునఁ బెంచి నీతిమెయివిద్యాబుద్ధులుం జెప్పుచుం
దన ప్రాణంబునుఁబోలె జూచికొని నిత్యంబాదరం బొప్పఁదీ
ఆని వేడ్కం బెనుపొందఁగా ముదము మీఱన్ బొల్చు సద్ధర్మమా
జనకుం బాయుట కెట్టులోర్తునకటా! సంతాపమే పారెడిన్॥

ఉ॥ పేర్మివహించు నిండుమది పేదటికంబునఁ గుంద నిక్కమా
కూర్మికిలోంగి యోజనలకున్ నెలవయ్యును లజ్జపెంపుచే
నర్మిలి నెచ్చెలుల్ నగెదరన్ భ్రమమోమర వంచియున్న మా
యూర్మిళ తీరుఁ జూచుటకు నుమ్మలికంబగు పారెసారెకున్॥

చ॥ పలుకదు తోడివారుచను ప్రక్కఁజరింపదు పాటలాటలున్
సలుపదు, నవ్వుమాటలదెసన్ దలపొప్పక మిన్నకుండు బు
ర్వులయినఁగోయుటొల్లదు గుబుల్ జనియించినయట్లు దిక్కులన్
గలఁయగఁజూచుఁ జంకు సతిగ్రుక్కునఁ దెప్పరిలున్ గ్రమంబునన్

చ॥ నలఁగెను మోముదమ్మి చిఱునవ్విసుమంతయుఁగానరాదు నె
చ్చెలులదెసన్ గనుంగొనదు చేష్టలొకించుక తాఱుమాఱుగాఁ

తెలివినిఁ జానెదిద్దికొను ధీబల మద్భుతమార! దీనికే
లలనలు సాటిరారు శుభలక్షణలక్షిత మెచ్చఁగొల్తురే‼

చ‖ ధరనొకనల్వురా దశరథక్షితిపాలుని పుత్త్రులంద్రు సుం
దరులును సుప్రసిద్ధులు వదాన్యులు మారశుభాకృతుల్ దురం
ధరులగు రాముతమ్ములకు ధర్మసతీమణులైన యూర్మిళా
ద్యరుగుణలొందువారు సుఖమున్నతినామనమూరడిల్లెడున్‖

కం‖ ఎన్నఁదగిన సంబంధము
లున్నెడఁ దలిదండ్రులకు మాహాత్మ్యవమె కదా!
కన్నియలదృష్టవతులై
యున్నెడఁదగువరుల కొసఁగు టుత్తమమె కదా!

మ‖ తలిదండ్రుల్మొదలైనవారివిడువం దాత్మాళిగుంజిత్తసు
వ్వలఁ బ్రాణేశ్వరుఁగొల్వ నేగువిధిప్రాబల్యంబుగాఁదోఁచునౌ
య్యెలచందంబున డెందమొప్పునకటా! యివ్వేళనిక్కంబుగాఁ
దలదూఁగందగుఁ బ్రేమరెండుగతులం దోడ్తోనలంచుంగదా‖

ఉ‖ రాజులవంగడంబులఁ దిరంబొనరించిన కట్టుబాట్లవే
రాజసిభాస్యలు స్మరలరారుగ ద్రాతమపుట్టినిండ్లకీ
రాజితధర్మసంపద నిరంకుశవృత్తిని జెల్లుచుండు రా
రాజులు మెచ్చ గౌరవధురందరవిక్రమ పౌరుషోన్నతిన్‖

ఉ॥ అందునుసూర్యవంశజుల కగ్గలమౌనభిమానమంద్రువా
రెందడవంగనేల? తగురీతి మగంటిమి వన్నెకెక్క రా
కేందుకులాబ్ధిలోఁ జె? కరునేల్బడి నేలవసించువారినే
చందమునంగనంజను నసాధ్యము రాటుకలజప్రసిద్ధికిన్॥

చ॥ నిజముగఁ బ్రాణనాథుపద నీరజభావనమాత్మరక్తయై
గజిబిజిలేక నెమ్మనముగాచి బలంబును దేజమున్ దిశిలో
కజయము ధైర్యసంపద సుఖంబువివేకము నిత్యకీర్తిస
ర్వజనసమాదరంబును నిరంతరహర్షము గూర్చుసాధ్వికిన్॥

ఉ॥ చూచినయంతమాత్రమునసోయగమన్నునుమచ్చుచల్లుచుం
దోఁచెనుమన్మనోధనము దొంగవలెన్ రఘువీరుఁడౌర! యే
యోచనలేక తచ్చరణయుగ్మమె కన్నులఁ గట్టినట్టుల
య్యైచెలువంబె తోఁచుక్షణమైనఁ దదర్చనఁ బాయనెట్టులో॥

ఉ॥ కూర్మికినాటపట్టయిన కోమలనీలసిభాంగుసోయగం
బర్మిలిసూత్రబంధముగనై కనుపట్టెడునౌర! కోవిదుల్
ధర్మముగావిధించి పతిదైవసమానముగా వచింతురి త
ద్ధర్మపుఁ బేర్మినిక్కముగ దైవమయైకనుపట్టు నాత్మకున్॥

ఉ॥ ఎవ్వరో వచ్చుచుండినటులే గనిపించును గూర్మి నెచ్చెలు
ల్నవ్వట తోఁచు నేలొకో! జనంబులసందడి రాచబాటలో
నివ్వటిలెన్ ధరారమణునిం గొనియాడువిధంబదేల? నే
డెవ్వరి కెట్టిమేలొదవె? నిత్తటి నిమ్ముద మావహిల్లఁగన్॥

మ॥ జయశబ్దోన్నత భేరిభాంకృతులనుత్సాహంబు గల్పింపఁగా
బ్రియ పూర్వాంబగు భాషణంబు మదికిం బేరాసనిర్మింప నూ-
న్నయనానంద సుబాష్పధారలొలయ న్నా మేడ మెల్లెక్కన
ల్లై యథార్థంబుగఁ దోచుచున్నయది నాడెందంబునం దెవ్వరో॥

ఉ॥ రాముఁడుఁ గాఁడుగా! మదిభరంబగు కూరిమికల్మి పెంపునం
బ్రేమకులోఁగి యంతిపురి వేదరియంజనుదెంచు వాఁడు కా
వేమి విధంబునం గడమి? నేక్రియ నిట్లరుదెంచువాఁడు? నే
డేమఱియుండి నెచ్చెలులు నెచ్చటికేగిరొ నిక్క మెట్టిదో॥

చ॥ మది భ్రమఁజెందె నేలొకొ ప్రమాదమువచ్చునొ యెందు
పోవనా
బదములు తొట్రిలందొడఁగెఁ బక్కన నవ్వెరివారు లేరెయిం
డెదియును గానరాదు మది కిత్తఱి జంకొదవందొడంగె న
న్ని దెసలు నిక్కమారసితి నెచ్చెలి యొక్కతెయైన లేదొకో॥


ఉ॥ నీలపుడాలొ నీరదవినీల నిభాంగుని దివ్యతేజమో
నేలతళుక్కునన్ మెఱసె నిక్కముచూడ నదృశ్యమయ్యె వ
జ్రాల బెడంగు సౌరో! సిరిజాల్కొను కన్గవకొమ్మెఱుంగులో
పోలుపనేరనైతి నుడివ్రావని కోర్కులమోసకృత్యమో॥

ఉ॥ ఆకసము న్నిరామయమయ్యె కనిపించెడు గాలిలేమిఁ జె
ట్లాకు లొకింతయుంగదలు నట్టులు లేవు శకుంతజాలమున్
మ్రాకులఁగూరుచుండి కదుమక్కువలేఁ జిగురాకు మేఁతన
వ్యాకులతంగనంబడె నహో యపరాహ్ణపువేళఁ దెల్పుచున్॥

ఉ॥ పూఁరేకలు పూరేకలై జనులుఁ గూరిగిరి వీధుల బారుదీరి ల
క్ష్మీకరతోరణావళియుఁ జెన్నల రాజిలఁ బట్టణంబులో
జోక నలంకృతంబగుచు శోభవహింపఁగ సేసలుం గజా
నీకము రాక భవ్యధరణీసురయుక్తి ముదంబొనర్చెడిన్॥

కం॥ అదె! భద్రిగజము తేరియు
ముదంబుగా మోగ్రియుఁ దొడఁగెంబురవీధులలో
నెదిరెదా చాటుఁ బడియెదు
హృదంతరం బలరవినుట నింపొదవఁగదా॥

శా॥ ఏమేమీ నిజమా నెయిప్పలుకులే యింకొక్క మార్పిందునా
యాముఖ్యంబగు సూక్తులెయ్యవియొ నాహా! ముద్దుచెల్లెంద్ర ని
చ్చో మాతండ్రియె రాముతమ్ములకు నిచ్చున్నంతసంపాను వా
ర్తామాహాత్మ్యము వింటినేఁడనుచు సీతాకాంతతృప్తింగనెన్॥



సీత

(పరశురాముని గాంచునపుడు)

క॥ శ్రీమైథిలి పెనుబాటను
ధీమంతుండైన విశ్వ తేజోనిధి శ్రీ
రాముని యెదుర్కొను సందడి
నేమనుటని కడంకఁ గనుచు నిట్లు తలంచెన్

ఉ॥ అందల మేలొకో నిలుపుఁడాపుఁడటంచును పల్కలొప్పె పీ
రందఱు నేల నిల్చిరెటులాపిరి నూతన యానముల్
ముందుడు కేలకన్గెనొకో తొందరపుట్టుట కేమి కారణం
బందరొకో యయోధ్యదరి యంజను దెంచుట దోఁచుచుండెనే॥

క॥ సుడిదిరుగుగాడ్పు తోడన్
గడలుకొనె దుమారమేమి కారణమగునో
వడివడి నడ చెడి గుఱ్ఱపు
దడములు నిక్కరణి నిల్చు తలఁపెయ్యదియో॥

శా॥ ఆకస్మింబెను బాటకడ్డువడి నల్లైరెవ్వరో సేనలున్
జీకాకై చెదరెన్ మనోవికృతులున్ జేడ్పొడ్డలా గొప్పెదున్
గాకోలంబుదయించి దేవతతి నుల్కం జేయునట్లి త్తఱిన్
గాకుత్స్థాన్వయదీపకుండె శివుడై కల్యాణముల్ గూర్చుతన్॥

ఉ॥ నెచ్చెలి పిండుసూచుటకు నిల్చినయట్లు లెగానిపించు నీ
యచ్చెరు వేమి మా జనకుఁడారయ నిప్పుడె వీడుకొల్సెనీ

వచ్చినరాఘవప్రభు లవార్యబలాఢ్యులుదండు వేఱుగా
వచ్చుటయైన లేక నిలువంబనియొండిక నేమియుండునో॥

ఉ॥ ఎవ్వఁడొకోయరాతి బలమేక్రియఁగోట్లలఁజేసి తెచ్చెనో
చివ్వకునేమికారణము చేఁజనుదెంచుచు నున్నవాఁడొకో
మువ్వురుతమ్ములున్ దొరలు మూఁగికొనన్ గతమేమినాథునిన్
నివ్వెఱపాటునొ దధరణీపతిపుత్రులఁ జూచుటేలొకో॥

శా॥ మారీచాదులపాటుచేసలిగి దుర్మాత్సర్యమేపార ధ
ర్మారూఢిన్ విలసిల్లు రాఘవునుపై సత్యుగ్రదైత్యాధముల్
క్రూరాస్త్రాజినొనర్పవత్తురొకొ దిక్కుల్మ్రోయగర్జిల్లరే
వారెవ్వారనుగారు మాయలనుబర్వన్లేదు నల్దిక్కులన్

ఉ॥ ఈటెలుదాల్చియున్ బొడుచుటేలొకొ కాల్బలముజ్జగించెబ
ల్ఘోటములెక్కి రాహుతులు కోట్లలమూని తొలంగుచున్నవా
ర్మేటి మగంటిమిన్ గడిమిమీఱిన భద్రగజాధిరోహకుల్
బాటనొసంగుమన్ దొలఁగుపద్ధతివింతగఁదోఁచె నిత్తఱిన్॥

ఉ॥ తొండములెత్తిఘీంకృతులుతోరముగానొనరింపకుండియున్
గండతలంబులన్ మదము కాలువలై ప్రవహింప మత్తవే
దండచయంబు హేషలనె దన్గదియించియు మోరలెత్తిబ్ర
హ్మాండము నాక్రమించునటులై హయముల్ప్రభసూక్తిదెల్పె
దున్॥

ఉ॥ పాద్యమునర్ఘ్యముంగొని తపస్వినెదుర్కొను పట్లుతిత్త్వసం
వేద్యమహర్షిపుంగవు పవిత్రకరాంబుజముల్దనర్చి స
ద్విద్యకుఁదోడు శాంతిగుణ విస్ఫురణంబును వన్నెవెట్ట మా
హృద్యతరాంగుఁడెక్కరణి నెన్నునొకో తన నమ్రనంబునన్

శా॥ హుంకారంబునదల్పునొక్క మొగినత్యుగ్రాకృతిందోఁ
చె జ్యా
టంకారంబుదిగంతరాళములు బీటల్వాఱునట్లొప్పసా
హంకారాద్భుతరుద్రరూపమున డాయన్వీక నేతెంచె న
య్యోంకారాత్మక రామతత్త్వమెఱుగండోయీ ఋషీంద్రుం
డెదన్॥

క॥ సుమహిత తేజోగరిమం
బమానుషాద్భుత తపోమహాత్మ్యాంగవిలా
సము చెలిమిమైనిదంతా
త్రిమిదం బ్రాహ్మ్యమను నట్లితని పెనుపొప్పెఁ॥

చ॥ చిడిముడిపాటుతో ధనువుచేకొని మైమరువందుకొంచు బల్
కడిమిదలిర్పఁ దండ్రిబిగి కౌఁగిలిఁదాల్మి విదల్చి మ్రొక్కి పే
రడఁకువదోఁప దీవనల నందుచు ధీబలగర్వసంపదన్
విడివడఁబోవు నాగమన వింతగఁదోఁచె రఘూద్వహుండిటన్॥

ఉ॥ సన్నపుమంచిముత్తెములు జాల్కొను కైవడి లేఁత చెక్కులన్
నెన్నొసటంజనించు శ్రమనీరము పైఁట చెరంగుతోఁగడున్

మన్ననవద్దనెట్టులగు మామమఱందులు చుట్టుముంటనే
నెన్నికఁ బ్రాణనాథుఁ గన కెట్లుజనంగలదాన నిత్తఱిన్॥

మ॥ పెనుమంచున్విరియించుహూర్యగతినుర్వింగల్గుదివ్యౌషధుల్
పెనుపన్నేమునిభాతిజీవతతివే వేపోషించుచున్ వ్యాధిబా
ధనునిర్మూలన మాచరించి మనుపన్ధన్వంతరిన్బోలు రా
ముని శౌర్యోన్నతి పత్కటాత్ముము స్ఫురన్మూర్తిత్వమున్ బా
ల్పెదున్॥

కం॥ అదె పెద్దరాజుకొడుకుల
నెదంగదియఁగౌఁగిలించు చెంతయుభక్తిన్
సదయుఁడవఘమని యమ్ముని
పదాబ్జములఁ బట్టఁబోవుపగిదిఁ గనఁబడెన్॥

మ॥ కొడుకై తండ్రికి ముద్దుచూపునెడనాకు ప్రేమ రెట్టింపఁగా
గడకంటన్ దిలకించుచున్నటులె నిక్కంబారయన్దోఁచె ని
య్యెడ నేనిల్చుట తప్పుగాఁదలచునో యేమోమనోవీధిలో
నడయాడన్దొడఁగెన్ మనోహరుఁడు విన్నాణంబుదీపింపఁగాన్॥

క॥ నిలు నిలు రాఘవ రామా
భ్లరిబుగలవాఁడవేని పట్టుము నా వి
ల్దిలకించిగెలువరమ్మను
పలుకు లుఱుములట్లు ప్రబలెభార్గవుఁడితఁడే॥

మ॥ ధనువెచ్చోటను రాఘవప్రభుని చెంతన్నిల్చి నేనిత్తఱిన్
గొనయంబెక్కిడి బాణజాలముల కోర్కల్మిఁ అశత్రుఁ ఘనా-
ఘనవర్షంబున నగ్ని దేవుకడిమిం గారించి నిర్మూలనం
బొనరింతున్ రణశూరులెల్లరున్ హాహోహాయంచు గీర్తింపగన్॥

శా॥ ఈక్షోణీశ్వరు లిర్వదొక్కపరినన్నీక్షించియున్నారు ఘా
లాత్మున్మద్గురు లెక్కసేయక ధనుర్జ్యాఘాత మున్గార్చితే
దక్షత్వంబుననిల్చి పోరుమని నిర్దాక్షిణ్యుఁడై మానిని
ర్లక్ష్యప్రౌఢినెదుర్చెఁ జాన్చపతి సంరక్షింపు! సర్వేశ్వరా॥

చ॥ ఇరువదియొక్క మాఱు ధరణీశ్వరుల న్నొరిగొన్నదిట్టఁడి
ట్లురువడి నేఁగుదెంచుట మహోన్నత రోషపరీత చిత్తని
ష్ఠురతర వాగ్వితానముల స్రుక్కనదల్చుటఁ జిన్న పాపఁడి
ట్లరుదుగ నిల్చి పోరుటకు నాయితమాటిది యేమి చిత్రమో॥

ఉ॥ వెచ్చనిగాడ్పులుప్పతిలె వీనుల కన్నులకెల్ల దిక్కులన్
బచ్చనమైగనంబడియె బల్మయి యోజనసేయనొప్పలే
దెచ్చటనిల్చియుంటినొకొ యెట్లువిపద్దశదాఁటశక్యమా
ఆచ్చెరువయ్యె నూర్పులిటు లారట మొందజనించు ఏలొకో

శా॥ ప్రాణేశున్ననితోడు సూపి రిపుగర్వంబార్పనాగానిని
స్త్రాణంగుందుట వీరపత్నిగుణమే నక్షత్రియుల్ మెచ్చగాఁ
దూణీరంబును విల్లునందుకొని సంతోషంబు మీఱందను
త్రాణంబున్గొని పూరుషాకృతిని జెంతన్నిల్చి పోరాడెదన్॥

కం॥ వరసింహాద్రిస్ఫాదః
రాజిత దిగంతము హొత్తు నవము తోడన్
గరతాళధ్వనినాదముతో
ర్వ్యారావములు భూనభోంతరాళము నిండెన్।

మ॥ వినతుండై మునుమహర్షిపుంగవులతో నిచ్చేసె నాభార్గవుం
డనుమానం బిఁక లేదు రామవిజయం బామోదముం గూర్చె నే
పునవింటన్గురిచేయు కార్ముకము విప్రుం బ్రోచి తత్పుణ్యలో
కనికాయంబును దున్మె క్రమ్మరకడంకం దేరె తూణంబు ముర్॥

చ॥ కొడుకును బెద్దరాజు గడుఁ గూర్మిగఁ డల్కొనఁ గౌఁగిలించి మైఁ
బుడికి శిరంబు మూర్కొని యెఁబొంపిరిపోవని భక్తిఁ బుత్రకుం
డడఁకువఁ దండ్రి పాదముల కల్లన మ్రొక్కి వినమ్రభావమే
ర్పడఁ బసిబాలుఁ బోల్కి నిలువంబడెఁ గన్నుల విందొనర్చుచున్।

మ॥ జయభేరీనినదంబు వీనులలరన్ జంచద్గతిన్ మ్రోసెను
న్నయనానందమునన్ ఋషీశ్వరులు మన్నాధున్విలోకింపన
వ్యయశోలాభము గాఁడ దిగ్వితతిఁ దూర్యధ్వానముల్మ్రోఁచె నే
నె యథార్థంబుగ ధన్యురాలనని యెన్నెన్ సాధ్వినిశ్చింతయై॥

సీత

(అడవికి వెళ్ళునప్పుడు)

ఉ॥ శ్రీరమవిష్ణు ప్రాణసఖిసీత, మనోహరుఁడట్లు కానలన్
గూరిచి యేగుమాటవిని కొందలమందుచు రాజ్యమేలు శృం
గార మదెట్లుమాఱె నది కైకకు సమ్మతమెట్టులయ్యె తాఁ
డాఅడి కెట్టులోర్చెనని యచ్చెరువొందుచు ధీరచిత్తయై

చం॥ తన ఘనరాజ్య మొక్కనికిధర్మవిరుద్ధముగా నొసంగుటన్
మనసొక క్రొత్తయయ్యె నభిమానము వేఁగనిపించె వీనులన్
వినుటకు సైపవయ్యెఁ గను వెచ్చని యూర్పులుఁ గోఁచెఁ గన్నులన్
గనుటకు నెఱ్ఱవాఱె క్షణకాలమె జామగుచుండె నత్తఱిన్॥

గీ॥ సూర్యవంశ మందుఁ శుభచరిత్రం బందుఁ
సాటిలేని మేటి శౌర్య మందుఁ
ధర్మమందుఁ భార్య తప్పుదిద్దుట కేల
చాలకుండె తేని సాహసంబు॥

కం॥ పతితోడిదె ప్రాణంబని
సతి యుండుట ధర్మ మరయ సమ్రాట్పదవీ
చ్యుతుఁడై ఘోరాటవులన్
వెతలఁ గుడుచు ప్రాణనాథు విడుచుట కెట్లా॥

గీ॥ ఇష్టమెట్లుండునోకా నీ వింటనుండి
రావలవదంచుఁ బల్కెనో రాఘవుండు
వస్వతంత్రలై యబలలౌ నట్టివారి
నాదరించుటె ధర్మమం చరయకున్నె ?

ఉ॥ అక్కట జీవితేశుఁడట నాపదనొందెడి వేళలందు నే
నిక్కడ నామఱందియిడు నెన్నికబోనము నారగించుచుం
టెక్కడిమాట సౌఖ్యమన నెట్టిది సంతసమెట్టులబ్బు నిం
కొక్క నిమేషమేని నిట నుండుట కోర్చునె చిత్తమిత్తఱిన్॥

ఉ॥ సంతసమొందునాఁడు పతిసన్నిధినుండి సమస్త సౌఖ్యముల్
స్వాంతమెలర్పఁ గాంచుచు వశంవదనై చరియించి యవ్విభుఁ
జింతకలంచునాఁడు విడఁజెల్లునె చిత్తమదెట్టులోర్చు నే
నంతటిపాపకర్మమునకై యొడికట్టు వివేకశూన్యనే॥

కం॥ దుష్టమృగాకులమై బహు।
కష్టము లొదవించు ఘోర-కాననమున నం
తుష్టిఁ బతి చరియింపఁగ
నిష్టమగునె యింటనుంట కేసతికేనిన్॥

మ॥ పతివెంటన్ జనుసాధ్వి కెట్టిభయమున్ బాటిల్ల దశ్లాట చే
మతిమంతుల్ చరియింతు ప్రాణపదమామర్యాదనీక్షించుచున్
బతిప్రాపున్ విడియుంటకంటె జగతిం బాపంబులే దక్కటా!
వెతలంమున్గుచు నుండుటొక్కబ్రతుకే వేమార్లయోజించినన్॥

కం॥ నేఁడు చని వచ్చు పురుషుం
డాఁడుది కాల్వెల్లగించి యరుగఁదగదనన్
బాడియె? సరిగాఁబడునా
గ్లేఁడులు పతిఁ బాసియుంట కెట్లు సహింతున్॥

మ॥ మగవారెప్పుడు స్త్రీలతో బయనమున్ మాన్పన్ బ్రయ
త్నించి బి
ట్టుగ వాదింతురు పాయలేక సతులెప్డున్ దోడరానెంతురీ
జగతిన్ వారలమన్ననన్ మనుటె సత్సౌఖ్యాకరంబౌ మదిన్
దిగులొక్కుమ్మడి వేఁపఁజొచ్చెనిది సందిగ్ధంబుగాఁ దోఁచెడున్

ఉ॥ తోడనెవత్తునన్ పలుకుతోడనె తాఁగను లెఱ్ఱజేయునో
కోడిగమాడునో మదినిగోపమునూనునొ బేలవైననీ
వేడ నరణ్యమేడ యనియెన్నునొ ప్రాణవిభుండదేమొ నా
నీడను నేనెచూచికొని నివ్వెఱనొందుటఁ దోఁచె నిత్తఱిన్

ఉ॥ ఈధర ఘోరగాత్రులు నహీనబలాఢ్యులు దుర్మదాంధులౌ
యోధులు దుష్టరాక్షసు లహో! కడుభీకరులంద్రు దానికిన్
బాధయొకింతలేదు ఘన బాహుపరాక్రమ సంపదాఢ్యుఁడౌ
నాథుఁడె తోడునీడయగు నాకొక లోపము కల్గనేర్చునే॥

ఉ॥ ఇంపుజనించు పల్కులకు నిచ్చమెయిన్ ననుగారవించి పా
లింపఁదలంచినన్ సరియె లీలగ నాథుఁడిఁ దూలనాడెదో

దెంపరినౌ మానిక్కమకు నైబలమొప్పఁగ మాటలాడి వ
న్నింప ననుజ్ఞగై కొని వనిం బయనంబొనరింతు భర్తతోన్॥

కం॥ పతిమాటకు జవదాటుట
సతీమణికిఁ బోలదండ్రు సదభిప్రాయా
న్వితనై యతనిహితముకై
వ్యతిరిక్తం బాడిసన్ శుభంబగుఁగాదే॥

ఉ॥ ప్రేమభరంబుచేత సతి పిల్లుగఁ గష్టము లొందునేమొ యం
చామహనీయమూర్తి వలదన్ పలుకాడిన నాథుఁగాక న
న్నే మెయిఁ బాయనేర్చు నదియెక్కడిమాట సమీపవర్తినిన్
సేమమెగోరుచూని విడఁ జెల్లునె నాథుఁడెఱుంగకుండునే॥

కం॥ నెయ్యమున విన్నవింతునొ
కొయ్యాఱులు బోధచేసి వినుపింతునొ నేఁ
డయ్యనకులాధినాథుం
డెయ్యది యుచితంబటంచు నెంచునొ యెఱుగన్॥

ఉ॥ పుట్టిననాఁటనుండి కడు ముద్దుగఁ బెంచిన తల్లిదండ్రులే
నట్టడవిన్ జరింపుమని నాథున కాజ్ఞయొసంగువేళ నే
నెట్టులిటన్ వసింపనగు నియ్యెడ నొండు విచారమేల నీ
పట్టణవాస మేటికని పక్కున నవ్వరె లోకులెల్లరున్॥

క॥ ఆహా, యయోధ్య మనదను
నూహాపదువవలసె నిదియు నుచితంబె కదా

బాహాటమగునరణ్యమె
సాహాయ్యమొనర్చు భర్త సన్నిధి కలుగన్॥

గీ॥ దేశకాలపాత్రంబుల స్థితులతోడ
మార్పులగు చిత్తవృత్తుల మహిమఁజేసి
సౌఖ్యమిడునవె కష్టముల్ సంఘటించు
తమకుఁగూర్చు వారలు లేమి ధాత్రిలోన॥

చ॥ ఇలఁ బలుమాటలాడిన సహించుమనం బలరించునాత్మలో
దెలివిగలట్టిదంచు నతి ధీరయటంచు నుతించు పెక్కుమా
టలకొకమారుబల్కిన నడంకువమెచ్చుచు నోర్పుఁగల్గి వ
ర్తిలుటఁదలంచుమానిని భరింప సమర్థుఁడు భర్తయన్మెలిన్॥

గీ॥ తగినయుపచారములను సంతసమునొందు
శక్తిలేమి దోఁచిన నాత్మ జాలినొందు
ఇతరులాడు మాటలను సహింపలేదు
ప్రాణనాథుఁ బాయుటకెట్లు భామనేర్చు॥

చ॥ ఇతరులు లేని మన్ననల నెక్కుడుచూపిన లాభమేమి యా
త్మతిని మఱందితల్లివలె జిత్తమునన్ దలపోయుఁగాక బల్
వెతలకుఁ గారణంబగు వివేకముతో మది నెన్నికొన్నచో
నతివలు భర్తలున్ జనమ హాటవులైనముదబ్ధిఁదేల్పవే॥

క॥ వనిత పతితోడ జోలిన్
గాని ముష్టికినేగనేని గొప్పతన మగున్

తనపతినిఁ బాయ హీనత
యనుటయె నిక్కంబులోక మందుఁ దలంపన్

ఉ॥ మంచి ముదంబుఁ గూర్పఁ దగు మాటలు వీనులసోఁకు నాఁడు క్రొ
మ్మించుమెఱుంగు లాకసము మీఁదికిఁబర్వెడునాఁడు వేడ్కరా
యంచలు గోయిలల్ చిలుక లందముచూపెడునాఁడు నాత్మన
న్నెంచి తపించు ప్రాణవిభు నెట్టులు పాయఁదలంతు దైవమా॥

ఉ॥ పెంకెతనంబుమాను మటవీస్థలి రావల దీవటంచుఁ బై
కింపుమాటలాడి వెఱపింపఁ దలంచునె కాని నాపయిం
గింక నిజంబుగా మదిని గీల్కొనఁజేయునె రిత్తమాటలా
జంకొకయింతలేక పతి సన్నిధినుండుటె సేమమారయన్॥

క॥ అదె ప్రాణనాథుఁ డల్లన
పదంబు లిడుకొనుచువచ్చు పగిదిగఁ దోఁచున్
మదికని యడఁకువతోఁ బతి
నెదుర్కొనుటకేగ నమ్మ హిసుత భక్తిన్॥

సీత

(రావణుని రథమువిూద)

ఉ॥ శ్రీవనితన్ రఘూద్వహుఁడు చెంగట లేనితఱిన్మదాంధుఁడై
రావణుఁ డట్టులవ్వరుణ రాజపథంబునఁగొంచు నేగ న
ద్దేవి మనోహరుం దలఁచి దీనదశ న్వసుధాదివంద్యనన్
గావనసమర్థులెవ్వరిట గల్గుదురో యనియార్తచిత్తయై

ఉ॥ వెచ్చనియూర్పు లుప్పతిల వీనులశబ్దమెఱుంగ రాదు నే
నెచ్చటనుండి నెచ్చటకు నేగెద నాహృదయేశ్వరుండు లేఁ
డిచ్చట దుష్టరాక్షసున కిట్టులు చిక్కితి నన్నుఁబ్రోవ వే
వచ్చుచునుండు రాఘవుఁ డవార్యపరాక్రమ ముల్లసిల్లగన్

చ॥ విడువిడు రావణా ననుఁబవిత్రశరీరము సోఁకెనేని నీ
పొడవడఁగున్ యశంబు చెడిపోవుఁజుమీ నరకార్ణవంబునం
బడకుము దుష్టబుద్ధి గరువం బెదమానుము జీవితేచ్ఛతో
విడఁకుమ నన్నొసంగి శరణార్థివిమై రఘువీరుగొల్వుమీ॥

శా॥ రాముంగన్గొని నాయవస్థఁ దెలుపన్ రారైరిగా యెవ్వరున్
సౌమిత్రింగని సీతఁగావుమన రే! సన్న్యాసియై బల్మినీ
భామన్ దైత్యుఁడు గొంచుఁబోయె ననుచున్ ప్రాణేశుతోఁ
దెల్ప రే!॥
నామాటల్ విని ప్రాణముల్ నిలుపు పుణ్యం బెంచు కేన్గాంచ రే!॥

ఉ॥ మోసము మోసమంచుమనుమున్న వచించెనుగా దెలత్న్రణం
గౌ సడిసన్న నించుకయునారయనేరని బుద్ధిహీననై
చేసిన నేతకుఁ ఫలము చేకుఱె నిప్పు డిఁకెట్లు తప్పు రా
మా! సతిపాణము ల్నిలిపినున్న నఁజూపవె? రావె? బ్రోవవే?॥

చ॥ కలకలలాడు పక్షులు చికాకుగఁగూయుచుఁజట్టువీడి ది
క్కులఁబఱచెఁ జటాయువును గూలెసిఁకెవ్వరుతోడుచూపువా
రలు! రఘురాముఁ డెట్లెఱిఁగి రాఁగలవాఁడు? మదీయశీలము
న్నిలుపుట కెవ్వరోపుదు రనింద్యచరిత్రమె నన్ను బ్రోచుతఁ॥

చ॥ మనుజులు లేరు కాల్నడకుమార్గ మొకింతయుఁగాన రాదుపా
వనఘనసచ్చరిత్ర ఋషివాటికయొక్కటియైన లేదు కా
ననమున జంతుజాలమయిన న్నడయాడుటెఱుంగ రాదు రి
ప్పునజను చున్న వీని రఘుపుంగవుఁడెట్లు వధింపవచ్చునో॥

క॥ తృటిలోన నడ్డుపడనల
జటాయువునకైన జయము సమకూఱకపో
వుట నాదురదృష్టఫలమె
కటా! యిచట నెవరుతోఁడుగా వత్తురొకో॥

చ॥ ఎగిరెనిశాచరుండిటులనేగు బలాఢ్యుఁడుదుష్టబుద్ధి వీఁ
డగు పడునట్లు నిల్చునె యహంకృతితో వెసనేగుఁగాక మే
లుగలుగుటెట్టులింక దిగులుంబడి చేయునుపాయమెద్ది యే
తెగమనుజు ల్గనంబడరు ధీనిధినాతెఱఁగె ట్లెఱుంగునో

మ॥ వరభూషావళులున్ విభుల్ చెదరుఁద్రోవన్ గుర్తుగాఁ
జూడుమ
న్నెరులు౯ వీడఁగనీడ్చి తెచ్చిన ఖలు౯ నీచాధముంగూల్చుమీ
కరుణాలేశములేని మూర్ఖుఁడు బలాత్కారంబుగాఁ దెచ్చుచోఁ
జిరిగెన్ జీరచెఱంగు లక్కటకటా శ్రీరామరక్షింపవే॥

క॥ నినుమృగమును దెమ్మనినే
ననుచుటఁదప్పగ గడించి యగపడవేమో
మనియున్నాఁడవొ కన్నుల
కునీవు కనిపించుటెట్లు గుణరత్ననిధీ

ఉ॥ ఓరి దురాత్మ! దుష్టుఁడను యోచన నామదికెక్కలేదు నీ
న్గారవమొప్ప నొక్కబుసిగాఁ తలపోసితి దుర్మదాంధతం
జేరితె పర్ణశాల? పతిచెంగటలేనితఱి న్ననుంగొనం
గోరితె? నీతరబంగునె? కొంపలుతీయుతలంపు చెల్లునే॥

కం॥ వికృతస్వరూపధరుఁడై
యకృత్యము లొనర్చు దానవాధము మాయ౯
స్వకృతాపరాధ మొదవెను
సుకృతఫలంబైన నాదుజోడడఁ బాపె౯॥

ఉ॥ తెంపరివై సురారివరఁ దీసికత్తియఁబోలె నన్నుఁగా
రింపఁదొడంగె రామ! వివరింప భరింపఁదరంబుగాదు మై
కంపముపుట్టసాగె పలుకంజవమైనను లేదు దుఃఖమో
పంపఁగడంగెఁ గాచికొనుపాపనిశా! చరగర్వ మారణా॥

ఉ॥ శ్రీరఘురాముఁ డుగ్రరణసింహుఁ డాక్రమ బాహువీర్యుఁడై
ఘోరరణంబులో నొడిచి కుత్తుకలం దెగఁగోసి నిన్ను నీ
వారి నదల్చి చంపు బలవంతుఁడు మత్పతి వచ్చువాఁడు నీ
కారయఁ జేరువయ్యెఁ దుదిహాని దలంప వికేమి దుర్మతీ॥

చ॥ గగనపదంబునందు వడిగాఁ జనుచుండుటఁ జేసి కంటికె
ట్లగపడు భూమిపైఁ గలుగునట్టి విశేషము లశ్రుధారలో
యగణితలీలఁ గ్రాలె నెటులా పెద దిక్కతిగాంచ నెట్టులా
వగ భరియింపఁ జాలనొకవార్తయు భర్తకుఁ బంపలేనొకో॥

శా॥ ఈడీడై పెనుపొందు పుత్రికలు నీకెవ్వారలుఁ లేరొకో
నాడాబై విలసిల్లు బ్రహ్మకులమెన్నంజాలవా దల్లియుం
దోడంబుట్టువులెవ్వరుం గలుగరో దుష్టాత్మ నిన్గాల్ప ను
న్నాఁడా రాముఁడు లక్ష్మణాన్వితుఁడు మన్నాథుండు పైత్యా
ధమా॥

శా॥ ప్రాణేశుండరుదెంచువాఁడనెడు సద్వాక్యంబు విన్పించునా
యేణీలోచనవంచు మెచ్చుకొను పెంపీక్షింప నాకబ్బునా
ప్రాణంబిప్పటివంచనం దృణముగా భావించుచున్నానుక
ల్యాణశ్రీ ఖనియైన రాఘవుఁడు డాయన్వచ్చి రక్షించునే॥

శా॥ తల్లీ ! భూసతి నీవుగాంచుటఁ బవిత్రింబయ్యె జన్మంబు శా
ల్లీలఁ జనకప్రభుండు పెనుపన్ సంవర్ధమానాంగివై
ముల్లోకంబులెఱుంగ రాఘవుకరమ్ముఁ బట్టి పెంపారు నే
విల్లాలం గనుఁగొనఁడీఖలుఁడు రావే వీని శిక్షింపవే॥

ఉ॥ నాకథ వాకొనన్విను జనంబిలనెవ్వరు గల్గకుందురే
శ్రీకరుఁడైన రామునకుఁ జెప్పకయుందునె యొక్కఁడేని సు
శ్లోకుఁడు తమ్మునిం గలసి శూరశిఖామణి యానిశాచరు
న్నీఁక నెదిర్చిగెల్చినను వేగమె దోడ్కొని పోవకుందునే॥

సీ॥ కోసలాధిపు పెద్ద కోడలి దుఃఖంబుఁ
వరసి రక్షింపరే యమరులారఁ
జనకభూపతి ముద్దుతనయ కష్టముఁ బాప
సాక్షాత్కరింపరే సాధులార
ధరణీతనూజ నిర్భరవేదనను మాన్పఁ
దలఁపరే పంచభూతంబులార
రఘురామచంద్రు నర్ధాంగలక్ష్మిని బ్రోచి
వెతదీర్పరే మహావీరులార

గీ॥ నగములార, మహానదీ నదములార
వనములార సమస్తజీవనములార
మృగములార ఖేచరులార ఖగములార
సీతమాట రాఘవులతోఁ

మ॥ అన్నా! లక్ష్మణ! కన్నతల్లివలెనన్నారీతి రక్షించు ని
న్నెన్నన్నోపరుషోక్తులాడు ఫలమిట్లై తెంచెఁగాఁబోలు నే
డిన్నిబాధముఁడిట్లు సల్పుటకుఁగా నీమాయఁబన్నించెలో
నెన్నంజాలక మోసపోయితినిదికెవ్వార లికానలోఁ

ఉ॥ ఎక్కడ రామలక్ష్మణులిఁకెట్టులు వారలఁ జూతుఁ బ్రాణముల్
ల్వెక్కసమైకనంబడియె విక్రమశాలి రఘూద్వహుండు పెన్
గక్కసు బారినుండి ననురక్షణ సేయుటకెన్నఁడయ్యయో
యొక్కనిమేషమేని యిటులుండిన నార్తిభరింప నేర్తునే

శా॥ కన్నీరా! క్షణమైనఁదాళుము వినిర్గైవారనుగ్ జేసెదన్
మున్నెవ్వారలొ! కీచుకీచనురనమ్ముల్వీనులన్ సోకెడున్
మన్నాథుఁ గని యానవాల్తెలుపు సామర్థ్యంబుఁగన్పట్టున
ట్లెన్నంబోలునగాగ్రమందెవరొకో యీప్రక్కఁగాఁదోఁచెడున్॥

గీ॥ కొండగనిఁ దొంగిచూచు నాక్రోతులెవియొ
వాలమల్లార్చు నబ్బలశాలి యెవఁడొఁ
ధైర్యసాహస వీర గాంభీర్య పరులు
కార్యఘటనాప్రవీణులొ కరణిఁదోఁచు॥

శా॥ రామా సద్గుణ వల్లరీకరుణచేర న్వచ్చి కాపాడవే
సౌమిత్రీ పరమార్తురాలి మనుపన్ జాగేల మీయన్నతో
నీమార్గంబున వచ్చి యడ్డుపడ రావే యంచు వాపోవుచున్
భామారత్నము కొన్నిమైతొడవు లొల్వం జొచ్చె ధీరాత్మయై॥

ఉ॥ ఏవురనొక్కచోఁగలసి యిక్కడనుండినవారు నాథుఁడీ
త్రోవనెవచ్చునేని కృపతో నెఱిఁగింతురుగాక యంచు న
ప్పావని కొన్ని సొమ్ములను పైటచెఱంగున గట్టి దీనయై
రావణుఁడవ్విధంబెఱుఁగ రాని గతిన్ విసరెన్ నగస్థలిన్॥

—• సీత •ఁ గల్గకుండు నే

(అశోక వనమున) యొక్కఁడేని సూ

ూచనక

శా॥ శ్రీరుద్రాంశజుఁ డంజనాతనయుఁడా సీతామహాదేవి న
న్నేరీతిన్ మాగినమ్మి మార్పలుకునం చెంతే వితర్కించుచున్
శ్రీరామప్రభుసచ్చరిత్రము పఠించెం దీనయై పొక్కు సా
ధ్వీరత్నంబు గనుంగొనె న్వరుణవీధిన్ దిక్కులం జక్కఁగన్

చ॥ పలికినయట్టులయ్యె నలుప్రక్కలు చూచినఁగానరాదు వీ
రలెవరొ కోనవీనమధురస్వనమై విలసిల్లు వాక్తతిన్
విలువగడింపరానిగతి వీనులవిందొనగూర్చి క్రమ్మఱన్
బలుకకమిన్నకుంటగన భావవికార మొసన్ గలంచెనో?॥

ఉ॥ వింటిని రాము నామము పవిత్రతఁ జెందెను వీనులారనా
కంటె నదృష్టశాలినులఁ గానన టంచుదలంతు నెమ్మి ని
ష్కంటకవాగ్విలాసమిది గావున నంతనమయ్యొ రాఘవుం
గంటినటంచుఁ దోఁచెఁ బులకల్జనియించెని దేమిచిత్రమో॥

కం॥ హీనస్వనంబుగాక న
వీనజలధర స్వరప్రవీణత నితరుల్
గానని తెలిఁగునఁ బలికెడి
ధీనిధులెవ్వారొ పలుకు తెలిఁగట్టిదియో॥

ఉ॥ ముష్కరరాక్షసుల్వినిన మోసమటంచుఁదలంచి నైపుణిన్
శుష్కవచస్సమాకలనఁ జూపక పండితవాక్య పద్ధతిన్

నిష్కపటప్రబోధమట నెమ్మినొసర్పఁ గడంగొని త్తఱిన్
బుష్కరభక్తిభావ పరిపూర్ణవచోనిధి ప్రాతెఱిన్గొ ॥

చం॥ శుభశకునంబులెన్నసుఁజూపఁగ నిట్టి రఘురామచంద్రుఁడే
యుభయము సంగినట్లుపడి కాస జనించెను నిక్కమానకో
శుభమగుఁగాఁకయంచు సతిచూడఁగ మారుతి స్వామిభక్తియే
ప్రభవమునొందినట్లు కనుపట్టెను చెట్టుపయిన్ వినమ్రుఁడై॥

చ॥ కనుఁగొని దైత్యమాయయిది కాదుగదాయని శంకితా
త్మయ
య్యనుఁగడు నమ్మకంబొదవు సూక్తుల గుర్తెఱుంగఁబల్కిన
య్యనిలజు రామదూత యితఁడౌనని నిశ్చయమైన వెంటనే
కనులను జాఱుబాష్పములు కాల్వలుగా సతిపల్కెఁ గ్రమ్మఱన్॥

కం॥ నినురామప్రభుఁడే యం
పినట్లయిన దత్స్వరూప వీరగుణాదుల్,
వినిపింపుమనఁగ మారుతిఁ
ఘనంబయినభక్తి ముద్రికం జేకొనుచున్॥

ఉ॥ సేమము రామలక్ష్మణులు చెచ్చెర దానవుఁగూల్ప వత్తురో
భూమిజ! ఋశ్యమూకగిరి పొంతనెసంగితి నాఁటి సామ్ములా
స్వామినినుంగనుంగొనిన చందమునన్విలపించి ముద్రికన్
నీమది కానవాలొసఁగి నిన్గన నన్నిటఁ బంచె నర్మిలిన్॥

కం॥ శ్రీరామ రూపసుగుణ
శ్రీరాజిల నానవాలుఁ జేకొమ్మనుచు

న్మారుతియొసఁగిన ముద్రికఁ
గూరిమిసతికనుల నద్దుకొనెఁ గైకొనుచున్॥

చ॥ తనపతిముద్దుటుంగరము దప్పకఁ జూచుచు గద్గదస్వనం
బున నినుఁ దాల్చుమేల్మి కరమున్ గను భాగ్యముఁ గొన్నదో యను
న్మునుపటి చెయ్వులందలఁచి ముప్పిరిగొన్న వియోగవేదనం
దనువు వడంకఁ గొంజెమట దార్కొన సీతకలంగి యిట్లనున్॥

శా॥ ఉన్నాఁడా! రఘురాముఁ డిట్టిదశలో నూరార్చి రక్షింపఁగా
సన్నాహించెనె? లక్ష్మణాన్వితుఁడు మన్నిల్మెచ్చ ఘోరాజిలో
నిన్నిచున్ బరిమార్చి, నన్నుఁగొని పోనెంచునా? యిట్టి యా
పన్నన్ దీనశరణ్యాఁ గావుమని మత్ప్రాణేశుతోఁ దెల్పవే॥

ఉ॥ అంతిపురంపు నెచ్చెలుల నందఱ వీడెడి, వాఁడు. నే నెద
న్వంతఁ గలంగలేదు పతిపాఁపాకపెన్నిధిగా దలంచి యీ,
చింతలపాలుచేయు ఖలుఁజీలిచి కత్తులఁగోసి ముక్కలిం
తింతలుచేసి పక్షిగమికిచ్చినఁ దీఱునె శోక మక్కటా!॥

కం॥ నను వీరపత్నియనియై
న నెంచనేరఁడు యశోవినాశనమనియై
నను జంకఁడు తెంపరియై
యనేక దుర్భాషణంబు లాడుచునుండున్॥

ఉ॥ ఒక్కనిమేషమేని మదికూఱట చిక్కుటలేదు దానవుం
డక్కట! నేఁడు పెద్దపులి యైనటులాఱట మొందఁజేసె నే

సెక్కరణి న్మనంగలనో! యిమ్మనుజాశన కోటిలోన నా
దిక్కగు రామభద్రుసనిటుఁ, దెచ్చిముదంబొనఁగూర్చె మారుతీ॥

క॥ వింటివి తల్లి దైత్యుని
కంటకవాక్యంబులనుచుఁ గనలియతఁడు ని
న్గంటిఁ గృతార్థుఁడ రాముని
బంటను, గొనిచనెద రమ్మబల యనిపలికెన్॥

మ॥ ఘనమారాద్రిరసంబు రూపయుతమై కన్పట్టనయ్యంజనా
తనయుండద్భుత తేజమొప్పఁ బలుకన్ ధాత్రీతనూజాతత
త్త్వనవ్యస్తుతియుసెచ్చి నిక్కమగు చిత్తస్థైర్య మూహించియో
చనముల్లోకములున్నుతింపఁ బలికెన్ సత్క్షత్రియుల్మేలనన్

ఉ॥ పుట్టితి రాజవంశమున భూరిజయోన్నతుఁడైన రాముఁ జే
పట్టితి దొంగనోలెనొక నైపుసకిప్పుడు పారిపోవఁగా
నెట్టులు నేర్తు దుష్టుఁడెటు లీల్గును జెప్పుము ప్రాణనాథుఁడే
కట్టిడి రక్కసుంమనిమి కైకొనునన్ననిపల్కె ధీరయై॥

క॥ నను సత్కులాంగనను బ
ల్మినెత్తుకొని పోవుఖలుఁడు మేల్మిచెడిధరన్
ఘనబలములతో నాశన
మునందఁగని లంక వెడలి పోవుటచెల్లున్॥

ఉ॥ పొంచివిరాధుఁడట్లు కొని పోవుతఱిన్ దిగులొందలేదు ర

క్షించుటకారఘూద్వహులు చేరువనుండుటఁ జేసి యిప్పుడీ
వంచనరక్కసుండు బల వంతుఁడు ద్రోహమొనర్చినన్నునీ
పంచకుఁ దెచ్చి కష్టములఁ బాల్పడఁ జేసె నీకేమిసేయుదున్॥

క॥ ననుతల్లి పోల్కిఁ జూచుచు
ఘనంబయిన భక్తిఁ జూపు గాదిలిమఱఁదిన్
గని నెవ్వనాడుఫలమి
ట్లనంతమై కలఁచెనంటి ననుమాతనితోన్॥

ఉ॥ మాయల మారిరక్కసుని మాటగ్రహింపఁగ లేక నిన్నన
న్యాయపుఁ బల్కులాడియిటు లాఱడిపాలయితిన్ సుమిత్రజా
తోయధిదాటి యగ్రజుని తోవడిరాఁగదె! నిష్ఠురోక్తులం
ధీయుత! పాడిసేయక వధింపవెదుష్ట నిశాచరాధమున్॥

క॥ మున్నీరదెట్టు దాఁటునె
మన్నాథుండనియె సాధ్వి మారుతి తల్లీ!
నన్నంపు మానవాలిడి
యిన్నెలవునకిపుడె దెత్తు నేలిక ననియెన్॥

ఉ॥ వామనమూర్తివెట్లు రఘువర్యులఁ దెచ్చెదొ వార్ధిదాటినాన్
భూమికిదూఁకి మైఁబెనిచె భూధరమట్టులు నింగిముట్టఁగా
నామహనీయ తేజుఁగని యచ్చెరువొందుచు యోగశక్తిన్
స్వామిహితాదరంబునకు సంతసమొందుచు సాధ్వియిట్లనున్

శా॥ వీరాకారము నుజ్జగింపుము జగ ద్విఖ్యాత సత్కీర్తి దే
హారోగ్యంబు చిరాయురున్నతియు నీకౌఁగాక పెంపెక్కను
ల్నిరూపుంగనుఁగొన్న విన్ను మొదవుఁ నెగ్గింపుమి కార్యమున్
శ్రీరామప్రభుదేవికై యతఁడు నిల్చెం బూర్వరూపంబుతోఁ॥

కం॥ నీరనిధి దాఁటువంతటి
వీరువిబంటుగ నొనర్చి వెతకించితివే
శ్రీరామసన్నుచుసతి
భోరున విలపించె వాయుపుత్రునిఁ గనుచున్॥

శా॥ నాకాంతుంగనియానవాలొసఁగుమీ! నాపాలిభాగ్యంబ నీ
రాకంగోరుచునున్న దాననుమీ రామానుజుం శాత్రవా
నీకంబుంబరిమార్పుమంటి ననుమీ నీవేగుమన్నల్కతో
శోకంబాఁపుచునిచ్చి సాధ్వియనిపెన్ జూడామణిన్మారుతిన్॥



— సీత —

(రావణ సంహారము తరువాత)

శా॥ శ్రీకై రాఘవ రామచంద్రుఁ డమరుల్ సేవించి కీర్తింప రు
ద్రాకారుండగు రావణున్ దునిమి నెయ్యంబొప్ప శాంతించి సు
[illegible]న్ వాయుతనూజు నంపె నతఁ డాసూక్తిన్ నివేదించె సీ
తాకళ్యాణి ముదశ్రువు ల్దొరఁగ తత్తద్వార్త లాలింపఁగన్॥

చం॥ భామముడిపాటు వీడెఁ దలపుల్ చరితార్థత నొందె ఫాలభా
గమును విశాలమయ్యె పులకల్ జనియించె వగన్ ముగుద్బునే
త్రములును విప్పదోఁచె విదితంబగు తేజము దాల్చెఁ జెక్కులున్
సుమహితశీల కప్డు దరిసూదనమున్ వినుటన్ శుభాంబులోన్.

మ॥ అగునే నిక్కము దుష్టదైత్యకులసంహారంబు నిర్మూలనం
బుగ శత్రున్నగటార్చు రాఘవుకరమ్మున్ జూచు భాగ్యంబు గ
ల్గెఁగదా నేఁడని తన్మయత్వమునఁ దేలెన్ సాధ్వి యమ్మారుతిన్
బొగడెన్ వచ్చెద భర్త చెంతకని నాప్తుండేగె తద్వార్తకై॥

కం॥ మేనికి నారోగ్య మొదవె
నానెమ్మది ధైర్యమే మనంబలరించెన్
ధీనిధియగు శ్రీరాముఁడె
దా నిక్కపుదైవమగుచు దయరక్షించెన్

గీ॥ దిగ్విజయమందె శ్రీరామధీబలంబు
జీవకోటి దీర్ఘాయువై చెలువునొందె
హృదయమా సంతసముతోడఁ బొదలుమీవు
నిర్భయంబుగమనుచుంటి నింక వేడ్క॥

ఉ॥ వీనులవిందుగా జయమువింటిని గన్నులకర్వుతీఱఁగా
శ్రీనిధియైన రాఘవుల జెచ్చెఱజూడఁగఁ, గల్గెనిత్తఱిన్
నేనెయదృష్టశాలిని వినీలనిభాంగుఁ బ్రాణనాథునిన్
మానితమైనభక్తిని సమర్చనచేయుటఁగంటి చిత్తమా॥

ఉ॥ చిత్తములుల్లసిల్లఁగ శచీవిభుఁడాదిసమస్తదేవతల్
తత్తఱపాటువీడి కనుతామరలన్ దెసలెల్లఁజూడఁగా
నిత్తఱిఁగల్గె లోకములకెల్ల సుఖంబొదవన్ రఘూద్వహుం
డెత్తు పతాకదిగ్విజయహేతుకమై చెలఁగన్ క్షణంబులోన్

గీ॥ క్షణములోనఁ గనులకాంతి సంఘటిల్లె
వీనులు సుశబ్దజాలంబు వినుటనేర్చె
నెమ్మనంబును సంతోషనియతిగాంచె
దేహమాగోగ్యదశతోడఁ దేజరిల్లె॥

చ॥దురితములెల్ల బాసెమదిఁదొందరనొందుటమానిభూప్రజల్
బరఁగిరి మానివర్యులు శుభస్థితి జన్నములాచరింతు రా
దరమున సాధువుల్ హృదయతామరసంబలరన్ సుఖింపగన్
బరమపతివ్రతల్ చెఱఁబాసిరి శీలము నిర్వహించుచున్॥ —

కం॥ అనఘాత్ముఁడైన మత్పతి
ఘనశత్రుల్ గూల్చి నన్నుఁ గాపాడుటచేఁ
దను హృత్తాపము తీఱెను
ఘనంబయిన సౌఖ్యమందఁగలిగె సతతమున్॥

గీ॥ హృదయ మారోగ్యదశతోడి నెలమినొందె
నిర్భయంబున నాయాత్మ నెగడుచుండెఁ
గోర్కులెల్ల ముమ్మాటికిఁ గొనలుసాగె
నేనె ధన్యాత్మననుమాట నిక్కమయ్యె॥

ఉ॥ నీతి గలట్టి మానవులు నిర్మలమై తగుచిత్త మేర్పడన్
ఖ్యాతి జగంబులోన గలకాలమువర్తిలునట్టు లెన్నుచున్
సీతకతంబునన్ దనుజశిక్షణమయ్యె నటంచు నెల్లరున్
జేతులుమోడ్చి మ్రొక్కి నుతిచేసిసుఖింతురు సారెసారెకున్॥

క॥ అర్కకులుఁడు దైతేయుల
మార్కొని విజయంబొనర్చుమాట జగములోఁ
దర్కించిచూడనాచం
ద్రార్కంబై కీర్తినిల్చె నద్భుతలీలన్

శా॥ సంతోషంబున నిద్రలేచి పతినుత్సాహంబుతోఁ గొల్చెనె
వింతన్ హృత్కమలంబు భాసిలఁగ నువ్విళ్ళూరుచున్నట్టి న
న్నెంతో ప్రేమఁగనంగ రాఘవుఁడిదేయేతెంచుచున్నాఁడు, నా
చింతల్ బాసెను ధన్య నే నని మదిన్ జర్చింప నంకేటికిన్॥

క॥ ఈజగతి రామచంద్రుఁడు
తేజంబున నేలునట్టి తెఱఁగుఁదలఁచుచున్
రాజెవరికొడుకురా యని
భూజనములు నిర్భయంబు పొందెద రాత్మన్॥

వ॥ మదమున దైత్యుఁ డల్కఁగొని, మత్తిలిపల్కిన నాఁటనుం
డియున్
కదుము నుఁగాదులన్ దనుజకాంతలు నాడిరి బ్రహ్మవాదినో,
రదిమెను రాజునాజ్ఞబలమాటనువారలతప్పగాదునైఁ
పఁదగును దైత్యకాంతల నపారదయన్ ద్రిజటన్ గనందగున్॥

క॥ అమృతప్రవృష్టి వానర
సమూహములఁబ్రోచు రామచంద్రునిదయచే
విమలాత్ములైనజనులకు
సమస్తకపిసంఘములకు సంతసమొదవున్॥

గీ॥ పాపకర్ముండు మసిపాతవలెనశించె
పుణ్యమొనరించుఫలము సిప్పుడెదఁగంటి
జయము జయమని ముమ్మారుపాటఁగల్గె
తాపసులవేడ్క తామరతంపరయ్యె॥

చ॥ కలకలనవ్వు రాఘవు మొగంబుఁగనుంగొనుచల్లెతోఁచె నై
పులకలుఁగ్రిమ్మదేరె మదిపొంగఁగ రాజ్యరమావిభూతియున్
గలిగెను సత్యకీర్తి చెలగన్ గలిమిన్ మనుటొప్పదే మనో
బలమెబలంబు మానినికి భాసిలు దేహబలం బొసంగుచున్॥

క॥ కైక కడుజిన్న రాజ్యము
వైగొనుతఱి నాఁడటుల్ విఘాతమొనర్చెన్
శ్రీకరుఁడగు రాముఁడునే
డేకచ్ఛత్రాధిపత్య మిట్లు గడించెన్ ॥

మ॥ చెలియండ్రిన్ గను మంచికాలమిది వచ్చెన్ సేమమేయంచు వా
రలు మ్రొక్కన్ గడుప్రేమతోఁ గనుచుఁ జేరందీయుచున్ మేనిపైఁ
బులకల్ గ్రమ్మఁ గవుంగలించుకొను పెంపున్ గంటి నామేల్మి గ
చ్చెలులెల్లన్ ముదమొందఁ గాంచుటకునై చిత్తంబులో నెన్నదన్॥

కం॥ కలకలనవ్వుచు మనియెద
రిలాతలమునందు సాధ్వులెల్లరుఁ బ్రీతిన్
బలవంతుఁడయిన దుష్టుఁడు
కులాద్రివలెఁ గూలె రామఘోరాస్త్రమునన్॥

శా॥ రాముం గన్గొను భాగ్యమెన్నఁడనునారాటంబు శోభిల్లఁ గాఁ
ప్రేమన్ భాసిలు కోసలాత్మజ మదిన్ బెంపొంద దీవించుచో
సౌమిత్రిన్ గని తల్లి యూర్మిళయు నుత్సాహంబుతో నెప్ప నే
నామోదంబును జూడఁగల్గుటయెఁ బ్రహ్మానందమై భాసిలున్॥

క॥ ధర సూర్య చంద్ర తారక
లు రాజిలు నవగ్రహంబులున్ శుభము లిడున్
మరహంకారం బడఁగును
విరోధినాశనము రామవిభుఁ డొనరించెన్

ఉ॥ వాయుతనూభవుండు బలవంతుఁడు తెల్విగలట్టివాఁడు దీ
ర్ఘాయువుగాఁ బ్రవర్తిలుటయయ్యెను నిక్కముగాజయంబునాఁ
డాయెడ నన్నుఁ బ్రోచి పతికట్టులె సేమమెఱుంగఁ దెల్పి నేఁ
డీయెడనీ శుభంబు మదికింపుజనింప వచించె భక్తితోన్॥

క॥ నామాటకు జనదాఁటని
రామప్రభుఁ జూడ వేగిరపడెను మదియం
చామానిసి పతిభక్తిని
వేమాఱుదలంచుచుండె వితరణకలిమిన్॥

క॥ సదలంకృతాంగిగా సీ
తఁ దెమ్మని విభీషణాఖ్యుఁ దనపతియనిపెన్
మదిలోన రామునాజ్ఞను
సదమలమతి తల ధరించె సద్భక్తి మెయిన్॥

సీత

(అగ్ని ప్రవేశ మొనర్చునపుడు)

క॥ శ్రీరాముఁడు పూషకులజుఁ
డారయవిధి రుద్రవినతుఁ డాత్మేశ్వరి న
గ్గౌరవము లోకులెన్నన్
ధీరుఁ డెడఁ దలంపఁ దత్సతియుఁ జనుదెంచున్॥

చ॥ తనమదినాటు కష్టమును దాల్మియు శోకముసందడింప రా
ముని వచనంబుల న్వినుచు మోమరవంచి గుబుల్జనింపఁగాఁ
గనుఁగవ నశ్రుధారలొలుకం బలుకం జవలేక గోలుగో
లునవిలపించె దీనత నెలుంగు బయల్పడరానితీరునన్॥

ఉ॥ రావణనిష్ఠురోక్తులకుఁ బ్రాణములం ద్యజియింపనున్నెడన్
నా విపదంబుధిన్ గడపు నావవలెం జనుదెంచి తక్కటా
చేవజనింప, నమ్మకముచిక్కఁగఁ గన్నులకెట్లుదోఁచితో
నీవును మోసకారివని నేనెఱుఁగ న్వర రామభద్రకా॥

చ॥ మదిననుమానముం గలుగుమాత్రదియొకింతయుఁ గానరాదువి
న్నఁదనము నొందునట్టులయినం గనిపింపదు సంతసంబుతో
బొదలుట లేదు నైకతలఁపుల్ చరితార్థత నొందునేమొ యీ
యదనున రామభద్రు మొగ మారగనుంగొనఁ జాలనేలకో॥

మ॥ పతిమది నెన్ని యత్నముల పావకశీల తడి గనాత్రికిన్
వెత భరియించ [illegible] వెన్నఁడియయ్యాస్యులు నోర్వఁ గన్గవన్
పతితముఁ జాలు గామ్యములు జాల [illegible] ద్రేఁటన్
గతియుఁక నేమిఁగల్గునని గాఁకకినోర్వక వాక్ప్రలుట్లరున్॥

క॥ నను సామాన్యవనితఁగా
మనంబునఁ దలఁచి వింతమాటిరిఁ బలుకన్
జనునే వివేకనిధి వీ
వన కరముఁజూప నర్హమగునే జగతిన్॥

ఉ॥ [illegible] సూదుపల్కులవి వ్రీలు హృదంతర మక్కటకక్కటా!
యీ[illegible] తిఁదప్పు యోజనము నెట్టులునేర్చితో నాశరీరముం
బ్రాణము నీయధీనము ప్రభాకర తేజ ప్రమాణమిచ్చెదన్
మానవిహీనతం బ్రిదుక మైథిలి కోర్వఁగ శక్యమెటగున్॥

మ॥ పదిరెండేఁడు లయోధ్యలోనిలిచి మద్భావంబు నీక్షింపవే
పదునాల్గేడు లరణ్యము ల్దిరుగు సద్భక్తిన్ విమర్శింపవే
పదిమంది న్వినుఁడంచుఁ బెద్దసభ నన్వంచింపఁగాఁ జెల్లునే
మదిలో యోజననైన సేయవలదే మర్యాదగాఁ బోఁచెనే॥

చ॥ ఎఱుఁగవె నన్ను! నాతలఁపులెక్కకయున్న వె నీదు నెమ్మదిన్
మొఱకుజనంబులట్లు నను మొక్కలమా పలుకాడుటొప్పునే!
నెఱపును సత్యశీలము పవిత్రచరిత్రముగలు నాదెసం

కం॥ కైకకుఁ దృప్తిగ రాజ్య
స్వీకృతివదలితిమి ! దుష్టశిక్షణమయ్యెన్
గాక ! నను నొవ్వనాడిన
లోకులు మెచ్చెదరె నెచ్చెలులు వినఁ గలరే॥

మ॥ పతితాపంబునఁజేసి ప్రాణము తృణప్రాయంబుగా నెంచి పె
న్నెరవేఁశిం గళముం దగిల్చికొనుచో నిగ్గాంచు మోదంబిడె
న్వరమాప్తుండగు వాయుజుం డతని సంపంగారణంబేమి నీ
కరుణాలేశమె తత్ప్రియత్నమును విఘ్నంబాచరించెం జుమీ॥

చ॥ అనిశము సీతసీతఁగాను నార్తిభరింపఁగలేక దీనతం
గనుఁగవ నశ్రుధారలొలుక స్వాలపించుచునుంటివాచు ని
య్యనిలసుతుండువల్ల నిను నప్పటినుండియు నిన్ను గూర్చి చా
వనుతలపుజ్జగించి భరమౌ తనుప్రాణితి నీముదంబుకై॥

కం॥ నిను గాంతు ననెడు నాస
క్తి నిక్కముగఁ దనువునిల్పె కీర్తికినై నీ
వును శ్రోత్రుం బరిమార్చితి
వనింద్యమగుబ్రిదుకువలయు నఖిలజనులకున్॥

చం॥ అని పతిమానముద్రఁగొనినట్టుల మిన్నకయుంటలక్ష్మణుం
గనుఁగొని దీనత న్మొగముకందఁగ వెచ్చనియూర్పులొప్పఁ జె
ప్పనలవిగాని తెంపు తనభావమునం జనియింప నోర్వ జా
లని యవమానవేదన నిలాసుత నిశ్చయబుద్ధి నిట్లనున్

ఆపన్నుఁ డైన నన్నాదరించుటకుఁ గా
వాస్త్రంపుట నేటికిఁ బ్రిసయ్యొ
నిశాచరకోలుఁ బ్రాణోన్నుండి రక్షించు వి
రాజసం బేఁక పెట్టె రకుయయ్యొ
దపించు మనాకు నోదార్పు ధామ్ములుపార్చి
యడుఁగించుమాదుట బ్రహ్మాస్త్రమయ్యొ
నిందవెలుంగ ఁ చోదంబుఁ శోఁ బల్కు
పరిహాస్తులివి శాణసంక్తులయ్యొ

గీ॥ దుష్ట రాక్షసుఁ గూల్చి సంతుష్టిఁ జెందు
టదియె పదివేలు మీయన్న కరసిచూడ
సీతకిఁక లేదు కొదువ మోజంపనేల
చితినిఁ బేర్పుము సౌమిత్రి నుతసుకీర్తి॥

మ॥ అని సీతాసతి పల్క నన్న మొగ మత్యాపన్నుఁ డై దీనతం
గను సన్నం గని యట్లొనర్చె నతఁ డశ్రాంతాలలామంబు బెద్ద
దనివిందీరనియానఁ గన్గొనుచు నిదాఘాక్షీణ్యుఁ డై నాథుఁ డ
ట్లునికిం గన్నులనశ్రువు ల్దొరగ లోనూహించు నాపన్నుడై॥

ఉ. కందినమోము దమ్మియు నొకానొకసోయగమైక నంబడెఁ
జెం కతేకులై కనులు చెన్నువహించెను వేడియూర్పు లం
దందజెలంగ గ్రొంజెమటలద్దిన ముత్తెములట్లు దోఁచె నా
డెందము ప్రాణనాథునిఁ గడించుటఁ బాయునె నిక్కమారయన్

చ॥ కలఁతజనించుచోఁ దెలివిగల్గఁగఁ జేయును బ్రాణనాథునిన్
దలఁచినమాత్ర సంతసముదార్కొను నర్ధనిమేషమేని నా
తలఁపునఁ బాయుటెట్టులు సుధానిధిచంద్రికఁబోలె జన్మమున్
గలిగిన నీతఁడాత్మపతిఁగా నెదఁగోరెద నిశ్చలాత్మనై॥

మ॥ ఘనశీలంబు పతివ్రతాగరిమ నన్నాపాడున న్వేల్పుల్తో
ననుమానంబెదమాపి సాధ్వి వరధైర్యాలంకృతోదారయై
తనకాశ్మీరదుకూలపుంజెరఁగు లంతంత న్వేసంజెక్క నా
ధునకున్మ్రొక్కి ప్రదక్షిణించియనలున్ స్తోత్రంబుగావించుచున్॥

శా॥ తనసత్కీర్తికిమూఁడులోకములు నాస్థానంబులై యొప్పఁగా
ననుకంపన్ జనులెన్నఁగ న్నిలిచి నెయ్యంబేర్పడన్ మోడ్పుగే
ల్గనర న్నిర్మలచిత్తవృత్తి ననలున్ ధ్యానించి యాచిచ్చులో
ననుమానింపక చొచ్చె నాల్గుదెసలాహారావము ల్సేయఁగన్॥

ఉ॥ అత్తఱిఁ ద్రోవనిచ్చునటులై శిఖ క్రేవలఁబ్రజ్వరిల్లె న
త్యుత్తమశీల సీత సుఖమున్నటులై విలసిల్లుచుండె మే
ల్పుత్తడిబొమ్మపోల్కి సిగపూవునువాడదు చీరెచెంగులుం
గ్రొత్తఁగఁగాంతిఁదాల్చెఁ గనుఁగొన్న సురల్వినుతించురీతిగన్॥

చ॥ దరిఁగొనునగ్నికాష్ఠముల దగ్ధమొనర్పఁదొడంగె మంటలు
ప్పరమునఁ గంటుచుండె నలుప్రక్కలు ద్రిమ్మరుపీరహత్తి న
ప్పరమపతివ్రతం గనుచుఁ బాయనొసంగుచు నప్రమత్తతన్
బరఁగెను సీత శీలము నుపాసనశక్తియు నాత్మ మెచ్చుచున్॥

కం॥ ఇదిరా స్త్రీసాహస మ
ముదంబుగ మూఁడు లోకములుఁ గొనియాడెన్,
సొదవెల్గఁ జేయు తత్సతి
సదనుగ్రహపాత్రియగుచు సాటిలేక నిల్చెన్॥

చ॥ మిసిమి గలట్టి మేను కసిమి స్ఫటికప్రభనొప్పుచుండు సొం
పెసఁగిన మోము దమ్మిమొగ్గకై నగవు బాయ నిలిచి
బెసఁగిన పెన్నెరుల్ వినుతి కెక్కుయు నికర్ణాల సుప్రస
ద్దెసలు వెలుంగఁ జేసె సొదఁ దివ్యను సీత మహత్వమెట్టిదో॥

చ॥ కనకనలాడు నిప్పులు ధగద్ధగ వెల్గెడు వహ్నికీలలు,
గనకశలాకఁ బోలె నుతిగాంచిన తత్సతి మైమెఱుంగులుం
ఘనతయు రాఘవప్రభుఁడు గాంచి విశుద్ధబుద్ధి సద్దెసం
గనుఁగొనుచుండె నిశ్చలతఁ గ్రాలెడి యోగివరేణ్యు లైనన్॥

ఉ॥ ఈవగిదిన్ సతీతిలకమిచ్చె పరీక్షణమునగ్ని హోత్రుఁడు
ద్దీపితుఁడౌచు సాక్ష్యమిడె తీక్ష్ణతరోగ్రక విస్ఫులింగము
ల్బాపమునన్నతించిరి విశుద్ధచరిత్ర పతివ్రతత్వమున్
తాపమునొందె లోకములు దర్శనమిచ్చెను దేవసంఘముల్॥

వ॥ పరమపతివ్రతామణి శుభప్రద యంచును జాతవేదుఁ డా
దరమున రామభద్రునకుఁ దాల్మినొసంగెను సీతఁ దెచ్చి యు
జ్జ్వరమగు ప్రేమఁజూపె పతి మాన్యచరిత్రయటంచు భర్త సొ
ంపలలరన్ స్వరాజ్యమును దాల్చి మహీసుత ధన్యయైమనెన్॥

సీత

(పట్టాభిషేకమున కేగునపుడు)

శా॥ శ్రీరాము ప్రభుఁడయ్యయోధ్యకరుగన్ శ్రీసీతతోఁ బుష్పకం
బారోహించెను బ్రాహ్మవంశకరుఁ డయ్యెత్తావులం జూపుచున్
గారుణ్యామృతధార లొల్కఁగ దళత్కంజాక్షి వీక్షింప శృం
గారోద్భాసితుఁడౌచు బ్రహ్మనుత యోగ్యప్రాభవుం డిట్లనున్॥

సీ॥ అదె లంకచూడు మయ్యదె రావణుని కోట
యిదె రణస్థలికూల్చి తిచట వాని
నదె సేతుబంధనం బగచరావళి త్రోవ
యిదె చూడు నీసొమ్ము లిచ్చి రిచట
నదె సూర్యసుతు సఖ్యమాచరించిన నగం
బిదె వాలిఁ దెగటార్చునిరవు చూడు
మదె వాన నెలలనిన్నాత్మ నెన్నుచుఁ బొద్దు
లటుత్రోచి నివసించినట్టి తావు

నదియె నీయున్కి వినిన చో టబల చూడు
యిదియె సుగ్రీవవనము పెంపెస్న చూడు
మదియె కిష్కింధ పెను కోటహరువు చూడు
తార వసియించు మేల్మి సౌధంబు చూడు॥

శా॥ తారఁ జూచెదె యంచుఁ బల్కి సతి చిత్తం బెన్ని సుగ్రీవునిన్
శ్రీరాముండని పల్కెఁ హితుండటంచు తెచ్చెఁ వానరస్త్రీల వా
రానోహించిరి పుష్పకం బతివకయ్యో కాన్కలర్పించి రా
దారిన్ జూచుచు నెల్ల చేగిరి భరద్వాజాశ్రమంబున్ గనన్॥

శా॥ మునికిన్ మ్రొక్కిరి రాముఁడున్ సతి కరంబుల్ మోడ్చి
నాలక్ష్మణుం
డును మోదంబున దీవెనల్ సలిపి మాహాత్మ్యంబునన్ సీతఁబో
లినవారెవ్వరు మూఁడులోకములలో లేరిద్ధరానందనం
గని నేధన్యుఁడనైతినంచు మునివర్యుండెంచె సద్భక్తితోన్॥

[illegible]॥ భరతుఁ డెట్లుండెనని రామభద్రుఁ డడిగి
ముని పలుకు విన్చి నటకు పావనిని బన్చి
భరతశత్రుఘ్నులు సమస్తబలముతోడఁ
జేరవచ్చిరి రఘురాము చిత్తమలర॥

కం॥ ఆమ్మునివర్యులు రాముల
సమ్మతిఁ దనయింట విందు సల్పెను భక్తిన్
గ్రమ్మరఁ బుష్పక మెక్కిరి
తమ్ములు దల్లులును గల్గుతావుఁ గనుఁగొనన్॥

చం॥ భరతుఁ గవుంగలించి తనపక్కనునిల్చిన ముద్దుతమ్మునిన్
కరుణను గారవించి నుతిగన్న విమానము వీడుకొల్పి యా
దరమున తల్లులన్ గని యథావిధి మ్రొక్కిరి రామలక్ష్మణుల్
పరమపతివ్రతామణి శుభప్రదసీతయు మ్రొక్కె వారికిన్॥

కం॥ ప్రీతిఁ దీవెన లిచ్చుచు
సీతను కౌఁగిటను జేర్చిరి మంగళను
స్నాతను వస్త్రాభరణ
పూతను గావించి రత్నపీఠి త్రిలోగిన్॥

ఉ॥ ధీనిధి తమ్ములన్ గలసి దేవకుటుంబ రఘురామభద్రుఁడున్
వానరదానవేంద్రు పరివారములఁ గొల్వ నయోధ్య కేఁగుచో
మానవమానవముల్ దనర మానిని తారయు వానరాంగనల్
తాను స్వరాజ్యముఁ గన మోదంబున వచ్చెను సీతప్రీతయై॥

చ॥ అటునిటు చూటకున్ గిరివిరాయి కనుపట్టు వటావనీజముల్-
దిటవుగ మింటికిన్ బొడవు దీర్చి పెంచుచు మీఁది శాఖలం
తట రవిరశ్మి సోకనివిధంబున నుప్పరవీథిఁ గప్పఁ జూ
చుట కొక వింతమానిని సొగసున్ దలపించుచుఁ గూర్మి
భాసిలెన్

ఉ॥ జొంపములై వెడందనను సోగలునై వెడవిల్తుకై దువుల్
గెంపుల కాంతులన్ సొగసుగీలొకొనంగ్ గొంపిమ్మెఱుంగుల్ ఘ
టించుచున్
గంపలఁగొల్వవచ్చునను క్రైవడి ముమ్మరమై కనుంగవన్
బెంపొనఁగూర్చుచున్ ముదముపిక్కటిలన్ జెలువొందె భూజ
ముల్॥

గీ॥ తత్తదర్హ యానంబులఁదగిన
నెల్లరేతేర తమఋంద్ల కేఁగివారు

విడుదులిడిరి వానర సైన్య నికరముల
కొందఱికి విందులొసఁగిరి దివ్యపుష్పులరి॥

ఉ॥ అంతిపురంబునందు జెలియల్ స్వాగతముం గొనివారు మోదమొప్పని
తింతనరాని ప్రేమ గడియించి కప్పురపు నిచ్చి కేళిల్
స్వాంత మెలర్పఁగన్గొని మనోజ్ఞాలోకనము కామ్యకరాబు
లప్పొఁగన్
జెంతఁజెలుల్ తనన్ గొలువ సీత మనోజ్ఞ భాసిభాసిలెన్॥

కం॥ ఎడలేని ప్రేమఁ దమతమ
విడుదుల నిదురించిలేచి వెలఁదులుఁబతులున్
గడువేడ్కఁ బ్రవర్తిల్లిరి
కడాని మేడలను సూర్యకాంతుల దనరన్॥

చ॥ జనకుని యింటఁ బెండ్లితఱి సంతస మందిన రీతి నిచ్చలున్
తన చెలియండ్రు దానునుముదంబునఁ దేలుచు క్షేమవార్తలన్
ఘనముగ మేనిపైని పులకల్ జనియింపఁగఁ జెప్పుకొంచు నె
మ్మనము వికాసమంద గరిమంబున సీతచెలంగె సత్తరిన్॥

చ॥ మొరసె ప్రభాతతూర్యరవముల్ జయశబ్దములొప్పె
వందిబృం
ద రుచిర వాక్యముల్ ప్రబలె ధర్మవిధుల్ నెరవేర్చి రాఘవుం
బరగిరి, మంత్రులున్ వరతపస్వి వశిష్ఠుఁడు గారవింపవ
చ్చిరి తగు రాజపుత్త్రిలు, ఋషిప్రకరంబునిరీతఁ జేచ్చుతోన్॥

సీ॥ ప్రాణసమానులై బరగు నృపాలబాలు
నర్పింప దేవునియు నర్థినాఁడు
రణములో నిలిచి ప్రత్యర్థిపృథ్వీశకోటి
నుగ్గునూచెను సంగదోర్వాసంగువారు
దయతోడ బీదసాదల పోషించువారు
ధనసహాయము చేయఁ దగినవారు
తమలాభములనేని దలఁచనొల్లక భక్తి
తాత్పర్యయుక్తులై తనరువారు

ఆ॥ ధైర్యగాంభీర్య విభవాది దారమతులు
ధరణి సద్వంశజులును విస్తారయశులు
భరతఖండాధినాధులై పరగువారు
వచ్చిరప్పుడు రామోత్సవంబుఁ జూడ॥

కం॥ మంగళ సూచకమగు న
భ్యంగన మొనరించినూత్న వస్త్రాభరణా
లంగై సేసిరి పట్టణ
మంగళ్ళిడి వేడ్క రాజపుత్త్రులకతివల్॥

కం॥ సీత నరుంధతి రాములఁ
బ్రీతివశిష్టుండునిశిరి పీఠముపై వా
ద్యాతిశయం బెసఁగముని
వ్రాతాశీర్వాదరవము రాజిల్లెసభన్॥

చం॥ అమరులు సన్నుతింప శుభ మస్తు తథాస్తని మానిగ్రాం
గవ్రల్

వ్రిమదమొలర్ప పట్టముగు వాలకలంబున గట్టి మంత్రిపూ
తముగ మహావనీజలయుతంబుగ వారలకుల్ మహాభిషే
కము ను వసిష్ఠ ముఖ్యు ఁ కేరంబగు భక్తి నొనర్చి రత్తరిన్॥

మ॥ చిరకాలంబు వశౌజాయ రాగమున శ్రీరామభద్రుండును
స్థిరసామ్రాజ్యముఁ దాల్చుఁగాక ధరపై సీతామహాదేవితోఁ
బరమానందము జెందుఁగాక యని యొప్పన్ బల్కుచు విప్రగ్రా
మరబృందం బభిషేకముల్ సలిపెస న్నత్యంత్రమహాకృతిగన్॥

చ॥చందురు మోము లేనగవు చక్కని మైసరిగంచువల్వయున్
జెందొవ సేలు కన్నుగవ చెక్కుల సొంపు నొయారపున్నడల్
విందొనగూర్ప భామలును వెల్గఁగ నిర్మలచిత్తవృత్తి పెం
పొందఁగఁ గన్యకల్ సలిపి రుత్తమకేల వరాభిషేకముల్॥

మ॥ఎలమిం జెందుచు మంత్రియోధవరులక్లెట్లె భక్తిమూర్ధాభిషి
క్తులు సామంతనృపాలకుల్ మదినిఁగోర్కుల్ పూనిలక్ దండనా
థులు సీతాయుతుఁడైన రామునకు సంతోషంబుతో నోషధీ
జలముల్ తారభిషేకముల్ సలిపిరిచ్చన్ దేవతాసంక్తితోన్॥


కం॥ పేర్మిన్ భరతుఁడు ఛత్రము
సౌమిత్రులు భక్తులిడిరి చామరములు చిం

తామణి సింహాసనమున
స్వామి సతీసహితుఁ డలరె పావని గొలువన్ ।

మ॥ ప్రమదంబొప్పఁగ రాఘవప్రభుఁడు సంభావించి సుగ్రీవము
ఖ్యమహావీరుల సద్విభీషణుని తత్కాలంబునన్ భక్తితో
నమరేంద్రుం డిడిన గానుకయౌచు దనరుం దప్పించె హారంబు భా
వమిలర్పన్ సతికిచ్చె మారుతికి నా చాంచల్యముల్ గాంచుచున్ ।

కం॥ తనపతిమోమ్ముం గని పా
వనిన్ మరలఁజూచి మాలపరికించుచు రా
ముని కనుసన్నన్ జానకి
గని హారంబిచ్చె సతము గైకొని తాల్చెన్ ॥

ఉ॥ వానరముఖ్యులన్ దగినపైఖరి వీడ్కొని మైత్రిపెంపునన్
దానవనాథునిన్ దగువిధంబున బుద్ధులు చెప్పియంపె న
న్మానుల దీవనల్ గొనుచు మన్ననఁ బంచెను రామభర్తయు
మ్మానవతీలలామ పతిమన్ననఁ భాసిలె రాజ్యసంపదన్ ॥



మాలినీవృత్తము.

మకుటమణివిభూషాన్విత్రీ దీప్తిభాసా
వికటవిజయకీర్తా ధీరలోకైకదర్పా
ప్రకటితగుణశీలా రాజ్యలక్ష్మీసమేతా
సకలసుకవిపాలా సత్యధానాంగలీలా.

[illegible] ... 0 8

[illegible] ... 0 8

[illegible] ... 0 8

[illegible] ... 0 8

[illegible] ... 0 2

[illegible] ... 1 0

[illegible] ... 1 0

[illegible] ... 1 0

[illegible] ... 0 2

[illegible] 0 8

[illegible] [illegible] 0 6

— [illegible] —

[illegible] 0 4

[illegible] 1 0

— [illegible] —

[illegible] నాటకము [illegible] 0 8

[illegible] నాటకము [illegible] ... 1 0

[illegible] గుంటూరు [illegible] బి. ఏ., [illegible]

[illegible] 0 12

[illegible] 1 0

ఇవి [illegible] బి. ఏ., [illegible] గుంటూరు అని వ్రాసిన [illegible]

[illegible] [నాటకము] ... 0 8

[illegible] ప్రహసనము [హాస్యము] ... 0 2

ఇవి [illegible] గారు, [illegible] గుంటూరు అని వ్రాసిన [illegible]

[illegible] అచ్చుమాం[illegible] [illegible] హాస్యము, [illegible] నాటకము [illegible] వెలువడును.

గుండు [illegible] బి. ఏ., బి. ఎల్.,

1922.

1-0-0

విషయసూచిక

సంపెంగ

[illegible]. పుష్పములుగాను. సుగంధముగాను. సంపూర్ణ వృక్షమును. వేళ్లు, కొమ్మలు, చిగుళ్లు, పత్రములు, పుష్ప [illegible] వసంత సౌందర్యమును వెదజల్లు చక్కనిపొద.

భగవంతుని సృష్టివైచిత్ర్యమెవరు వర్ణింపఁగలరు. సర్వము [illegible] వివిధముల నచ్చటచ్చట వెలసెడిపుష్పముల యం[illegible] [illegible] సీను నధివసించిన [illegible] [illegible]యుందమేమి? మానవకరస్పర్శనంబున ప్రకృతి సౌష్ఠ[illegible] [illegible]. మాధుర్యము విడనాడును.

[illegible] సంపెంగ చాలకాలము తెరచాటున నిల్చినది. [illegible] విస్తరించినది. [illegible]లో [illegible]తయు [illegible] పునవకాశము తగ్గిపోయినది. మూడుకొమ్మలు మూడు[illegible]ల పుష్పముల నియ మొగలిచినవి. ఇయ్యది మొదటికొమ్మ.

సంపెంగ లనేకరకములు. కాని కవిజనాశ్రితముగా ప్రఖ్యాతఁ గాంచిన సకలఫలచంపకమే యిందు విచారుగాంచఁ [illegible] చిన్నచెట్టు. కొమ్మలున్నవా యనిపింపఁ జేయునాకులు, [illegible]ధ్య డాగినపుష్పముల గుట్టు వెలిబుచ్చుచున్నవో యను మనకానంద మొనఁగూర్చుసుగంధవాయువులు చూచితి మును. వాసనను బట్టిగదా పూవు గుర్తింపవలసియున్నది. [illegible]ంపుఁడు, చూడుఁడు.

నేపు తో [illegible]! [illegible] పోదాం. చూ

ప్రంచము, గ్రంథికర్త్రీగారి [illegible] వేసా [illegible] పత్రి

యింపుడు, అమెమేకమూను గారి సస్యములు. అక్క-సనాటుని

నిర్వన్నిటి కివృక్షము వృద్ధిగా చేరు.

ఇప్పుడు. పుష్పములెన్ని? చంపకముగ వెదకుటకేమిర

ను. నెన్ని కొమ్మలనో, వానిలో పుష్పము లనుదినము పెచ్చినట్టు

బహునో యెవరు చెప్పగలరు? చంపవరుసు తనపత్రము నిచ్చువస్తు

యటుల లెక్కించుకొనవచ్చును. సగుచ్ఛముగ వెన్ని మొగ్గలు గ

లవో మీరే లెక్కించుకొనుడు.

ఈసకల ఫలచంపకమున పుష్పమునకొక వాసన. రేకునకొక

ఘుమఘుమ. నడియకొక పరిమళము. ఏనడియకొక నెత్తావి రేగి

యుగ్గిన నెలగి పనసవాసన. ఇదిగో నారదజామపండు వాసన

అదిగో యింటిమామిడి సువాసన. సకలఫలములసురభిళము .

సమయమును కొకటిచొప్పున గాన్పించును.

తలచినను, ఆఘ్రాణించినను, లెక్కించినను, ఎప్పుడు,

ఏపుష్పము, ఏసౌగంధ్యమిచ్చునో ఎవరు చెప్పగలరు? ఇదియే సక

లఫలచంపకముయొక్క నైజము. చంపకమునందు గలపుష్పము

లు మీరుచూచుచున్నారు. వలసినవి చేకొనుడు.

పండితాగ్రేసరులగు మహాశయుల కేతద్గ్రంథకర్త్రి యొనరించునే

తత్పద్యరూపకమగు విజ్ఞాపన:—

చా॥ ఇ[illegible] సత్కృప [illegible] • [illegible]యా [illegible] క్షేత్ర సభా
స్థలులఁ దెలుగుపండితవి • గానములు [illegible] ప్రవృత్తి యుక్
తెలియలుగా [illegible] • [illegible] క్షేత్రముల [illegible] తప్పులం
గలిగిన జూచి దిద్దుడు • గాక [illegible] గాతసచ్చులుక్ !!

గుంటూరు.
ప్రమాదీచ సం॥ ఆషాఢ
శు ౭ సోమవారము.

ఇట్లు,
సుజనవిధేయుడు.
గుం[illegible] [illegible] బి.యె;బి.యల్.

సంపెంగ

ప్రథమ పుష్పము.

* ఆంధ్ర భాష *

క॥ శ్రీరమ్య నవ్య పుస్తక
సారఫల వనప్రదేశ సంచార శుభో
దారా వ్యక్తమధుర వా
క్పూర సుకిరమ సహాయము నొసఁగు వాణీ!

క॥ పదుగురొక పెండ్లి వేడుక
నెద న్ముదముగ దురఁ జూడ నేతెంచు క్రియన్
సదభిప్రాయోన్నతులొ
విదితయశు ల్వెలసిరాంధ్ర విద్యాభిరతిన్॥ 2

గీ॥ ఆంధ్ర సాహిత్య రసపూర్ణమై తనర్చి
పరఁగు రంగస్థలమె సరోవరముగాఁగ
పండిత సరోజమండలి ప్రభఁ జెలంగ
నర్తసంబాడు హంస విస్ఫూర్తి వాణి॥ 3

చ॥ పలువురచేత మెప్పుగొని భారతభూమిని బెంపుగాంచు నీ
చెలువము నెన్నుకొన్నతమిచే మది నన్నము విరు నిద్రియున్

... ... బుద్ధు బి
లు కుమిగూడి ఒక్క గొలుసు బట్టి ... చెప్పబడెదె భారతీ॥

॥ ఆదిమవాఙ్మయంబు మును లో... ప్రసిద్ధమై చెలంగెన
ద్వేద విభాగ దక్షత వివేకధనుండగు వ్యాసునొందె న
ష్టాదశ సత్పురాణముల నమ్మహనీయుఁడొనర్చెనట్టి లో
కాదరులైన తద్జ్ఞులిపుడాంధ్రము ప్రోతురు భారతీసతీ॥ 5

॥ వెదర్యార్యాభమలుఁ బ్రాకృతాదులగు నర్వింబెంపుదీపింపఁగా
నమ్యై వ్యాకరణంబు లుద్భవిలి యయ్యైమార్గముల్ జూపుచో
నెయ్యంబొప్ప గ్రహించి తత్ఫలముమన్నిల్మెచ్చఁ గైకొన్నవా
రయ్యాసక్తిని వీడనేర్చెదరె హృద్యంబంచు గాకాత్ములఁ॥

వివిధములైనభాషలు వివేకమెలర్ప నెఱింగి యం
దవిరళమైనసోయగము వారయుచుండుట వానినెల్ల న
న్విధమునగ్రహించి తమభాష మెఱుంగిడ నెంతు కోవిదుల్
ప్రవిమల వైఖరిందనరి భాసిలుచుండెద వాంధ్రభారతీ॥ 7

ప్రోచెను కృష్ణరాయలని పూర్వపుమాటల నెన్ననేల నీ
గాచదొరల్లినుం గని హరామగికం గరుణార్ద్ర దృష్టితోఁ
గాచిన నున్నతస్థితికిఁ జొప్పడకుందువె బిడ్డలెల్లరుఁ
జరణంబులంగొలువ నీకొక తక్కువయున్నె భారతీ॥

క॥ చదివిన వారలయినచో
నిది గ్రామ్యం బిద్ది దేశ్య మిది వ్యాకరణం
బిది సుప్రసిద్ధమనఁదగు
మొదలె తెలియకున్న భేదము గననెట్లో॥

మాటలు నేర్చి యపూర్ధ మొకమాదిరిఁ గ్రహించి క్రొత్తనాటకములన్
వాటముగా నెఱింగి తమభాషగ వ్రాయుచునుందు రెల్లరున్
మేటిమగంటిమిం జదువు మిక్కిలి శ్రద్ధవహించి నేర్చుచో
దేట సలక్షణంబనుచుఁ దెల్పక యుందురె నాదు భారతీ॥ 10

శా॥ విద్యాసక్తికిఁ దోడ్పడం దగు లసద్విఖ్యాత నామంబునన్
వ్యాద్యంబయ్యెడి గ్రంథరాజమునకై యేర్పాట్లు రాజిల్లుచోఁ
బద్యంబే యననేల తత్తదుచిత వ్యాపార లీలాకులన్
గద్యంబై సరణోక్తులం దనరుచోఁ గ్రై వారముల్ సేయరే

శా॥ ఏమేజాతి జనించిరో మనుజులే యేవర్తనం బొప్పునో
యాయారీతుల దేశభాషణము లాయానందము ల్చక్కఁగా
వ్రాయం బోలును నాటకంబులని పూర్వంబార్యు లేపల్కుచో
నాయాపద్ధతు లట్టివానియెడ నిత్యంబై ప్రవర్తిల్లవే॥

ఉ॥ ఒండొక భాషనేరిచి దదున్నతికిం దగువారలై మహీ
మండలిఁ బేరుఁ బెంపుగని మన్ననలం దెడివారికోర్కెకై
దండిమగింటిమిం బ్రబలి తల్లిగ నిన్గొనియాడు నజ్జగ
త్పండితులెల్లరుం దగినబాట నొసంగెద రాంధ్రభారతీ॥

ఉ॥ నూతనవస్తు సంతతుల నూనములౌచును రాజభాషలం
దేతఱి నుద్భవిల్లెనను నెన్నిక కారముల్ గ్రహించున
ట్లై తగుమాటవాడుకలయందు గనంబడదేని వాని న
వ్యైతరులందుఁ గైకొనెద రార్యులు మెచ్చఁగ నాంధ్రభారతీ॥

సంపెంగ

ద్వితీయ పుష్పము.

శ్రీ శంకరాచార్యకృతి జీవన్ముక్తానందలహరి (తెలుఁగు)

తరుణీమణుల నలంకృత
వరవేషాన్వితల పురుషవరులఁ గనుచు మేల్
పురి మెలఁగునేని మోహము
పొరయునె గురుశిక్షు మానిముఖ్యుం డాత్మన్॥ 1

॥ వనమున మంచిచెట్లఁ గరువంపుచివుళ్ళను బండ్లభారమై
నను గడులొంగుకొమ్మల ఘనంబగు నీడఁ దనర్చు వానిఁ జొ
క్కునొదవఁ గూయు పక్షులవకుంఠితలీలలఁ గాంచుచుండియున్
ఁదుని మోహమున్ మునియఖండసిద్ధిన్ గురుశిక్ష నొందుటన్॥

॥ ప్రాసాదంబున సౌధరాజిని మహీధ్రంబందుఁ గూలంబునన్
సామోద సరిత్ప్రదేశమున నల్పంబౌ కుటీరంబునన్
ంపత్తిసిద్ధాంత మూని జనరక్తిన్ వర్తిలున్ గాని ప్రే
సన్ మోహితుఁ డౌనె మౌని గురుశిక్షాధీనసంపన్నుఁడై॥

గీ॥ బాల్యదశ నాఁటి పాటసంబరముతోఁడఁ
దరుణభావంపు యువజనాదరముతోఁడఁ

బలుగతుల చింతలఁబలొంగు వయసుపోడఁ
గనఁడు మోహంబు గురుశిష్టుఁ గనినమాని॥ 4

కం॥ విదుషుల విద్యాసక్తుల
పదలంకృతికావ్య సుప్రశస్తకవుల కో
విద తార్కికసద్గోష్ఠులఁ
బొదలుచు గురుశిష్టమాని మోహము గనునే॥ 5

కం॥ ధ్యానము సప్యరలుఁ బ్రక
చానూన సుగంధ సుమదళార్చనమును ని
త్యానంద దేవసతి యం
దేని మునివిమోహము గనెన గురుశిష్టుఁడా॥ 6

కం॥ హరి హర రవి గజముఖ కాం
కరీరుచిర స్నానమహరన కాల జనిత భ
క్తి రసానందానుభవ్యుఁ
బొరయుఁగలఁడె మోహము మానును గురుశిష్టుఁ॥ 7

మ॥ ఘనగంగానదియందుఁ గాపుబున సత్కానాదులందుష్ణమం
దనిలంబుఁ జలి మంచు వానలను స్నానాదుల్సేసి దీర్ఘకాం
చను గప్పూరజలంబులట్టులు దలంచుఁ దృప్తిన మ్మైత్రిఁ
మునియాత్మన్ గురుశిష్టు భాసిలుట సమ్మోహంబు పాటించునే॥

గీ॥ వివిధకార్యముల్ జాగ్రతిఁ వ్యవహరించి
విషయ భజన స్వప్నావస్థ వెలయఁజెంది
సుఖము సతతంబును సుషుప్తి జూఱఁగొనుచు
గనఁడు మోహంబు గురుశిష్టుఁ గనినమాని॥ 9

౯॥ ఒకచో దిగంబరుఁడు వే
ఱొకచో దివ్యాంబరధరుఁ డొకచో గజచ
ర్మకలాపుఁడు నిన్నంగుం
డొకచో మునిమోహమూనఁదురుగురుశిక్షన్॥ 10

౧౦॥ సాత్వికుఁడు రాజసుఁడు తామసగుణుఁడౌచు
వృత్తిరహితుండు సంసారి వేదవేది
యగుచు నొక్కొక్క సమయమం దతిశయిల్లు
గనఁడు మోహంబు గురుశిక్షఁ గల్గుమాని॥ 11

౧౧॥ ఒకతఱిమౌనముఁ మఱియునొక్కతఱిన్ వరవాగ్వివాదమొ
క్కొకతఱిహాసభాసురత యొక్కతఱిన్ గడుసంతసంబు వే
ఱొకతఱివాగ్విరామము మఱొక్కతఱిన్ జగతీవిలోకనో
త్సుకతను మాని మోహపతితుండగునే గురుశిక్షభాసిలన్॥

౧౨॥ విమల విశదప్రసిద్ధషట్కమల దివ్య
శక్తిఁ సరోజముల బూజసలుపు తనకుఁ
దానె యర్చించుకొనునట్లు తలఁచు వాత్మఁ
గనఁడు మోహంబు గురుశిక్షఁ గలుగుమాని॥ 13

౧౩॥ శివగౌరీ భక్తులవై
ష్ణవావళిన్ సూర్య విఘ్ననాథార్చనభ
క్తవరులగోష్ఠి మెలఁగి మో
హవశుఁడగునె మానిసిక్కమగు గురుశిక్షన్॥ 14

౧౪॥ సాకార నిరాకారము
లేకము శైవస్వరూప మిది గుణభేదా

నేకములనికని మోహా
వ్యాకులతఁ గను[illegible] మహానవర గురుశేఖరా ॥ 1

శా॥ ద్వైతంబంచు సమస్తముఁ గని మహావాక్యార్థ
మధ్యస్థమై
చేతోవృత్తి దురంతసంశయగణచ్ఛేదంబు గావించు న
ద్వైతంబై శివతత్త్వ మెల్లెడలనిత్యంబౌట భావించి వి
ఖ్యాతంబౌ గురుశిక్ష వెల్గు మని దుర్వ్యామోహమ్ముఁ
జెంపునే॥ 1

కం॥ అనుదినము సహజసుఖమై
తనరు గురుకృపామృతోన్నత స్నానజహ
ర్షనిమగ్నపరమ శివ పద
మునె మనస్త్రాణస్థ [illegible] ముమును తలంపుఁదగలా॥ 1

కం॥ యుక్తాదుల త్రిగుణేశుఁ [illegible]
శక్తిఁ ద [illegible] దిక [illegible] జీవ
న్ముక్తా [illegible]
ప్రాక్త [illegible] సూత్ర [illegible] థభాషఁ దెలిపితివా॥ 1



శ్రీ రామాయనమః

సంపెంగ

తృతీయ పుష్పము.

ఛత్రపురము - గాలివాన (క్రీ. శ 1909)

కం॥ శ్రీరామ భక్తవత్సల
గారవమున మమ్ముఁ బ్రోవఁగదె మ్రొక్కెద సత్
త్కారుణ్యారాశి శ్రీశ్రీ
తారకమంత్రము [illegible] రమ్మా! ॥

కం॥ దెసలెల్ల జల్లమయ్యెను
మసుసుగాసియె [illegible] జూచ్చెన్
వినరేడి సుడిగాలి కటా
పసిపాపల మమ్ము బ్రోవవె శ్రీరామా! ॥

ఉ॥ అల్లదె గాలివానయని యచ్చటి తద్జ్ఞులు పల్కువేళ నా
యుల్లమునందు సందియమునొందుచుచుంటిని గాని పిక్కటై
జల్లులు గాలియుం గలిసె సందడిగాఁ బలుకప్పు పెంకులన్
జెల్లుగ రాల్చుచుం బ్రిబటు వేళ నిజంబనికొంటి నక్కటా! ॥

సీ॥ తళతళ మెఱపులు దట్టమై విలసిల్లె
నిదియేమి చిత్రమో యెఱుఁగరాదుః

ఛత్రిపురము.

వెళవెళ నురువులు వెల్లుగాఁ జెలరేఁగ
నిదియేమి మాయయో యెఱుఁగరాదు;
జివ్వుజివ్వున గాలి రేఁచి వీవఁ గడంగ
నిదియేమి హేతువో యెఱుఁగరాదు;
గుభగుభ వర్షంబు గుమ్మరింపఁ దొడంగ
నిదియేమి ఘోరమో యెఱుఁగరాదు;

గీ॥ ధైర్య మొక్కింతయును లేదు తాల్మి రాదు
గుబులు జనియించె నీదెసఁ గూర్మి మించె
భక్తరక్షణ సర్వేశ పాపనాశ
రక్షకుఁడ వీవు శ్రీనివాస ప్రభు॥

సీ॥ ఒకమాఱు సుడిగాలి యుగ్రత వీచుచోఁ
బొరుకులు చిమపులై వ్రీలఁజొచ్చె;
నొకమాఱు చలిగాలి యుడుగక వీచుచో
భ [illegible] జొచ్చె;
నొకమాఱు వడిగాలి యుయ్యాల లూఁపుచో
గోడలు నేలపైఁ గూలఁజొచ్చె;
నొకమాఱు పెనుగాలి హుమ్మని వీచుచోఁ
బెళపెళఁ జెట్లెల్ల విఱుగఁ జొచ్చె;

గీ॥ వాన సోనలు విసరుట వసుధయెల్లఁ
దడిసి బురదయై పాదము ల్తడియు నీరు
గలిగి మోఁకాటి మున్కలై కడలి పొంగి
వచ్చునో యను భీతి తీవ్రమున హెచ్చె॥

కం॥ ఒక జామునుండి మామీద
తికమక నొందించుచున్నది కటా! కరుణా
ధికుఁడవు కాపాడఁగదే
సుకటాక్షామృత మొసంగి సుగ్రీవనుతా! ॥ 6

ఉ॥ తగ్గుచునుంటతోఁచె నొకదారిని గాలియువాన ఘోరవ్రజ
లగ్గున లేచి పిల్లలనుదెచ్చి తటాలునఁగట్టి యిండ్లలో
నిగ్గుదుమంచు నిల్పిరవనిం బశుసంతతి గొంతిఁ బ్రోచి తా
మగ్గలికం ధనాదికముఁ బట్టుల కావఁదలంచి రాత్మలన్॥ 7

కం॥ పరువు లిడుచునుండిరి నలు
తెరవులఁ బ్రజ లక్కటకట దిగులయ్యెడు నో
పరమ పురుష ! వడివడిగాఁ
బఱతెంచుట తోఁచె గలివాన నిజముగన్॥ 8

కం॥ చుట్టుకొనియె గాడ్పులు నలు
తట్టుల వర్షంబు గురిసె దారుణభంగిన్
గట్టా! పసిపాపల నిం
కెట్టులు కాపాడఁగలమొ యెఱిఁగింపఁగదే!॥ 9

శా॥ నీనామస్మరణంబె రక్షయనుచు న్నిక్కంబుగా నెంచితిన్
ధ్యానాధీనుఁడ నీవు నమ్మితిజుమీ ధైర్యంబు లేదయ్యో దే
వా! నిక్కంబుగ నొక్కమొక్కెడెద రావా కావవా దిక్కునీ
వే నాతప్పిదముల్ క్షమింపఁగదవే వీక్షించి రక్షింపవే॥ 10

కం॥ ఎక్కడి యీ ఛత్రపురం
బెక్కడి చిత్తూరు మమ్ము నేరీతిగ నీ

వికృడికిఁ దోడి తెచ్చితి
వక్కటమేట నా ప్రశ్రయము వరయుటకె విధీ! ॥ 1

చ॥ కలఁగజనించె నెపమ్మునికిఁ గాల్నిలుపం బడపుట్టుమండెనే
నిలుచుట కెట్టులో సుగుణ నీరధి ఘుమ్మని వీచు గాలికిన్
దలతిరుగం దోడంగె వరదాయక జిల్లను వానసోనలం
దెలివియుఁ దప్పెమండె నెక ధీనిధి యీపని వానిఁ బ్రోవవే॥ 1

కం॥ ఇపు డారు గంట లయినవి
యెపు డేమొయి మఱచియుండి నెట్లు మనిపితో
నిపుణుఁడ వన్నిట బాలుని
గృపఁ జూమటు యుదఁగ నీదు కీర్తి నిలుపుటే? ॥ 1

కం॥ రామ రఘురామ జగదభి
రామ పరంధామ ఘోరరాక్షసఘసనం:
నామ జయ రామ సీతా
రామా ప్రాణ ప్రిద లోకరక్షణకామా॥ 1

సీ॥ శరణాగతత్రాణ బిరుదు సదాటచే
దొడ్డగాబ్బులఁ బాఅ దోలినావు;
ఆర్తరక్షణపరాయణుఁడ వీవౌటచే
నీరధి రాకుండ నిలిపినావు;
దాసుఁ కాపాడు దైవ మీవౌటచే
వానసోనల నిల్పి వైచినావు;
భయనాశన మొనర్పు పని నీదెయౌటచే
చెంటి మేఘచయంబు చెండినావు;

గీ॥ నిన్ను విశ్వసించి నేరము నిగమసేవ్య
చిన్నమబ్బులు జడివానఁ జిమ్మివైచి
మదికి స్థైర్యంబు నొసఁగల్పు సదమలాత్మ
సద్గుణస్తోమ శ్రీరామ సార్వభౌమ॥ 15

సీ॥ దెసలెల్లఁ దెలివొందె భానుఁ డుదయాద్రిం దోఁచెఁ బెం
జీకటుల్
నిషఁబాఱెందగునిండ్లకై ప్రజలు వేవేసేగుచున్నారు మా
దసివాంద్రం గరుణించి గాచితివి మాపైఁ బ్రేమఁ జూపించినా
వుసగే ఘోరకలిఁ జోఁప్రహయ్య శరణంబుస్వైజెదంధ త్రిలోక

సీ॥ చెరువులై యుండ్లెల్ల బురదతోఁ బెనుకాఁతి
యొక్కప్రతిభరితమై యొప్పుచుండెఁ
చెరువులై దొడ్డు చిందఱవందఱగఁ దోఁపఁ
జెక్కుచీరకరుగుచేరియుండె
నదములై వాడ్లెల్ల నవయూపు తెలవీధి
పూరింపఁ జోపిగోఁ గూరికుండె
నడవులై పొదలు నడుమఁ బెట్టిక చెట్లు
విరిగికూలుట దారి వెడలకుండె
గీ॥ మేడలు కవాటములుఁ గూలి మింటనుండె
పెంకులెగిరిన యిండ్ల వడంకుచుండె
గోడలును బూరికొంపలు గూలియుండె
నహహ భీభత్సముగ గ్రామ మలరియుండె॥

క॥ ఒకవానజల్లుఁ గురిసి యొం
డొకజల్లున గాలి కలియునో యను భీతిన్
వికలాత్ములగుచు జను లూ
[illegible]

సీ॥ గట్టికవాటములు గాలివానకు వీడి
పెళ్ళు పెళ్ళునఁ గొట్ట బెగడువారు
కాలువ లాల పశ్వాది జంతుచయంబు
నడచుచోఁ బెకలించి పెడలువారు;
జెను చెట్లు పడియుండ్లు పెళపెళ విరుగుచోఁ
గనిపీడఁ బరుగెత్తఁ గడఁగువారు;
వసుములపై గోడ లెడలేక పడుచుండఁ
దప్పించుకొని వేగఁ దరలువారు

గీ॥ గాలియును వాన లేదంచుఁ గాంచువారు;
జీవములు నిల్చె ననుచును జెప్పువారు;
బ్రతికితిమి భీతి లేదంచుఁ బలుకువారు;
నయిరి వీధులఁ బ్రజలు దేవాధిదేవ!॥ 19

మ॥ తరువుల్గాలెనుదోఁట లెల్లమడిసెం దంతీతతి స్తంభముల్
బురదన్గూలెను ధూమయానములు రేపున్మాపు రావయ్యెనే
తెర్వం జక్కఁగ లేదు వార్త తెలియన్ది క్కేదియో యాకలె
క్తురు బిల్డింగు నొకింత జంకెనని లెక్కల్జెప్పు వారైరిలన్॥ 20

చ॥ చిలుక సముద్రమే ప్రజలఁ జెందెనటంచును జెప్పువారు ని
ప్పులు బడి రంభలోని పశువుల్జెడెనంచును బల్కువారు నా

వలువులనిఁ గెంజుమీఁదయుచు వానమునను వ్యాపించువారు పే
దల కీఁకఁ బండిలే దనుచు దైన్యమునొందెడివారు భూప్రజల్!

క॥ ఛత్రిపురములో నిండ్లకు
ఛత్రము లెల్లెగిరెఁ గప్పు చటచట నెకయల్
మాత్రము చెదర దదిభవ
చ్చిత్రం బనికంటిమయ్య చిన్మయమూర్తీ!॥ 22


క॥ రంభ మొదలుగా నిట్లు వి
జృంభించిన గాలివానచేఁ జెట్లుఁ బ్రజల్
కుంభిని నిచ్ఛాపురివల
కుం భీతి వడంకె ననిరి కోవిదులెల్లన్॥ 23

క॥ బట్టలు లేవనువారును
బట్టెడుకూడిడు మటంచుఁ బలవించెడు వా
రెట్టులు బ్రతుకుదు మను వా
రట్టిట్టన లేక యార్తి నందిరి బీదల్ 24

క॥ కొందఱుజాలి గలిగి మఱి
కొందఱు ధర్మమని యెంచి కొందఱు విధిగా
నందంద బీదసాదల
యందలిదయ ధర్మదాతలైరి నిజముగన్॥ 25

చ॥ తడిసెనుగడ్డఁగట్టునని ధాన్యపుఁబంటను మంటినీరు ప్రా
గడిగెడువారలు న్వడియఁ గట్టెడువారలు గాలి పోఁగా
నిడియెడువారలు న్మఱియు నెక్కువనాసట నెండఁబెట్టినం
జెడునని తోఁచుటం బసుల చెంగటఁ బెట్టెడివారు గ్రామప్రజల్

గీ॥ పెద్దవాండ్రు మమ్ముఁ జెడ దవ్వుగా నుండి
రనుచు దిగులు చెందు నట్టివేళ
మాతృసదృశులౌచు మమ్మాదరించిన
వారిమేలు తలఁపవలయు నీశ!! ॥



సంపెంగ

చతుర్థపుష్పము.

చంద్రగ్రహణము.

సీ॥ పూర్ణచంద్రుఁ డొకింత మొలికివాఱెడివేళ
భూమండలాకృతిఁ బోల్పనయ్యె;
సొకవంతు శశి కాంతులకునల్పుఁ గాను వేళ
గైరికాధాతు శృంగార మయ్యె;
నగపాలు సోముండు సన్నమయ్యెడు వేళ
నగరాజుపోల్కి విన్నాణమయ్యె;
ముప్పాళ్ళమృతరాశి యొప్పుఁ గప్పెడివేళ
సెలయేటిచాయ నిశ్చితమ యయ్యె;

గీ॥ నిండుబింబంబుపై భూమి నీడ పోవఁ
గందువాఱిన రవిబింబ మింపుఁ డయ్యె
సంతకంతకు నీలిమం బతిశయిల్ల
నాకసముఁజూడఁ గానె రజనీకరుండు॥

గీ॥ ఏదియేది బింబమేది • యేది యదృశ్య
మయ్యెఁ గుఱింక లేదహో యఁటంచు

సూక్ష్మదృష్టితోడ ♦ శోధించి శోధించి
చూచుచున్న దేశ ♦ జోద్యమయ్యె 2

కం॥ ఇదికా! గ్రహాణు, బింబ నె
మ్మదిం దెలియుచుట్టుడైయు ♦ మరె నిక్కముగా
నది చంద్రబింబ మెహా యొ
య్యెది శుభ్రశోభితంబొ ♦ యెఱుకపడమిచేన్। 3

మ॥ అకటా! రాత్రిం బ్రగ్భావిశశిని భ♦ క్తౌఘుంబు పూజింపనో
ర్వక కేతుగ్రహమెట్లు వచ్చెం బగమా ♦ ఆన్మ్రింగఁగాఁ జొచ్చెనం
చకలంకస్థితి విప్రకోట్లు మనసి ♦ ద్వ్యర్థంబు దివ్యౌషధీ
నికరార్థంబు కృతాంజలి సహాయులు ♦ ఛిన్నార్తులై రత్తఱిన్। 4

ఉ॥ సన్నుతి కెక్కు భూమిపతి ♦ జాడనెఱుకుమ్మరు వేళ సోమునై
నున్నతిఁ గప్పువారు వసు ♦ సూక్తినెఱింగినవారు వల్కుచో
నెన్నడు లేనివింత యిది ♦ యెట్లు ఘటించె జనుల్గనుంగొనన్
బున్నమ నాఁటిచంద్రుఁడె ♦ పొల్పెసమస్తతిథుల్గడించుచున్॥ 5

గీ॥ పూర్వదిక్పాత్రికయందు ♦ పూర్వమైన
యినకిరణావర్ణ వివిధ లే ♦ ఖినుల తోడ
నంబరపటంబునందుఁ జి ♦ త్రింబు లమర
సమయ మనుశిల్పకారుండు ♦ సంతరించె॥ 6

క॥ అప్పుడు రవి తేజముతో
నుప్పతిలెనోసముఁ గాంచ ♦ నుండిరి ద్విజు లా
చొప్పెఱిఁగి నట్లు సంజయు
నొప్పుమిగిలె, గొంత పడికె ♦ నుర్విస్థలిపై 7

సీ॥ రజనీకాధిపతి శిరో ♦ రత్నంబు గావున
నమిత తేజ స్ఫూర్తి ♦ నమరఁ గల్గి
తుహినాద్రిజాభక్తి ♦ సహితుండు గావునఁ
జల్లనిచూడ్కి ప్రభా ♦ సిల్లఁ గల్గి
యమృతస్వరూపది ♦ ప్రసన్నంబు గావున
సకలజీవులఁ బ్రోవ ♦ శక్తి గల్గి
యరవిందమందిరా ♦ వరజుండు గావున
సిరులీను వెన్నెల ♦ ల్బరపఁగల్గి

గీ॥ రాజనఁగ సర్వలోక సం ♦ రక్షణేచ్ఛఁ
గల్గి దోశ్శక్తి దిక్కులు ♦ వెల్గఁ జేసె
కొల్వుఁడీ భూప్రజల్నిందు ♦ కోర్కెలలరఁ
బ్రథితపథమున సంపూర్ణ ♦ విధి నెసంగి॥ 8

ఆ॥ వె॥ దివ్యమైనకాంతిఁ ♦ దేజరిల్లుచు మింటఁ
బొడము నోషధీశు ♦ పొలుపుఁ గాంచి
యుర్విసురలు భోజ ♦ నోత్సవం బొనరించి
రెలమినొంది వెన్నె ♦ లలు సెలంగ॥

సంపెంగ

పంచమపుష్పము.

గౌతమీనది.

కం॥ శ్రీరాణ్మహేంద్రి పురమున
గౌరవపుష్కరపుం దిధుల ◆ ఘనగౌతమి శృం
గారాస్పదమై కనుగొను
వారిముదము పెనిచెలోక ◆ వంద్యమహాత్మా!

సీ॥ గోదావరీనదిం ◆ గోటిలింగాలరే
విదిమహాస్థలమంచు ◆ నెన్నినారు
రాచబాటలు తీర్చి ◆ రమణీయముగం బెద్ద
పాకలవసతు లే ◆ ర్పఱచినారు
కూరగాయలు పండు ◆ కొనువస్తువుల నెల్ల
విరివిగా సంగళ్ళం ◆ బెట్టినారు
కనువిందొనంగు పండ్ల దినుసు లొక్కొకచోట
నేర్పాటుగా నమ్మ ◆ నెంచినారు

గీ॥ పాత్రిసామగ్రి మెండుగాం ◆ బఱచినారు
వివిధదేశపు సరకులం ◆ బెట్టినారు

బొమ్మలను లక్క పిడతల • నమ్మునారు
జనము లందు రాగముగను • బుష్కరపు వేళ! 2

...త్తు పల్లపు నేల • నెక్క నీని వారిఁ
జేసేత సాయంబు • చేయువారు
కాలూకు రకొను వారిఁ • గని యమాంతకోలాత్రై
యడుసులోఁ బెకలించి • వెడలువారు
...రవడిసీటిలోఁ • నొరగఁ బోయెడివారి
నొడ్డుపై కీడ్చి తో • డొసఁగువారు
దేవస్థలములలోఁ • దెలిపి చూపుచు లోని
కంపించి రప్పించు • శక్తివారు

గీ॥ నగుచు నుపయోగ వేషంబు • లనువుమీఱఁ
జెంగుచెంగున దాటుచుఁ • జిత్రగతులఁ
బ్రజలరక్షించు నొకపట్టు • పట్టినారు
స్కౌటు లను బాలభటులు సో • త్సాహలీల!! 3

...స్నానాల వేళఁ గా • ల్జారి కేగడనే...
నిసుక గంపలను జా • రించువారు
నులుకాటమగు నీట • నోలాడు ... గోవఁ
దెప్పల నడపుచుం దిరుగువారు
ప్రజలయొత్తిడికి నే • ర్పరచి బాట్లను వేఱు
బాట నిచ్చుచు నొత్తి • పలుకువారు
...ముఖమేనియు నేల • నెలవీని వెనుబాట
నిలువనీయుచు యాజ్ఞ • నెఱపువారు

గీ॥ నగుచు వారక్షకభటులు • నక్షత్ర సమితి
గౌరవప్రాద్యోగు నధికార • గరిమతోడఁ
బౌజాసౌఖ్యంబులకుఁ బాటుఁ • బడెను వేడ్క
రాజసంరక్షణముతోఁ బు • రంబు చెలఁగ॥ 4

సీ॥ పసపుఁ గుంకుమము మే • ల్పళ్లెరంబులు నిండఁ
బట్టించికొని పంచి • పెట్టువారు
గంగాభవానికిఁ • గౌరికిఁ బూజించి
మగాసి, వాయన మిచ్చి • మొక్కువారు
స్నానంబులకు మహా • సంకల్పములు చెప్పు
వారికి దక్షిణ • లిచ్చువారు
కాశ్మీర చేలము • లట్టి పిల్లలతోడ
దేవాలయమును జూడఁ • బోవువారు

గీ॥ భటులు మును వెన్కఁ దగులీలఁ • బాటఁజూడ
గౌరవోద్యోగమున భర్త చేరి నడువ
చిఱునగవు వెన్కకు తోడఁ జెలిమి సేయ
రమణు లోక కొండ అచ్చోటఁ బ్రమద మిడిరి॥ 5

కం॥ ప్రార్థించి పితృగణము పర
మార్థంబుల భక్తియుక్తు • లై తఱి యగుటన్
దీర్ఘవిధుల నెఱవేర్చిరి
సార్థకమగు జన్మమనుచు • సకలజనములున్॥ 6

సీ॥ అయిదు మొదలు ల్పది • యగువేళ నాటకం
ర బులు బయస్కోపులు • ముదముకూర్ప

నాకలియును దప్పి • యలజడి లేకుండ
చలివేంద్రదలును సత్ర • ములఁ దలిర్ప
సామాన్యజనుల హె • చ్చరికకై తిరుగుడు
రాటంబు లోకకొన్న • నీటుచూడ
వంగడిఁ బెనుబాట • నమ్ము మేల్సరకులు
కనుఁగవ మిరుమిట్లు • గాఁ జెలంగ

గీ॥ నేల యీనినగతి ప్రజలెన్నగను వేళఁ
తురగముల నెక్కు నధికార్లు త్రోవచేయఁ
దరుముకొనివచ్చు తరగల కరణిఁదోఁచుఁ
గాల్కొలఁది దూసికొనిరి నల్గడల వారు॥

సీ॥ పొలుపుగా స్పెషలు డి • ప్యూటీ కలెక్టరా
ఫీసునకొక పాక • వేసినారు
గది కర్థరూప్యంబు • గా దినంబున కద్దె
నిర్మించుఁ బ్రజ నిల్వ • నిచ్చినారు
పోలీసుస్టేషను • పొంత "పోస్టాఫీసు"
నుపయోగకరముగాఁ • నునిచినారు
ఒకపట్టణపు బ్రాంచి • యుండెనిచ్చటనంచుఁ
బ్రజలెన్నికొన సిద్ధ • పఱచినారు

గీ॥ ప్రజకుపన్యాసభవన మే • ర్పఱచినారు
పంపుతో జలయంత్రము • లున్నినారు
మధ్యరంగస్థలంబున • మార్చినారు
రక్షణవిధానగరిమ • సర్కారువారు॥

గీ॥ సింహారాశి బృహస్పతి చేరు వేళ
జరుగు పదిరెండు తిథులు పుష్కరములందు
ఘనమయిన గౌతమీనది గౌరవంబు
పొగడఁ దరమానె విధికైన నిగమవేద్య॥



శ్రీ వాగ్దేవ్యై నమః

సంపెంగ

షష్ఠమ పుష్పము

వస్తు ప్రదర్శనము

కం॥ శ్రీ వెలయ నిఖిలజనుల[illegible]
గావుము దీర్ఘాయువొసఁగి కల్యా[illegible]
దేవా దేహారోగ్యం
బీవ నతులొనర్తు లోకపాలుఁ[illegible]

గీ॥ పదియుతొమ్మిది పదియుతొమ్మిది [illegible]
రిరువదారు సాయమునాఁట గనయు వేళ
వివిధదేశాంగన లొనర్చు వింత పనుల
గాదవె వస్తుప్రదర్శనం బుదితలీల ॥

కం॥ శ్రీ రమ్యవస్తుదర్శన
గౌరవమున నరుగు వేళఁ గనుపించెను మో
టారులు గుఱ్ఱపుఁబండ్లును
వారికి నిరుపక్కలందు దాఁగచు వరుసన్ ॥

సీ॥ వెయ్యార్లు వచ్చించు బియ్యాల వెమ్ముల్
పరీక్షలకు నాస్థానమై వెలయు నెద్ది

ధర యూనివర్సిటీ వరపరీక్షక రచ-
నాలోచనల ముఖ్యశాలయెద్ది
పట్టపరీక్షలఁ గట్టి గెల్చువారి
కంగిలాసంగు మేల్ రంగమెద్ది!
ఇల పరీక్షలోనర్చు గెలుపోటములఁ దెల్ప
గలపత్రికలమర్చు నిలయమెద్ది
గీ॥ కలశ మహాలుప్రక్కఁ గనుంచి వెలయునెద్ది
మురువు జూపెడి సౌధమై పరగునెద్ది
నిండు సభఁ జేయుటకు నొప్పునుండు నెద్ది
యదియె సెనెటు హాలనఁగంటి ముదము మీఱ ॥ 4

కం॥ టిక్కెట్టిచ్చిరి నాలుగింటికొక చీటిందీసి వేనేగుచో ।
లెక్కన్నించిన విద్యనేర్చిన సతుల్లీలావతుల్ సావడిన్
పక్కన్నిండిరి మైసురాయన శ్రీగవర్నర్ సతిన్ గూడి మొ
క్లైక్కన్ బంగరు వన్నెపీఠములు రెండేర్పాటు గాభాసిలెన్
కం॥ కుడివైపు గద్దెఁ దత్సతి
మెడన్ దనరురత్నమాల మెరయవసించెన్
కడమదెస గవర్నర్ సతి
విడిసె విసులకొమ్మ లెడిరి వేడ్కఁ గరములన్ ॥ 6
చం॥ నగవు జనింప లేచి సతినాల్గు దెసల్ పరికించిచూచుచున్
తగిన తెలుంగునన్ మెరయు దాల్మిగవర్నరు రాజ్యలక్ష్మి మేల్
సొగసగు నీర్గులాబినను సొంపిరుఁ జెక్కులఁ జెంగలించ నీ
టుగ మొగమెత్తి తేనియ చిట్టుల్ తెలుఁగొప్పఁగఁ బల్కెనత్తఱిన్

తే. గీ॥ సాజమునకు విరుద్ధంపుఁజాయ లేదు
ఎక్కువయుఁ దక్కువను మాటకెడము లేదు
వన్నె భేదించుకయుఁ గన్పట్టఁబోదుఁ
తావిపొట్లకెట్లబ్బెనో తలఁపరాదు॥ 19

క॥ ఇది మారుతముత్తమ్మాళ్
ముదమున హెడ్‌మిస్ట్రెసీమె పురుకోటకు నీ
యదనున నిచ్చోటున కి
య్యది యంపించెనని చెప్ప నద్భుతమయ్యెన్॥ 20

గీ॥ తను తెలివికిఁదగినరీతి నమరువస్తు
తతులనంపిరి శృంగారవతులుఁ గొన్ని
వనితనము మెచ్చుకొనునట్లు దనరుచుండె
వివిధమగు దేశములనుండి వేనవేలు॥

క॥ అంపించిరా మిషనరీ
లింపుఁగొలుపఁజేయు పనులనెన్నికమీఱన్
సొంపొదవుఁ బూలమాలల
పెంపుఁదెలు పరాకమదికిఁ బ్రియమొనరింపన్॥ 22

క॥ కాలెంగోడు మహారా
ణీలంపిరికొన్ని వర్ణనీయపుఁబనులన్
మేలగుసాపడిమధ్య మ
హాలక్ష్మీకరములగుచు నబ్జములొప్పెన్॥ 23

ఉ॥ విచ్చినపూవు రేకొకటి వీలుటరాలుటయున్ ముగుడ్పులే
దచ్చపుఁదెల్లతామరహాయల్ దలఁపించుచుమధ్యకర్ణికా

బచ్చనికాంతివోఁజూడఁ బ్రక్కలఁగేసరముల్ దలిర్చబెన్
మచ్చటఁగూర్చునాళమున నమ్ముండ్లు నొకించుక గ్రాలభాసిలెన్॥

గీ॥ చెనెఁబరస్పర సాహాయ్య సంఘమొకటి
వైద్యశాలయునుండెఁ దద్వస్తువులను
జక్కఁగాఁజెప్పె నరహరి సంగ్రహించి
వినుచు బ్రహ్మేశ్వరియునేరు వేడ్కఁజూడ॥ 25

గీ॥ చెలఁగి దక్షిణహైందవ స్త్రీజనంబు
సింహళద్వీపమునసుండు స్త్రీజనంబుఁ
గలిసివస్త్రప్రదర్శనక్రమము నెరపు
టిదియె మొదలంచువచియించి రెల్లవారు॥ 26

గీ॥ పలుఁ తెఱఁగులఁ గోలాటం
బులువై చిరిబాలికల్ గుమాల్ గుమ్మలై వా
రుఁజూచియెనిమిదింటికి
నిలుఁ జేరితి మఖిలజగదధీశ్వర వేడ్కన్॥ 27

సంపెంగ

సప్తమపుష్పము

అ. ఇ. బా. మిషన్ ఆసుపత్రి.

సీ॥ శ్రీమిాఆ విక్టోరి • యా మహారాజ్ఞి స్త్రీ
వైద్యాలయంబు • సుఫసిల్పె
నమెరికావారి వై • ద్యాలయంబిదిపరీ
క్షలం జేయుస్త్రీలు ద • క్షతవహింతు
రోగార్తులగువారు • రోజురోజును వచ్చి
మందులందుచు నిండ్ల • మసలుచుందు
రొకడాక్ట్రొసటుజనా • ళికిం బరీక్షలొనర్చి
తగు నౌషధముల గ్రొ • త్తగ నొసంగు

వెంటనే దాని విలువ • రప్పించుచుండు
నాది బుధవారముల వైద్య • మచటలేదు
వ్యాధిహెచ్చైనజనులవే • ర్పఱిచి చూచి
పెద్ద వైద్యాలయమున ని • ల్పింపం బంపు॥

ఆ॥ ఏతెగవ్యాధులో కనుంగొని
యాతరగతి గదుల నిల్వ • నంపుచువారికి

రాతిరి పవలును నరయుచుఁ
ప్రాతురు సెల పడుచు రోగములు వాయు తెఱఁగ౯ । 2

క॥ శ్రీ "కుగ్ల" రాదిగాఁగ న
నేకులు క్రైస్తవులు మందు • లిడుచుందురు సు
శ్లోకము గు వార్యసత్ప్రీతి
భాకారణమని తలంపు • డఖిల జనములు౯ ॥ 3

సీ॥ ఎడలేని బాట సం • దడిమీఱి రేవగ
లును మందులను గొను • జనులతోడ
వ్యాధి పరీక్షింప • వలెనంచు నియమింపఁ
బడి నిల్వఁబడు మాన • వతులతోడ
నాఫీసు పేమంట్లు • కని మందుఁ గొనిపోవ
వచ్చిన యజమాని • బంట్లతోడ
తమవారిఁ గాంచు సందడి • నిర్ణయపు వేళఁ
జను దెంచి నిను బంధు • సమితితోడ
భాగ్యవంతుల మోటారు • బండ్లతోడఁ
గొలఁది గుఱ్ఱపుబండ్ల సం • కులము తోడఁ
గాల్నడక వచ్చు మందు నా • గరులతోడ
వాసికెనుచుండ నట బెద్ద • వైద్యశాల॥ 4

కం॥ ఎక్కువ కష్టపుఁగాలపు
చక్కఁబడును మానిపోని • సమకూరదు పెం
పెక్కిన శోధక మస్తలం
దిక్కు లెఱుఁగ జనము లేగు • దెంతురి సతతము౯ ॥ 5

సీ॥ అయిదు గంటలకు శ • య్యాగారముల వీడి
ముఖమార్జనాదు లి • మ్ముగ నొనర్చి
తగిన వస్త్రముల గొ • త్తగఁ దాల్చి రేల్పొచు
పసివార లిచ్చిన • పటము లరసి
వ్యాధిలక్షణముల • ప్పటములపై వ్రాసి
ప్రొద్దటిమందు లి • మ్ముగ నొసంగి
పగటి వంతునవచ్చు • పనివాండ్రి తమ విధుల్
నెరవేర్చి యాహార • నియతిఁ దీర్చి

గృహముఁ దుడిచి సమ్మార్జన • క్రియ నొనర్చి
పరికరంబుల పరిశుభ్ర • పరచుచుండ్రి
విధి విధానంపు టుపచార • విధులు గూర్తు
రయ్యయాధికారిణుల శిక్ష • ననుసరించి

కం॥ సమదృష్టియు ధీగరిమయు
విమర్శనము సత్క్రియాపరి • ణత గమురక్
క్రమమొప్ప నొక్కడాక్టరు
సమస్తరోగులను జూచెఁ • జనుదెంచు వడిన్॥

సీ॥ కానుపుగదులక • క్కడివిగనే తెంచి
బాలెంతలను క్షేమ • వార్తలడిగి
నాడి పరీక్షించి • నాలుక పరీక్షించి
కంఠస్వరము జక్కఁ • గా గ్రహించి
సూతికా వ్యాధి నెం • చు విమర్శన మొనర్చి
గుణదోషముల మేల్మి • గుర్తు లరసి

కష్టపుఁగాన్పు నె • గ్గఁగ శస్త్ర మొనరించు
పురిటాలి పనుల నే • ర్పున నొనర్చి
వ్రాసియుంచిన దినచర్య • పటముఁజూచి
నేఁడు నడిపించు మందుల • నిర్ణయించి
పురిటిపాపల కుపచార • ముల విధించి
దినము దినమట్టురోగులఁ • గనుచునుండు॥

కం॥ తమపనులఁ దీర్చికొని య
ప్రమత్తతన్ మెలఁగుచుందురి • పనివారలులో
పము లోదవు తఱిని జక్కని
విమర్శనము కమ్మదలయు • వెలయుచునుండున్॥

సీ॥ కొంత కాలము నిల్చి • కొలువు చేసినఁగాని
యధికారధర్మంబు • నందఁబోరు
నిర్ణీత వర్షముల్ • నిండునంతకుగాని
పనినుండి విడుదలన్ • బడయఁబోరు
ఒకవర్షమునకునో • యొక్క మాసమునఁ గాని
తమయూరు గను నాస • దలఁపరారు
నెల నెల కొక నాఁటి • సెల వబ్బునే కాని
సరిహద్దు దాటు • నిశ్చయము లేదు

గీ॥ విద్యతో నాట పాటలన్ • విరివిఁ జెందు
తారతమ్యంపు టుద్యోగ • ధర్మములను
బెంపు రాణింప మిమసరీ • వేతనముల।
గొనుచు వర్తింత్రు తగుణాలాశాల్యులోన ॥

కం॥ ధనవంతులు చందాలని
ఘనంబుగ నవ్యాధి మాన్పఁగా నిత్తురు త
ద్ధనమే బీదల కుపయో
గ నిమిత్తంబగు నటంచుఁ • గైకొందురిచటన్॥

సీ॥ నిలువెల్ల వీక్షించి • నిమిషంబులో రోగ
ములనిర్ణయము సేయునేర్పు • బుద్ధినేర్పు
వ్యాధిలక్షణములని • ప్రవచనంబు గావించి
తచ్చికిత్సలొనర్పు దండినేర్పుఁ
దేశకాలములవ • స్థలు బాధ శరీర
తత్వముల్ గుర్తించు • తలఁపునేర్పుఁ
దగునౌషధంబుల • తల్లిః సమకూర్చి
మందుల నడిపించు • మంచినేర్పు

గీ॥ మిన్నుపైఁ బడ్డయట్టి నా • మెఱయునేర్పు
సకలజనుల మెప్పింపఁజాలునేర్పు
ఘనతఁ గనుము పొందుటను చిన్న • వైద్యశాల
పాత్రీకపాధి మిస్ పార్వి • చతురంబు॥ 12

కం॥ తరతమముల వ్యాధులఁగనిఁ
కరంబరసి వైద్యమిచటఁ గావింతురు బాఁ
లురకున్, స్త్రీలకు బీదల
పరామరికయున్ జెంప • పాత్రితకాలఁదిన్॥

సీ॥ సమమానుసరణి శ • స్త్రమొనర్చుతఱి. హెచ్చుఁ
రక్తబిందులవ్వంబు • రాలనీదుఁ

పనిముట్లతోఁ జక్క • బహువ్యాధిఁగనియొక్క!
నిమిష మాలస్యంబు • నెరపలేదు;
కార్యనిర్ణయమందు • క్షత మిాఱు వరబుద్ధి!
జాలినిత్తేఁగాని • సలుపరాదు!
ప్రాణావసరమైన • పని నిర్వహించుచోఁ
నాహారనిద్రాదు • లరయఁబోము;

గీ॥ కష్టకాలంబులందు జా • గరిత్త నెఱపు
నపుడపుడువచ్చు • క్షేమంబు లరయుచుండు
నాదరముఁజూపు • నారోగ్య మైనసంపు
మిసరి పంపు డాక్ట్రి సహవృత్తు • ప్రజల వేడ్క॥ 14

సీ॥ అవసరంబగునేని • యైదాఱుమాస్లరోఁ
సాదరా మన్నించి • పలుకరించుఁ
నాడకేష కేసు • లనిపిల్చు తత్ప్రవల్
సహకార గరిమ నె • చ్చెలతఁజూపుఁ
బొరపాటొదవుచోట • బుద్ధి చెప్పుచు మేటి
పనివాండ్రసుజ్ఞాన • పరులఁ జేయుఁ
తనదారిచూపుచును • త్రికరణమ్ము నిమిత్తంబు
నిలువదు మగవారు • గలుగుచోట

గీ॥ సత్ప్రవర్తన చేతఁ • జాటుచుండఁ
దగుసిద్ధుఁడసట్లు గాంభీర్య • సుగుణ దనర్చు
లాలితాకార సామ్రాజ్య • లక్ష్మివ్రాత
బరఁగు డాక్ట్రిసుపార్ జనా • దరమొలర్చు॥ 15

ద్వారబంధముల్దాపు • పడమరలకు
నాల్గుకడల గవాక్షము • లెల్గుచుండు॥ 25

శా॥ ఆకూటంబుల మధ్యపీఠ నికటం • బాచార్యుఁడౌ బోధకుం
డాకార్యంబునకుం బ్రధానలగువా • రామధ్యనల్ దిక్కులన్
రాకల్పోకలునర్సులున్ బురుషులున్ • రాగల్గుస్త్రీబృందమున్
కైకోల్చేయుదురాదివారమునని • క్కంబైనమోదంబుతోన్ 26

ఉ॥ ప్రొద్దుననైదుగంటలకు • మోమును శుభ్రిమొనర్చి పెన్నెరుల్
దిద్దుచుఁ జల్వఁగట్టి జగ • తిం దమభక్తిని వెల్లడించుచున్
ముద్దుగఁదొమ్మిదిన్నరకు • ముచ్చటఁదన్నిలయంబుఁ జేరుచో
నిద్దఱు డాక్ట్రసుల్గలసి • యే చనుదెంచుట నెన్నుచుంద్రిటన్॥

సీ॥ కడుతెల్లనగు చేల్వ • మడతనెమ్మేనిపై,
నందందఁదనరిక • న్విందొనర్ప
వెలగల్గునట్టిస • ద్వ్యఘులొనర్చెడు కాల
పరిమాణ నిర్ణయా • దరమొలర్ప
ననువర్తనమె యూష • మునుదాల్చివచ్చెనో
యన సుస్వభావంబుఘనతఁబెంప
దడబాటు జడతదుం • దుడుకు గానని మంద
గమనంబు గాంభీర్య గరిమఁజూప ॥

గీ॥ నగుమొగముదృష్టినలుదెసల్ • నాట్యమాడు
స్నేహభావంబు మదిలోనఁ • జెంగలింప
లిలడాక్ట్రసుశీల్పుకే • ల్కొలఁబట్టి
భక్తిడాక్ట్రసు పార్వచ్చెఁ • బ్రార్థనాది॥ 28

సీ॥ ఆలోచనయె ముఖ్య◆మగు సాధనంబుగాఁ
దన ఫాలతలము సం◆తసముఁగూర్ప
నతిదయారసభావ◆ మలవాటు పడినసె
మ్మోముఁ జూచినమాత్ర◆ ప్రేమగొల్పఁ
బని తితిక యొకింత◆ యును గానరాని శా
ఖ్యత వహించిన మనో◆గతి దలిర్ప
దనమేని ఛాయతో◆ ననువైన వస్త్రముల్
కనువిందున కొకింత◆ కాన్కపెట్ట

గీ॥ నిర్వికారైక భావంబు◆ నివ్వటిల్ల
మాట కొకవింత నగవు బ◆ల్మీలు చూపఁ
ప్రక్క డాక్ట్రిసు పార్శ్వలు◆ పట్టి నడువ
డాక్ట్రిసౌవుల్సు కడువేడ్కఁ◆ డాయవచ్చె॥

క॥ కుర్చీలగిరాఁట వారు స
మర్చార్హ్మలు నలరుచుండ◆ నట బెంచీలన్
గూర్చుండు సకలజనులున్
కిఁ గాన్కలిడి పాట◆ చెన్నలరారన్॥

గీ॥ విద్యచేఁ బూజ్యులగువారు◆ వెలసిరేని
పొలుపువీరాఱ నుపన్యాస◆ ములు రచింత్రు
ఫాదరీ బోధసేయు న◆ ద్వాక్యసరణి
తెలివికిఁ దగినయంత వా◆ గ్విలసనమున॥

క॥ ఇతిహాసవిధులు దెలుపుచు
మతాంతరాచార ధర్మ◆ సూక్ష్మ నిరసనా

యుతమతి ఖండించుచు న
వ్రతరక్ష్యగతి నేసుమతము • పల్కన తఁ డటన్॥ 32

చ॥ మతగురు నానతిం గొని క్రి • మంబున నిల్చియొ కూరుచుం
డియో
యతఁ డొనరించు ప్రార్థనము • నందలి భక్తి శిరంబువంచిన
ప్రమతనిలు వెల్లఁ దోఁచ గరి • మంబగు నిశ్చలచిత్తవృత్తి స
మ్మతముదలిర్ప మేల్గలుగు • మాదిరికైన యొనరింత్రు ప్రార్థనన్॥

క॥ చిత్తరువు బొమ్మలట్టులు
చిత్తవినిశ్చలతగొంత • సేపునిలిచి స
ద్వృత్తినలవరుచుకొనుచున్
బత్తిగలిగి వెడలుచుంద్రు • పనులొనరింపన్॥ 34

* ఆదివారము సాయంతనము *

మ॥ హరులై డాక్ట్రిసుపుఁఖ్ఖ, సాయమునఁదా • హార్మోనియ
[మ్మోగ్రియ సుం
దరతాళాన్వితమై, లయానిలయమై • తత్తద్రసాలంబనా
కరమై, సుస్వరయుక్తమై, వివిధరా • గప్రాప్తిమూలంబునై
పరమానంద మొనర్చుగాన మొనరిం • పన్ వేశ్యభాసిల్లెదున్

సీ॥ తళతళలాడుని • ద్దపుఁజల్వ వెలిపట్టు
చీరకన్ మిరుమిట్లు • బాయుచుండ
సొజమైబొత్తిగా • జాఱవైచిన నెమ్మి
పింఛమ్మోయునవ్వైఁట • విందొనర్ప

శంపాలతిక రేవ • నొంపించునపరంజి
కంఠాభరణము స • త్కాంతులీన
పిడికెఁడై యొప్పు న • న్నడుముపై నిడుబెట్ట
మేల్మియొడ్డాణంబు • మెఱుఁగులీన

గీ॥ రమణిసద్వంశజాత గా • రవ మెలర్ప
డాక్ట్రిపగుసుల్పుతోడ మో • టారు నెక్కి
యాదివారమింగ్లీషుచర్చి • కరుగువేళ
వెడలుమిస్ పార్నగవుచూడ్కి • వేడ్కసేయు॥ ౩॥

శ్రీ వాణ్యైనమః

సంపెంగ

ఒంగోలు పశువుల సంత.

అష్టమ పుష్పము.

ఉ॥ శ్రీపరమేశ్వరా త్రిదశ • సేవ్య నిరంతర సత్ప్రియత్న ప
ల్లావ ఫలప్రధాన శుభ • లక్షణ లక్షిత ధర్మతత్త్వ దీ
క్షావరతంత్రి సర్వజన • సన్నుత సత్యగుణైకభూష వ్యా
త్రాప నివారకారణ వి•ధానసుధాకర నిన్ను మ్రొక్కెదన్॥

శా॥ ఐదారేడుల యీడుగల్గినను చీ•ట్లాటాడు మామామగా
రేదీ పట్టన బొత్తిఁబెట్టి యిడుచో•నే తెంచు మిత్రుల్ జయ
శ్రీదీపింపఁగఁ బత్రికల్ జదువుచో • జిల్లారిజిస్ట్రారు కృ
ష్ణాదేశంబున కల్ సువార్తవిను హ•ర్షంబిచ్చె మాకత్తఱిన్

చ॥ అదిమొదలెల్ల దేశముల•యందు జనుల్ ముదమందునట్లు తె
ల్లిదముగ సత్యధర్మపధ • లీలలఁ బేరును బొంపుఁ జెంది ది
గ్విదితయశంబుఁగాంచుచుఁ బ•విత్రిచరిత్రిఁ జెలంగ సర్వసం
పదలుశుభంబులున్ గనుల•పండువుమాకొసరింతు వీశ్వరా॥

సీ॥ కరుణతో నొసఁగుము మె • ట్కాఫు కమ్మయెకాని
సబ్ రిజిస్ట్రారు కోర్కె • చాటలేదు

ఒంగోలు పశువుల సంత.

ఆర్డరిచ్చుటయె హెడ్డాఫీసరని కాని
రిజిస్ట్రారు పదవి న • ర్థింపలేదు
ఖాయమాటకు వ్రాయం • గాం జెప్పిరే కాని
యగువంతకునె వారి • నడుగలేదు
పెన్షన్ను వార్ధక్య • ప్తిని వహించుటె కాని
ఎక్స్టెంషనును గోఱు • నిచ్ఛలేదు
గీ॥ వేడ్క భాసిల్ల నధికార • విభవలక్ష్మి
తనకుఁదాంజెందుచుంట త • ద్ధర్మమగుట
శివితాలుకాబోర్డు ప్రెసి • డెంటు వైఖ
రీ జెలంగి మామిగారి వ • రించె నేఁడు॥

సీ॥ జడ్జీల్ కలెక్టర్లు • జేయు సత్సభలందు
ముఖ్యులై పెంపొందు • ముచ్చటలను
తగుసరదార్లు వం • దనము లర్పణజేయ
సందఱి మన్నించు • నందములను
ధర గవర్నరులతోం • దాజమిచ్చెడి వారి
కర్హ గౌరవమిచ్చు • నందములను
దిగ్దేశములనుండి • దెరలివచ్చిన వారి
కాదరంబిచ్చునా • మోదములను
గీ॥ గనుచు వినుచుం బ్రమోదసం • కలిత చిత్త
వృత్తులకుం గ్రొత్తవిందు గా • వింపవలసి
యుండుటయె పుణ్యఫలమంచు నూహబొడమె
భక్తవత్సల సత్కృపా • బలము కల్మి॥

సీ॥ ఎడ్వర్డు పట్టణాం • జేలు కాలమునాఁడు
సాంవత్సరంపు టు • త్సవపు వేళ
నుల్లంబలర సిల్వి • జిల్లా కలెక్టరా
రాజాధిరాజ వా • గ్రిచవ దెల్ప
జిల్లా రిజిష్ట్రారు • చేయు శ్రీమామగా
రట్టి జడ్జీగారు • వలరికొల్వ
గజపతి రాయణాం • గారి వీధిని రేయి
సంభారి గజయుగం • బరుగుత్రోవ
గీ॥ ఠీవి తాలుకాబోర్డు ప్రిసి • డెంటుపదవి
నవ్విశాఖపట్టణములో • నలరఁగాంచి
గాంచి గుంటూర్ కలెక్టరు • గారితోడ
వచ్చియున్నారు మామగార్ • వంగవ్రోలు॥ 6

కం॥ వివిధములగు పశుసంతతు
లవిరళముగ నొక్కచోట • నమరిచి వానిన్
భువి నెగ్జిబిషన్ పేరిట
సవిమర్శకులగుచు గాంత్రు • సంతసము లెదన్॥ 7

సీ॥ తెల్లనిమేనితో • దీపింపఁగలవానిఁ
జిత్రవర్ణములతోఁ • జెలఁగువాని
గారవన్నియలసం • కాశంబులగు వాని
మెత్తని నెమ్మేను • లెసఁగువాని
కామధేనువుల చే • క్కనిరూపుఁగలవాని
కనునంతముద్దులొ • లుకఁగలవాని

నల్లని పట్టువ • న్నముల భాసిలు వాని
నొడలిపొడలఁగొండ • నొప్పువాని

గీ॥ పొడవులగువాని కుఱుచలై • బొదలువాని
నిడుపుగలవాని దట్టింగొడ • నెగడువాని
గోవకులు దెచ్చివేర్వేరు • గురుతుఁజూప
ధరణికొక భూషణంబుగా • దనరుచుండు ॥ 8

శా॥ కొల్లల్ కొల్లలుగాఁగనంగ నెడికోర్కుల్ సారెకుఁ దృప్తమై
వెల్లేయుంచు జనుల్ గనుంగొనెడి తే • వన్ భాసిలన్ గల్గెనీ
యుల్లాసంబున కేదిమేరచెపుఁడీ యుర్విం బ్రశంసార్హమా
నెల్లూర్చెంగటివంగవోల్ పురము వర్ణింపన్ దలంపొప్పఁడే॥

చ॥ బ్రతుకుట దేనికై యనుచు • భావనజేయుటతప్పుగాదెన
న్నతికుతుకంబునన్ బెనిచి • యాదరమొప్పగవిద్యపై రుచిన్
బ్రతిదినముంగనంబడ, ని • రంతర మెన్నడి మామగారి యు
న్నతవిభవంబులన్ గనుచ • నంతసుఖంబిడిపొంచె దీశ్వరా॥ 10



శ్రీ వాణ్యైనమః

సంపెంగ

నవమ పుష్పము.

బ్ర॥ గుండు వాసుదేవశాస్త్రిగారు వారియక్క
(6వ తోబుట్టువు) రాజ్యలక్ష్మమ్మగారిమీఁదఁ జెప్పినది

క॥ శ్రీరాజ్యలక్ష్మి యమ్మా!
ఈరాజ్యము లెల్లవదలి • యేగితి వమ్మా
రారమ్మ పోయె ననుచును
నారాయణస్మరణ తోడ నాయిక కదలెన్॥ 1

గీ॥ రమ్మ రమ్మనఁ దలుపుఁ దీయనున్నటంచు
పోయె మాయమ్మయ్య రాజప్పపోయె ననుచు 2

... ...

మధురగతి రగడ

కరిరిపు పురమున ఖరనామ విక్రమున
కరివరజుని మదిఘనముగ నెన్నుచు
భానువారమున బహుళపక్షమున
తనరెడు [illegible] తన తమ్ముని సుతు
దనయుగ నిమ్మని తా జెప్పికొనుచు
జని [illegible] నవమి ప్రొద్దున॥ 3
గనూనంతముగా

సంపెంగ.

శ్రీ॥ వృ॥ శ్రీ స త్యే శా

(మాతల్లిగారిపై చెప్పిన పద్యములు.)

ఉ॥ ప్రొద్దున నేడుగంటలకు బోసిన గిన్నెడుజావఁద్రావి యి
కొద్దియు వద్దువాకుఁ జలి యింకొకదుప్పటిఁగప్పి మీరు
యొద్దనెఁకూర్చుచుండఁగనెను కొండగాలును రాయుమంచు వే
నిద్దురఁబోయి లేచి శివునిన్ మదిలో స్మరియించె భక్తితో

మ॥ కో॥ భోజనంబుఁ జేసి లేచి బుచ్చిమామగారు మా
రాజమప్పచేయిఁ జూచి రాగనౌనటంచు వే
వేజనంగ నాడితీరు వేఱుగాగ దోచెనే
యోజనం కథైర్యమబ్బునో యంచును న్నెడన్

శా॥ ఆయాసంబున గుండియల్ బిగిసె హాహా రామయంచుండ
నాయక్కయ్యహ రే ముకుందయను నాస్నేహితుం జింతించు
నాయాసన్యము లామె తెప్పెనని తానందిచ్చె నిట్లుండఁగా
సాయంకాలము వచ్చె నైన్యాయు నిరాసంబాయె నేఁడేయనన్

తే॥ గీ॥ పట్టెండ్డిష రాముని పట్టి జూచి
పిల్లలకడను మనవాండ్రఁ బెట్టుమనియె
భోజనముచేసి రమ్మనెఁ బోయిమమ్ము

మ॥ అణగెన్ కుత్తుకలోని శ్లేష్మమని యధ్యాత్మంబె చింతించి ని
ర్గుణునిన్ సర్వమయున్ పరాత్పరుని సాహాయ్యంపు పైమెట్టు సద్
గుణియై వేడుచు మూడుతీర్థముల నాకుం దెచ్చియిమ్మంచు ర
క్షణసేయంగల దాతపై మనసుఁ జిక్కంబట్టి నెంతేసియున్॥ 9

ఉ॥ తీయుము తల్పునాఁగ నిదె తీసితి మోక్షపుఁదల్పులన్న మా
నాయన బాగఁదీయుమనె నామదికచ్చెరువయ్యె మామగా
రాయెడ పెద్దతల్లి తన కచ్చపటనుండిరి చచ్చిపోయెనం
చాయమబల్కెనెవ్వరన నప్పుడె మామ్మయయంచుఁ దెల్పుచున్॥

క॥ నారాయణాయనుచు మన
వారలు భూశయన మిడఁగ వాక్కులుడిగియున్
నారాయణాయనియొకను
లారగఁగనుగొంటి మదియు హరునిఁ దలచుచున్॥ 10

నాతల్లి గారగు వావిలాల రాజ్యలక్ష్మమ్మగారిచే రచింపబడిన అనేక కీర్తనలలో ప్రస్తుతము దొరకిన దొక్కటియే.

కాంభోజి రాగము-చాపుతాళము.

జననీ, నీ పదసేవ సల్పెద ననుగు బాలుని
సమయమీయవదేమమ్మా ఓజననీ॥జ॥

1 కారుమూరు పురీ కాపురమున్నట్టి కామాక్షి నన్గావవే
2 బ్రహ్మపట్టణమునందు బహ్మేశ్వరమ్మ పాదమ్ములే

3 వసుధలో వావిలాల రాజ్యలక్ష్మికి
వరములీయరాగదే జననీ॥

శ్రీ జగదీశ్వరమ్మ పిన్నిగారు చెప్పినది.

శహానరాగము తాళము.

గురువును జూడఁగానే గుఱిసలచినదమ్మ

1 పరమపదంబైన బయలు గనుగొంటినమ్మ
అరిషడ్వర్గములు నన్నంటకయున్నవమ్మ
అరసి పంచభూతములణచి వైచితినమ్మ॥గు॥

2 ప్రాబల్యమైన హరిసీప్రేమతో గలదు కాని
ప్రణవనాదంబైన పలుకు వినగంటినమ్మ

3 బ్రహ్మానందముతోడ బ్రహ్మేశ్వరమ్మపాడ
నిమ్మగా నాదుహృదయమ్మున నిలిచెనమ్మ॥

శ్రీ వాణ్యై నమః.

సంపెంగ

దశమపుష్పము.

క॥ శ్రీరమ్యనవ్యపుస్తక
సారఫల వనప్రదేశ • సంచారసుఖో
దారావ్యక్త మధుర వా
క్పూర సుకీరమ త్రిలోకపూజితవాణీ! ॥

మ॥ ఘనపాండిత్య ఘనుల్వివేక ధనులిక్కాలంబున స్వద్యావృ
ద్ధిని గావింప దలంచి పట్టుదల సత్కార్యంబులన్ శక్తివం
చనలేకుండ నొనర్చ బూనుతఱిఁ దత్సంబంధరాజావలం
బనమున్సల్పుట నాంధ్రదేశజన సౌభాగ్యంబుగాదె భూపతీ ॥

గీ॥ ఇతరదేశచరిత్రాదు • లెఱుఁగనయ్యె;
నంతరించు సచ్ఛాస్త్రాదు లమరఁగలిగె;
నన్యభాషావిశేషంబు లరయుటొదవె;
నింక నెన్నిమేల్లికమీఁద నెనయఁగలవొ! ॥

ఉ॥ పాలకులైన రాజు లొకపట్టున మాఱుటఁ జేసి సత్సతీ
శీలము గాచి [illegible]

మేలగు పాలసంబు పుడమిన్ బసిబిడ్డల వృద్ధిఁగోరి వి
ద్యాలతఁబెంప నెల్లరుఁ బ్రయత్నమొనర్చుటగల్గె భారతీ!

ఉ॥ తల్లులు నత్తలుం దెలుపుదారిని నోర్చుచు, సతిమార్గమం
దెల్లెడఁ దప్పులేక చరియింతుర్ పరంపరగాను బుద్ధి మ
త్తల్లజ లార్యవంశముల దక్షత లెట్టివొ సత్యసంధలౌ
తొల్లిటి సత్సతీమణుల త్రోవ లవెంతటి సుస్థిరంబులో!

ఉ॥ ఈయెడఁ గొంతకొంతఁ జన,విచ్చిసువిద్య నెఱింగిబాలికా
ప్రాయమునందె తెల్విఁ గనుపద్ధతి నేర్పఁ దలంచుసజ్జనుల్
ధీయుతులట్టివిద్యదెసఁ దిన్నని మార్గము చూపకున్న నో
ర్మాయవలెన్ సతుత్తమరు పుట్టినతప్పెదలోఁ దలంచుచున్॥

చ॥ కలపుకదా యనేక వరకావ్యములయ్యవిబాలికల్గురుల్
దెలుపఁజదింపనట్టివియె? తెల్విఁకిఁ దోడ్పడునీతివాక్యము
ల్గలిగిన నొండురెండు తమకై రచియించిన వాని నెల్లనన్
సలిపిసఁ జాలునే గుణవిశారద శారద! సేవెతెల్పుమా॥

ఉ॥ లక్షణ శాస్త్రపద్ధతి, నెలంతలకున్దగదండ్రిదెట్టిదో
పాక్షిక బుద్ధిమానితలఁపన్దగు వారలెఱుంగకుందురే
దక్షులువారికే రసముదార్కొనఁ జేసిరో తద్రహస్యసం
రక్షణవాక్యమిట్లుసుకరంబుగవత్తిలునేమొ ధాత్రిపై!

వ॥ చదువననొక్క పెద్దపులి చందముగానగు జిన్నయాడునన్

నడివల దిద్ది కూడఁడిక నంతియ చాలును విద్యయంచుఁ బ
ల్కెడ రెటులబ్బనేర్చుఁ బరికింప సువిద్య సతీలలామకున్!

క॥ రసరాజంబెద్దియొ త
ద్రసప్రధానములు కావ్యరత్నములైనన్
బసివాండ్రు చదువుటకు న
వ్యసత్ప్రబంధము లొనర్ప వలయుంగాదే॥

మ॥ పొలుపొందందగురీతిఁదొమ్మిదిరసంబుల్పెంపుదీపించు వృ
త్తులనన్యోత్తలినంద్రు తద్రసములందున్ దేశిబోధింప వ
ర్తిలునో నీతియుఁ జెప్పితేటలు నటుల్దీపించుసల్లక్షణం
బులు లక్ష్యంబులు గల్గుటొప్పదెజనంబుల్వానినైగకోరాకో॥

చ॥ కలిగిన బాటచెల్లదనికాచు రసజ్ఞులొనర్చు పద్ధతుల్
వలదనరాదు లోకమునఁబండితులందఱు స్వీకరింప న
జ్ఞులెఱుఁగ నేర్తురే యనుచుఁగోపమునూనకపాడితెల్పువివా
పలువురునేర్చి వృద్ధిగను వైఖరి శాస్త్రములొప్పుటొప్పదే!

క॥ అనుభవసిద్ధులు వేదాం
తనిత్యసద్గ్రంథరాజి నారసియాత్మన్
మననముచేయఁదగును పెఱ
జనములు వల్లింపఁ జిలుక చందముగాదే! ॥

శా॥ తర్కవ్యాకరణాది శాస్త్రచయవేత్తల్వేదవిజ్ఞానతే
జోగు... [illegible] ...రమతత్వాగ్రేకఁసంధాతలున్

పేరొకశక్యముగాని సత్కవివరుల్విఖ్యాత విద్యావ్రతుల్
కోర్కులీమ్రుఱంగాఁ బాతఁదీర్చఁగ నసేకుల్మెచ్చనే తత్ప్రియన్!

కం॥ వేమకకుఁదండ్రి బిడ్డలుఁ
దోడంబుట్టువులు నాఁడుతోఁబుట్టువులున్
గూడిచదువుకొను గ్రంథం
బాడాడను నిల్పవలయు సన్మార్గ్యయెడలన్॥

చ॥ చదువుట కొన్ని కాలమద్ది చక్కగ సద్ధము చేసికొంటకుఁ
బదిలము కాదు తెల్వి యొకపట్టున శాస్త్రము లభ్యసింపఁగా
నదనగునే యటంచునన నక్కట చెల్లునె తెల్వినీఱ నే
ర్చద మనవారలు జ్జదువ సిగ్గయి మానవలెఁ సతీమణుల్ !

చ॥ వదనమునఁ సరస్వతి! నివాసమొనర్చితివేని మానినుల్
పదుగుర కొక్కరేని నొకపద్యము చెప్పఁదలాఫ్ర గల్గుచో
దదను గుణంబులై నవి యథావిధి బాశమొనర్చ రామి వి
న్నఁదనము దోఁపనుందురనిన ద్దగుపొండిటి గల్గనే స్ఫనే?

కం॥ ఇంచుకఁ దీఱికి నోపికఁ
గాంచి చదువు సతులనగినఁ గలదె ఫలము యో
చించి తగిన విద్య నదను
మించని తఱి నేర్పఁ దెలివి మెఱయక యున్నే?
చేసెను స్త్రీశూద్రాదుల

వ్రాసినచో సచ్ఛాత్త్రం
బాస గొలుపకున్నె, దత్క్రియ జనంబులకున్॥

ఉ॥ శాంతరస ప్రధానముగ సల్పిన నాటక మెట్టికీర్తి నా
శాంతము లాక్రమించెఁ గవులందఱు మెచ్చరె కృష్ణమిశ్రవే
దాంతపటుత్వవాఙ్మహిమ మట్టి వినూత్నరసోచితంబు గ్రం
థాంతర మాచరించి బుధులందఱి శాశ్వతకీర్తి నద్ధరన్!

క॥ ఏరసమెట్లట్లాదవి య
పారముదము కూర్చునాంధ్రభారతమువలెన్
సారవచస్స్థితివలదే
కోరిరిసాభాసమిడిన గుణమొప్పునొకో॥

ఉ॥ పెక్కులుచిక్కులుంటఁ గని పెట్టి పరీక్షకు లట్టితావులన్
జక్కగ నేర్పరించుచు విచక్షణులై చదివింత్రు బాలురన్
నిక్కముగా నిబంధనలె నిల్వవటంచొకమాటపుట్టె నిం
కెక్కడిమాట స్త్రీలచదువెట్లు ప్రవర్తిలనుండెనో భువిన్॥

శ్రీవాణ్యైనమః

సంపెంగ

ఏకాదశ పుష్పము.

ఆంధ్ర సంగీతము.

—* ఆంధ్రసంగీతము - త్యాగరాయలు *—

ఉ॥ శ్రీ రమణీయకోమల విచిత్రపదామలగాన కావ్యముల్
గూరిచి సద్యశోగరిమఁ గ్రొందలుకుల్పచరించి మించి పెన్
గారవ మొప్ప నీకరుణఁగాంచిన బిడ్డలలోన ముఖ్యులౌ
వారు త్రిమూర్తులోయనఁగ వాగ్రచనాధికులాంధ్రభారతీ!

క॥ ధీరోదారచరిత్రులు
నారాయణతీర్థు లనుది • నము జనులెన్నన్
శ్రీరంగ తరంగములం
గూరిచి రా ఖ్యాతి కోటి • గుణితము కాఁగన్ ॥

మ॥ గణనాతీతములైన భాషలరుచుల్ కల్పించె నెవ్వాఁడు స
త్ప్రణుత శ్రీకవితావిలాసము తలిర్పన్ గీతగోవిందమున్
ఫణియై, నారదుఁడై, పరాశరుఁడునై, ప్రహ్లాదుఁడై మించు న
ద్గుణాగణ్యున్ జయదేవసత్కవిని జేర్చో శక్యమెవ్వారికిన్ ॥

క॥ ఇకమిగిలియున్న సీము
ద్దుకొమరుఁడగు త్యాగరాజు • తులఁదూగెడు వే
డుక సంగీతము సాహి
త్యకలాపము నెఱిఁగి వ్రాయఁ • దరమే జగతిన్ !

చ॥ నిరుపమరాగవల్లరి వినిర్మలతాళ లయాసుపత్రముల్
సురుచిరసుస్వరప్రకట • సూనవితానము లాశ్రుతిక్రియా
స్ఫురణవికాస భాసురత • శోభిలు భక్తిమరందధార శ్రీ
కరమయి త్యాగరాజకృత గానకవిత్వమహత్త్వమొప్పెడున్॥

ఉ॥ ఏమిమహత్త్వమో తెలియ • దీహరిభక్తివిలాసు సత్కవి
గ్రామణియంద్రు పండితులు గాయకులో మితిలేని భక్తికిం
బ్రేమకు వన్నెవెట్టు మఱి • పెంపున బొందుచునుండ్రు లోకము
ల్రామకథామృతంబనుచు • రాణదలిర్ప నుతింత్రు తత్కృతిన్॥

ఉ॥ వేఱొకభాషయందును బ్రవీణతగాంచిన దండిపండితుల్
వారికిఁ దోఁచునర్థమును • వాకొనుచుండిన నేమి! మాధురిన్
మీఱుచు గానమొక్కటియె • మేటిసుధారసముప్పతిల్ల బం
గారము తావిఁ బూసియును గౌరవమొందినరీతి భాసిలున్॥

ఉ। ఆంధ్రుడు వ్రాసినట్టికృతు • లంచితలీలఁ బఠించి పండితుల్
సాంద్రవిభూతిఁ గాంచి ముద • సంతసమొందుటన స్వరాష్ట్రజుల్
చంద్రకళావతంసుకృపఁ • జక్కనిమైత్రిఁ జెలంగుచుంట ని
స్తంద్రయశంబు దేశమున • [illegible]నవల్లమై తగు నైకమత్యమున్

సీ॥ తేనెతేయఁదనంపు ♦ గానామృతము వెల్లు

వల నాంధ్రదేశ మెం ♦ వ్వాఁడు తన్పె

కావ్యధోరణికి న ♦ గ్గలికఁ గల్పించు రా

కడల నెవ్వాఁడు న ♦ గరిమఁజూపె

పరభక్తిరసము కా ♦ ల్వలుగా మనోవీథి

ప్రవహింప నెవ్వాఁడు ♦ పాదుకొలిపె

నవలరీతిగను వి ♦ న్నాణమౌ తేవ స

త్కృతిఁగూర్ప నెవ్వాఁడు ♦ కీర్తికెక్కె

గీ॥ దేశభాషకు నెవ్వాఁడు ♦ తెలివిఁ దెచ్చె

సులభమగుశైలి కెవ్వాఁడు ♦ సొంపుఁగూర్చె

నట్టి శ్రీత్యాగరాయ న ♦ ప్వాగ్రి రంగ

మందు సత్రసం బాడితే ♦ యాంధ్రవాణి! ॥

* మహాస్రగ్ధర *

వేపావారింటిపెండ్లిన్ వినదలఁపఫ్రుగా, వింతవింతల్ జనించెన్

రేపేలగ్నంబు నాసిూరిజనములెల్లన్ బ్రీతితోఁ జూచుచుండన్

గాపైనన్ లేక చోరాగ్రిణియొకపుఁడంకన్ జనెన్ సౌధమెక్కన్

దీపంబుల్ పెట్టువేళన్ తెలిసె దగిసరీతిన్ సభన్ నిక్కనెంచెన్ ॥

శ్రీ వాగ్దేవ్యైనమః

సంపెంగ

ద్వాదశ పుష్పము.

వావిలాల వాసుదేవశాస్త్రిగారి విషయమై.

కం॥ శ్రీకారుణ్య గుణాకర
లోకంబున సజ్జనుల విలోకించి దయన్
సాకుము దీర్ఘాయుప్రనిధి
నికున్ మ్రొక్కెదను భక్తి నిర్మల మతినై॥

* సుగంధి *

పట్టణంపు కొం-సు-శాస్త్రిబాబుగారిమాట వి
న్నట్టిబంధుపు ల్విచారమంద రాజమంద్రిలో
నిట్టిమాట పుట్టెనంచు నేమిచెప్ప నిష్ట మా
చిట్టిసోమయాజి మామ చేతి జాబు దెల్పఁగా॥

ఆ॥ వె॥ అన్నగారు పోయిరని జాబు మీఁద మా
వావిలాల వేంకటావధాని
మ[illegible] వ్రాసి కేమనవచ్చుఁ దీ
ద్వార్త బంధుజనులనా ర్తి[illegible]ములు॥

ఉ॥ కనియు నిజంబుగాని మనుచుండెనొ కన్నెనొ కొంచెపుత్త్రి
షరె పఠువెం విహూమ యుశే- వినత్తే మనసంజీత్రాన్ శేన్
ఘుమున్ నెక ప్రొలబోయితిరిగా యుచుచు స్వీవిపించెమాబు వా
నిని విసియున్నసంబు నెకరేకక నిక్కముతెల్లజిత్రసన్ .

క॥ రావేమి రాణ్మహేంద్రపు
మూవారలు నాబులంచు మదిగురువెంకటమీ
యీవిధమున విసవలపెనె
హావా నావా శాస్త్రిపరాము మరణంబకటా॥

శా॥ రోగంబైన నెఱుంగమైతిమికదా హర్షంబుగా నెల్లనన్
బాగాచక్కదిపశువాతమని విస్పష్టంబుగా వ్రాయుటన్
వేగస్వర్గమునన్ బృహస్పతి మహా విద్వాంసులందున్నన
న్నాగోరన్ దివిజేశ్వరుండు తనుమాతం బుచ్చికొంపోయెనే॥

సీ॥ చదివెనెసీడివిద్యార్థి సముదాయమునకును
ఉత్సాహంబుగా విద్యలజాలనేర్పి
పూర్ణసంస్కృతభాష లొప్పుగాఁ బఠియించి
తెలిఁగించి పొత్తములెల్లయాఁ జేసె
కాలేజిలెక్చరర్గను సంస్కృతాంధ్ర వి
ద్యాధ్యక్షణాధ్యక్షతను వహించి
ధరయూనివర్సటీవర పరీక్షకులుగా
నియమింపబడ్డి కీర్తి [illegible] జేసె

గీ॥ దని వినుతిసల్పు సత్యవాక్యంబె పల్కి
పరసతీపరాఙ్ముఖులనఁ బరగి బంధు
వులలో వన్నెకెక్కి సద్గుణులనంగ
మించిరి వ్యేయనుచుఁ బిల్వనులగ భువిని॥

మ॥ ఒకవిద్యాఘనుడన్న లోకమునసోఁ హాసించుచుంగీర్తిస్తు స
ర్వకళాధ్యక్షుఁడటన్న జెప్పవలెనే ప్రావీణ్యతస్సంస్మృతా
ర్థకవిత్వమ్ములమేటినామెలగి విద్వాంసుండు నానాభా
షకునై పెంపుచుఁగాంచెదాని దెలుపన్సాధ్యంబె యెవ్వారికిన్॥

క॥ అమ్మా నీపౌత్రము లిటు
దెమ్మా పోరబాటులున్నదిగ్గెద నిచేఁ జై
కొమ్మా ముద్రింపింపఁగ
దమ్మాయని చనవుచూపు నతిదయమీఱన్॥

క॥ శుభమశుభమను చునెవ్వఁడు
విభవంబున వెలయునట్టి విద్వాంసునకున్
లభియింపదయ్యెఁ జెలుతల
శుభప్రదపుఁ గార్యములను జూచుట కకటా॥

కం॥ తగ్గి బలము మాలోనొక
దిగ్గజమదె కూలెనన్న తెఱఁగున దోచెన్
ఎగ్గేమి? యన్న మ్రొదలుగ
మద్భాగ్య బంధుజనులనార్తిన్ మ్రొక్కమి చేయన్॥

కం॥ నాకొఱకు సమస్య నొసఁగి
చేకొని పూరింపుమనుచుఁ జెప్పఁగ ననుమో
మేకరణి. ఇంతువిఁ జెప్పి
యాకులత జెంచెఁ గొప్ప యమునదాసకవీ!

సీ॥ సత్యంబు తనమ సాంగత్యంబు గొంపోవ
బాసితీగస చాల గాసిఁ జెందఁ
బాండిత్యోత్తము గోలుపడినాఁడమని యంచి
విద్యాంసు లెల్లరు విస్మబోవ
సోదరీ సోదరులాకసాగిల బంధు
సమూహంబు లార్తచే సవస. గుంద
సత్తవా పూర్ణమహాలక్ష్మి సుపాధ్వ
పత్నీహీనమై దుఃఖభరముఁ దాల్ప
గీ॥ ప్రథితహేమళంబిని జ్యే, శు, చ, ఖరెకెదుని
వాసరంబెట్టి పాపిష్ఠివాసరంబొ
వావిలాల బి. యే వాసుదేవశాస్త్రి
ముక్తినందించితే సర్వశక్తియుక్త॥

కం॥ పుత్రికలు గలరయిన స
త్పుత్రునిగ నొసగి చూచుపోషింపుము లో
కత్రియనాథా ప్రమొక్కెద
ధాత్రిన్ దమ తండ్రి ప్రేమ

మహానామునగారికి సుమకోమలినాటకము కృతినిచ్చిన

బ్ర॥ శ్రీ ఘూలిపాళ కృష్ణశాస్త్రిగారి విషయము.

కం॥ మహారాజా స్త్రీ నేపుపించు మ

ఖర్వకవిత్వనిధి కృష్ణకవివస్యునిపై

సర్వేశా విశాలవర్షము

బర్వేశా కార్తీకశుక్లపక్షాది తిథిశా॥

శ్రీ॥ శే॥ గుంటు వాసుదేవశాస్త్రిమహారాజుగారి తృతీయ

పుత్రుని విషయము.

సీ॥ క్రమకు వారిచిమ్మమశకీరముగలాడ

బుధదయుగు శేల రమగిడం బోనివాడ

మనినదినముల మాణిక్య మసి వెలింగి

వచ్చెడివిపత్తుః దెలుపని సచ్చరిత్ర॥

గీ॥ ఇంతనొచ్చుచు నైన జీవింతు ననక

క్షణములో ప్రాణములు వాసిచనితె రామ

మామ బావ బిడ్డ్యో వలె మమ్ము నీవు

గూడ దుఃఖాబ్ధి ముంతువే గుణసముద్ర॥

గీ॥ వద్దు క్లోర్ఫారీడుట మీకు వలసినట్లు

చేసికొను: డేశ్వ ననుచును జెప్పి యన్న

~~మాట: దహన బాధ~~కు నోటువడక

ధ్వాంత బంధుజనులనార్తి ~~గా~~దు॥

గీ॥ ఒక్క నాఁడు నసత్యంపువా క్కుఁబల్కఁ
అల్లరియు నమర్యాద యింతైన లేదు
బాధపడునప్పుడేని కోపమ్ముఁ బొంగ
ఇట్టి నిన్మఱువంగ నా కెట్లు వశము?॥

కం॥ జ్ఞానము నుపదేశించితె
నానాయన నన్నుఁ జూడ నాకన్నులు తె
వా నిక్క మనుచు నమ్మిన
చో నీలోకంబు కల్ల సుమ్మటి తండ్రీ॥

కం॥ పలుపదని మానుకొనియున్
పలయు ననుచు మామగారు పల్కుట చెప్పన్
పలనె నయిదేండ్ల వయి నా
ర్భలకా నా తెల్లు నిండనే మారామా।

శ్రీ వాణ్యైనమః

సంపెంగ

త్రయోదశ పుష్పము.

వసంతర్తు వర్షర్తు వర్ణనము.

తే॥ "శ్రీకర వసంతవర్షసం • సేవ్యమైత
నర్పు కాలంబునందు జ • నవితతికి ము
దంబు గూర్చుకాలంబెద్ది • దాని దెల్పు"
మనినఁ దమ్మునకిట్లంటె • నాత్మ నలరి
విశ్వకర్తవత్సరము ష • డ్విధముల విభ
జించి యయ్యై విధుల విధి • యించె నవి ఋ
తువులనఁజను వసంతర్తు • వవనినందు
నగ్రగణ్యమై పొల్చున • య్యదియ నేఁడు
పరిణయోపనయనముఖ • బహుశుభములు
యాగములు, జేయుటకు యోగ్య • మగుసమయము
నేకువను మేలుకొనికాల • విధులదీర్చి
[illegible] చల్లని • పిపనములందు
ద్వార బంధుజనులనా [illegible] ముల్లకుఁ

గట్టియునులోనఁ గూర్చుండిరి ♦ గదజనములు
సంజతఱిని బయలుదేరి ♦ చల్లగాలి
కై నదీతీరములను సు ♦ ఖంబుగుండిరి
జనుల కిక్కాలమొకకొంత ♦ చక్కఁదనము
దెచ్చు మోమున కొక వన్నె ♦ దెచ్చు సంజ
లందు నిక్కము చూడుమా ♦ యందములను
బసిఁడి నీటిపూఁత యనఁగఁ ♦ బరగు దిశలఁ
జెల్లవిరాఁది యెండ సొగసుఁ ♦ జెప్పఁగలమె
నీటి రుచిఁదెల్పు దినములు ♦ నిక్కమివియె
ఉడుగని మేడుగంటలుఁ జూడు ♦ ముకపవన మిడె
తేఁటలి జొంపంబు ల ♦ ల్లినడిశలును
మొగ్గదొడిగిన పొదరిండ్ల ♦ ముచ్చటలును
బంకె [illegible]లంకృత సరః ప్రి ♦ భావములును
మంచి కెంజిగురుల గుజ్జు ♦ మామిడులును
బుష్పశోభితోఁ జెలంగెడు ♦ భూజములును
బలు తెఱఁగులఁ జిగిర్చిన ♦ పాదపములు
గుబుగుబను బూఁతఁగలమావి ♦ గున్నగములు
మంచితావులనీనెడు ♦ మల్లెలతలు
బొడ్డుమల్లెలుగల మంచి ♦ పొదపుఁ[illegible]
చాపకంబుల నెత్తావి ♦ [illegible] నరునకుఁ ॥

మలయ నగజనిత నవీన ♦ మారుతములు.
జిగురు పొదరిండ్లఁ గొలువున్న ♦ చిలుకగములు
లేతమావిచిగురులాను ♦ లే పికములు.
గూయుచు జివ్వగ్గఁ దిసుచుట్టి ♦ కోయిలలును
జలజలను రాలుపుష్పాళి ♦ చందములును
గడుముదముఁ గూర్చునళుల ఝుం ♦ కారములును
ఘనఘనాభశకేంద్ర ఘీం ♦ కారములును
జేనియనుగ్రోలి మత్తిల్లు ♦ తేఁటిగములు.
చిన్నచిన్న పిందెలమావి ♦ చెట్లగుములు
నేమిచెప్ప మహామోద ♦ మిచ్చెనుదికిఁ
గొలఁకులవరిని రామానుజ ♦ కొల్వారపిగా
కొన్ని తప్పుపూవులమేలు ♦ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

వసంతఋతు వర్షఋతు వర్ణనము.

నిజముగనె యాడుచుండెనా • నెమ్మిమూడు ?
పిట్ట సంతసమును మన • కీయ నెంచి
మార్గశిరమాసముతు ప్రస్రుజ • ముంచినాడు
వర్ష కాలమెంతు నెయిట్టి • హర్షము భువి
లేదె మఱచి ! యానాడు • మోదమెల్ల ?
గ్రీష్మవేళల సూర్యుండు • భీష్మమూర్తి
రాగుచు గాలి [illegible] దృష్టద నెత్తు • మగద వస్త్ర
సారముల నెల్ల సమతలంచు • [illegible]
భానుకిరణజాలాకృష్ట • మైనజలము
ఉదధియుండె తక్కువలల • [illegible]
[illegible] • [illegible] గాంచి
మడిపెం గార్హ్యాసనమై • [illegible]
[illegible] • [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

సంపెంగ

చతుర్దశ పుష్పము.

సుఖము.

క॥ సుఖ మన ననేకవిధముల
నిఖిల జనానందకారి • ణి యగుచు ధర్మా
ద్యఖిల పురుషార్థములకుఁ
సఖియై వర్తిల్లుచుండు • సతతము ధరిత్రిన్॥

క॥ తనప్రాణసములఁ బాయమి
ఘనత చెడమి మానహాని • గల్గమి ఋణబా
ధ ననుభవింపమి సర్వ
స్వనాశనం బగుట గనమి • సౌఖ్యముప్రజకున్

క॥ ధర్మపక్షము దప్పక స
త్కర్మంబుల నెఱిఁగి సలిపి • కడుదృష్టిమెయిన్
బేర్మివహించెడు నాతఁడు
[illegible] • నేర్చి మనియెడున్॥
వ్యాప్త బంధుజనులనార్తిన్

క॥ అకలంక మయిన లక్ష్మికి
నొక కొఱంతయు లేక తూఁగు ♦ నుయ్యేల పైఁబు
త్త్రికు నునిచి ముద్దు గొనుపు
ణ్యా కాంతయును బతియు సుఖము ♦ నరయుదురు మదిన్॥

క॥ తన జీవితమున నెపరిం
చిన కృషి ఫలియించి కోరి ♦ చేకుఱు నదియున్
జనవంద్యమయ్యె నేనిన్
మనుజుడనంతసుఖము గని ♦ మనియెడు బేర్మిన్॥

క॥ పరతత్త్వమెఱిఁగి సంక
ల్పరహితమయి బుద్ధితనదు ♦ మాపు సదుప న
శ్వరమోత్కృష్టపదవిఁ జెం
ది రాజిలెడు నతఁడు గాంచు ♦ దివ్యసుఖంబున్॥

క॥ శిష్టార్జితమునఁ బ్రదుకుచు
నిష్టార్థము లర్థిజనుల ♦ కిచ్చుచు మది సం
తుష్టిం జేసి మనుజు సుఖ
పుష్టి గలిగి చెలఁగుచుండ్రు ♦ పూజ్యులు వసుధన్॥

క॥ తలిదండ్రుల మన్ననయును
గలిమియు సత్సతియు విద్య ♦ గడు నెయ్యమునన్
జెలిమి సలుపు స్నేహితులుం
గలిగిన సుఖ మనఁగ నొందు ♦ గల్లడె నరునకున్॥

క॥ నవరసగుంఫితమై న
త్కవివిరచిత మయిన నాట ♦ కమొ కావ్యంబో
యవలోకించిరసజ్ఞుల
కవిరళ మగు సుఖము సత్య ♦ మై పరిఢిల్లున్॥

క॥ మనుమలు విద్యాధనులై
తను గొల్వఁ గుటుంబభరము ♦ తనయుఁడుతాల్పన్
గనుచుఁ బరతత్వచింతన
మొనర్చు సతి పతియుఁ గాంతు ♦ రున్నతసుఖమున్॥

క॥ కలవిద్యలెల్ల శిష్యుల
కలఘుక్రియఁ గఱప నిపుణుఁ ♦ డై సభవిద్వత్
కలశార్ణ వశశి యని స
భ్యులమెప్పొం గిన సుఖముఁ ♦ బొందు గురుఁడెదన్॥

క॥ మల్లెలతావిఁ బెరసి తగు
చల్లని గాడుపులు వీవ ♦ సమవిద్యాశ్రీ
నుల్లసిలు సతీయుతముగ
నల్లన మృదుగీతి వినిన ♦ యతఁడు సుఖించున్॥

క॥ నిండిన విద్వత్సభ నె
క్కుండను బ్రతివచన మీయఁ ♦ గాసమి సధ్య
క్షుం డెఱిఁగి గారవించినఁ
బాండిత్యముకల్మి నతఁడు ♦ నడయు సుఖంబున్॥

క॥ తనకుం బరమాత్ముం డిడునది
కనకంపుంగని యుబుచుం ◆ గను దృష్టి నాయెన్
దినములు గడిపెను వరుండ
త్యనుపమసుఖ మనుభవించ ◆ నప్పుడు భువిన్

క॥ అకలంక మగుచు నొవ్వక
యొకవిషయము నంద నిలిచి ◆ యొండెఱుంగక పా
యక యానందముచే ని
ర్వికల్ప మగుమనసు సూవె ◆ వెలయుసుఖమనన్॥

క॥ అమ్మా సుఖ మన నెయ్యది
యిమ్మహి నది గాంచి మనెద ◆ రెవ్వరనిన నా
కెమ్మెయి నోచెను దాని
దమ్మున కెఱిగింప మదిని ◆ దలంచి నుడివితిన్॥

సంపెంగ

మనీషాపంచకము.

పంచదశపుష్పము.

శ్రీకరలోకానీకశు
భాకర! పరమాత్మ! నేత్రపద్మోద్భూతశో
భాకర! విలాసభక్త వ
శీకర! యనఘామరదేవ సేవితచరణా!

క॥ ఒకనాఁ డాచార్యులు కా
శీకాపురికి నేగుత్రోవ ♦ శివుఁడంత్యజుపో
లికరాఁగని “పోపొమ్మిం
కొకించుకతొలఁగు” మనిన ♦ వాఁడిట్లనియెన్॥

గీ॥ అన్నమయ వికారమునుండి ♦ యదియొ? లేక
జీవమువలననుండియో ♦ జీవమొక్కొ?
దూరముగఁజేసి నోసరింపఁగోరి పొమ్మ
పొమ్మనుచుఁ బల్కెదవు తెలు ♦ పుమి యతీంద్ర!॥

వ॥ అనిన శ్రీశంకరాచార్యుండిట్లనియె.

చ॥ అమరగణాశ్రితాంబువున • నంత్యజనాశ్రయమౌజలంబునన్
గమలహితుండు బింబితుఁడు • కాంచనమృద్ఘటవాసమంబరం
బమరునె భేదమయ్యచలహర్షసు • బోధనవార్ధినైనత
త్త్వము దెలసేఁడు విప్రుఁడును • వాఁడొరుఁడన్ భ్రమగల్గ నేర్చునే

చ॥ కలను సుషుప్తిలోఁ దెలివి • గల్గినయప్పుడు నెక్కరీతిగన్
వెలుఁగుచు బ్రహ్మలాదిగఁ జి • పీలికముల్ తుదిగా జగంబులో
గలయవితానమై నెగడు • జ్ఞానమె నేనెఁ నొండు లేదనాఁ
గలశ్వపచద్విజుల్ గురుని • కై నడిఁబూజ్యులు నాదుబుద్ధికిన్॥

శా॥ తానే బ్రహ్మము మూఁడులోకములుఁ జై • తన్యాకృతుల్ మాయచే
గానంగానగు సర్వమున్ గడమ నేఁగల్పింతునంచున్సుఖ
శ్రీనిత్యంబగు నిర్మలాత్మ నెపుడున్ • జింతించువాఁడంత్యజుం
డేనిన్ సద్విజుఁడేని సద్గురునిగా • నీక్షింతు బుద్ధిన్ సదా.

ఉ॥ శ్రీగురువాక్యపద్ధతి న • శేష జగంబు నశించు శాశ్వత
శ్రీగను బ్రహ్మచింతనముఁ • జేయుచు బుద్ధికి శాంతిఁ గొల్పి భూ
తాగమదుష్కృతద్వయము • నారసి జ్ఞానపరాగ్నిఁ గాల్చుచో
నిగికిన యొస్సంచితము • నేర్ప శరీరము నాదుబుద్ధికిన్॥

మ॥ ఎదిత్రిగ్యబ్బర దేవసంఘములచే • నేనంచుఁ బల్కించు నిం
కెదిస ర్వేంద్రియ హృచ్ఛరీర విషయా • హీనప్రకాశాకర
బెడిస్శ్చేతనసంవృతం బగుచు ఛా • యే శాకృతిన్ వెల్గునన్
యస్వది జ్ఞానంబని కాంచు యోగనిరతుండాచార్యుఁ డౌ బుద్ధికిన్

ఉ॥ ఏపరమాత్మచిత్కళ శ◆చీశముఖామరసౌఖ్యవార్ధి యా
నేపరమాత్మఁగాంచి మును◆ లెంతయుశాంతమతిన్ సుఖింపనా
నాపరమాత్మసౌఖ్యసిధి◆నాత్మనెఱుంగుచుఁదానె బ్రహ్మవా
నేపురుషుండతండెతగు◆నింద్రనతిన్ గొననామబుద్ధికిన్॥

క॥ అని శ్రీశంకరులద్వై
తనిరూఢిం బల్కినట్టి◆ తత్త్వార్థంబున్
గని తెనిఁగించితిఁ గైకొను
మనంత తేజోనిధీ! మహాత్మ! చిదాత్మా!



శ్రీ వాణ్యై నమః

సంపెంగ

ధూమశకటము.

షోడశపుష్పము.

గుహలు.

(నంద్యాలప్రాంతమున)

ఉ॥ మున్నుగుణాఢ్యులైనసుర ♦ ముఖ్యులు వాయువిమానగాముల
చిన్నతతంబు విందు మదె ♦ చూడ్కుల కింపగు యాంత్రికాంతరా
చుచ్చుఖలీల వచ్చె నను ♦ చోద్యపువాగెడుగంట దెల్ప 'నె
జి'న్నడదెంచి తాకెనిదె ♦ చెచ్చెర సాగెను బండి వేడుక॥

ఆ॥ వె॥ మల్లెమొల్ల జాజి ♦ మాలతి సంపెంగ
లందుఁ గల్గు తావు ♦ లంది వచ్చి
జనుల కిచ్చు గాడ్పు ♦ ననుకరించుచుఁ దెచ్చి
దించు రైలు వివిధ ♦ దేశజనుల॥

గీ॥ భూమిఁగల మృగ ఖగపురీ ♦ పుణ్యనదులు
వివిధ సుమ ఫల భరిత మా ♦ వృక్ష తతియుఁ
గొల్వ మనల నెదుర్కొనెఁ ♦ జెల్వు మీఱ
నాచు భ్రమఁ జెందె మది ♦ [illegible]ల టంచు మఱచి

ఉ॥ గుట్టలు మెట్టలు న్గుహలు ◆ గొంకలు వాగులు దివ్యమానదుల్
పట్టణముల్ వనంబులును ◆ బల్లెలరణ్యము లొక్కరీతిగా
దిట్టతనంబునం దినుగు ◆ దివ్య మునీంద్ర చయంబు వోలెం గ
న్పట్టుచు నగ్గిబం స్లు కను ◆ పంపువుగాం జనం జొచ్చె నెంతయున్ ॥

క॥ అల్పమగుతప్పు నొనరిచి
కల్పాంతమువఱకు శిక్షం ◆ గను సరుం డనుచున్
దెల్పు క్రియం బిన్న గుహాయు న
నల్పం బగుగుహాయు పరుస ◆ నవసరె [illegible] జనున్ ॥

క॥ ఆపదలవెంట నాపద
లేపు మొసి వచ్చి హృదయ ◆ మేర్పుత నీ ధృతిం
జేపట్టెను సన్మార్గము
చూపట్టి విధాన నదులు ◆ సుస్థి [illegible] ॥

సీ॥ [illegible] నొకకొంత ◆ ఘూసంబు వినువీధి
కెగయు [illegible] ◆ [illegible]
నావెన్క [illegible] వెచ్చు ◆ [illegible]
టయం [illegible] ◆ [illegible] మొం [illegible] సులకం
[illegible] ముసుపుం [illegible] ◆ [illegible] బోలెం [illegible]
[illegible] ఎత్తి వెంగ్గట ◆ [illegible]
జయవాత శ్రీ [illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]

సీ॥ కాంత నిది యేమి చిత్రమో ♦ యనుచు తప్పు
వాలుపకే దృష్టి సగ్గిరి ♦ [illegible]
చూచుచు [illegible] ♦ [illegible]
వనముగాల్చు హుతాశనుం ♦ [illegible]

క॥ సర్వాత్మకు నేర్పుకలము
సర్వాదిగలఁ గానుపించె ♦ [illegible]
సర్వేశ్వరుఁడు జగముల
సర్వాంతర్యామి యనెడు ♦ [illegible] వెలుపుమిక

క॥ త్వరితగతి నేంగకటము
[illegible] ♦ [illegible]
[illegible]
[illegible] వెలుపుచుఁ [illegible]

[illegible]

శ్రీవాణ్యైనమః

సంపెంగ

సప్తదశపుష్పము.

మోతీమహాలు.

(విజయనగరము)

క॥ శ్రీకరలోకానికి శు
భాకర పరమాత్మ నేత్రపర్యాప్త్యాశ్లో
భాకరవిలాస భక్తవ
శీకర యవధారు దేవ సేవితచరణా॥

మ॥ ఘనతిన్ పద్దిలుమామగారు కడువేడ్కన్ వచ్చి గన్పింపమే
మును బెన్మూర్చ్చుట జూచి వచ్చితిమి మేల్ముత్యాలసౌధంబు దా
నినె "మోతీమహా" లండ్రు నిక్కముగ నన్నింటన్ గళింగాఖ్యనొ
ప్పినరాష్ట్రంబున రాజధానిసభ నేడ్జేర్కొండ్రు పెద్దల్గుణా॥

స్రగ్ధర॥ కనకస్తంభప్రదేశాగ్రముల నిలిచి బల్లడమ్మాల్చి కేలన్
ఘనవజ్రాలంకృత ఖడ్గవచము లలరన్ గ్రామరత్న ప్రవీణుల్
తనుగోల్పొన్ త్రిహస్తుల్ దనర గెలకుల న్నద్దయున్ బ్రీతిసింహా
సనమారోహించి వేడ్కన్ జనపతి నెగడున్ స్వర్గభోగప్రయుక్తిన్॥

లయగ్రాహి॥

తెల్లనయి మస్యములు• మల్లెలై పుష్పములు• అల్లయవెవాసి కొన
అల్లుకొనివల్లి
సుల్లసుమనస్సులను• గొల్లలుగ జెక్కురకు• త్రుల్లపటవాళ్ళిలు
క్రియ• సల్లలితలీలన్
జల్లనయి నెన్నులకు• నుల్లములవజ్ఞను• కెల్లరకు ముందు
గల• దిల్లనెడి భ్రాంతిన్
గొల్లగొనమల్లె విల• ప్రిలై నెమ్మకొనిలుచు• బల్లి దఫుటద్ద
ముల• చెల్లుబడి నారా॥

మానిని॥ కుంపనము గోసి• కూర్మి నొనర్చుట• కునడియారము
లొక్కయెడన్
ఎందు నొనర్చుచు• వీనుల కింపగు• వీణియరావము
లొక్కయెడన్
చందనకాష్ఠల• సన్ముదుపాత్రిల చారు• విచిత్రము
లొక్కయెడన్
జెందిన మోదము• చేగిన దంతపు జిల్గుపను
ల్గలవొక్కయెడన్॥

స్రగ్విణి॥ ఆట లాడంగ మే• లైనకూటంబులున్
సాటి లేనట్టి వజ్రాలపీఠంబులున్
మేటిగ్రంథాళిచే• మించుకూటంబులున్
గోటులైనట్టి తా గూర్చు పీఠంబులున్॥

సుగంధి॥ గోడ క్రిందివైపు పచ్చఁ గూర్చి కట్టినట్లుగన్
గోడ మధ్య వజ్రరాజిఁ గూర్చి నాటి నట్లుగన్
గోడ పైసగంబు కెంపుఁగొంచుఁ జెక్కినట్లుగన్
జూడఁ జూడ నొప్పె నాత్మఁ జోద్య మొందునట్లుగన్॥

లయగ్రాహి॥ వింత లగురోచులుని తాంతముగ వెల్గి పయి చెంత
లను బర్వుచు దిగంతములు నిండన్
బంతమున మీరుచు సభాంతరపురత్న రుచి కంతు డిడు
దీపతతి మంతుఁ గని యుండెన్
దాంతులుఁగ వ్రేలుచు దినాంతమణుల దివ్వె వెలిగింతు
రనుగాజు పను లింత లనకుండెన్
గొంతవర క్షేవివరింత మనఁ జూచి వినుతింత మనరాక
సభ భ్రాంతి నిడుచుండెన్॥

క॥ వినుతి గొన న్దగు శ్రీవిజ
యనగరితద్రాజవంశ మాచంద్రార్కం
బును వృద్ధి నొంద నొనరుపు
మనంతగుణభాసిత! పరమాత్మ! మహాత్మా!

గీ॥ మాన్య శ్రీవిళంబి మాఘశుద్ధంబున
భాను వాసరమున బాంధవాది
యుతుఁడ నగుచు వచ్చి యితరులచ్చట లేక
యున్నంటఁ జేసి కంటి మొప్పుకతన॥

శ్రీ వాణ్యై నమః

సంపెంగ

అష్టాదశపుష్పము.

నక్షత్రశాల.

(విశాఖపట్టణము చుక్కలమేడ.)

క॥ శ్రీకర లోకానీక శు। భాకర పరమాత్మ నేత్రపర్వాద్భుతశో
భాకర విలాసభక్తవశీకర యవధారు దేవ సేవితచరణా।

ఉ॥ మెచ్చుచు మామగారు తనమిత్రజయంబున కెంతయున్మదిన్
హెచ్చిన వేడ్క మమ్ముఁగని యిక్కడి చుక్కలమేడఁ జూడఁబో
వచ్చును నేఁడె యంకితపు వారధికారులు వారిపంపునన్
వచ్చెని వే కనుండు శుభవైఖరి జోడుగుఱాలబండ్లనన్॥

క॥ అక్కడిమంత్రులు వీరికి
నెక్కువమిత్రంబు లగుట నేర్పాటుల వా
రొక్కగడియలో నొనరిచి
మక్కువతో నిట్టకు వర్తమానము ననుపన్॥

ఉ॥ ఎట్టివిచిత్రము ల్గనన నెంట సమస్త జనుల్గనుంగొనం
గట్టడి చేసి ని[illegible]సుమదిఁ గౌతుకమున్ దెడివెూమగారు [illegible]
బుట్టువు[illegible]యున్, బుత్రులుఁ బుత్రికలల్లు రేను మే
ల్చుట్టములున్, హితుల్, [illegible]
చ॥ [illegible] బా
ల్లు నిలువ మేడపైకిఁ జనుచున్ దగురీతిని [illegible] యంత్రసా
ధనములు వానిఁ ద్రిప్పెడివిధానపిదు [illegible] సత్పథం
బున గుటిఁ జేసి యంత్రముచు బొల్పుగ నిల్పి కనుంగొనుండనన్॥
క॥ త్రిక్కటిసి మబ్బు గవియుటఁ
జుక్కలఁ గన నేర వయ్యె సూక్ష్మపుదృష్టుల్
మిక్కుటముగు చీకటిలో
నెక్కొను వస్తుతతిఁ బోల్ప నేరనిభంగిన్
ఆ॥వె॥ యంత్రసాధనమ్ము లమరుటకై నరి
పడినచిన్న గదికిఁ బైని పెంకు
కప్పు లేదు యంత్రమొప్పు విధమెల్లఁ
గానుపించు నట్లుగ వివరింతు॥
ఉ॥ చాలఁ బ్రశస్తమౌ నసుపుఁ జక్కనికంబ మొనర్చి దానిలో
మేలగుయంత్రసంతతులు మిక్కుటమై కనుపట్టఁ బైదెసన్
గీలమరించి దిగ్వితతికిం దిరుగం గల పెద్దగొట్టమున్
నేలకు నింగికి [illegible] నిల్పి [illegible]ంచుక యేటవాలుగన్॥

ఉ॥ దానికి లోన దర్పణము లాకసమందున వానిపైఁ బడిన్
భానుఁడు లోనుగాఁగల నభశ్చరసంతతి గాంచ నొప్పు సు
జ్ఞానులు జ్యోతిషజ్ఞులు సకంపనులై కనుఁగొంద్రు తక్కరు
ల్గానఁగ నిట్టియంత్రతతి గల్గక యుండిన శక్యమెట్లగున్॥

క॥ గ్రహనక్షత్రగణంబు లహ
రహం బెచట దిరుగు నిలుచు ననుసరించుచు లలిన్
విహితగతిఁ దెల్పు పుస్తక
మహీనగతిఁ జూచి తత్క్రియ లరయుచుంటన్

క॥ ఆయంత్రమునకుఁ బ్రక్కఁగ
నాయింగ్లాండను దేశ మందగు కాలఁ
బీయది యనుగడియారం
బాయత్తమై నడచుచుంట నది గంటిమటన్॥

ఉ॥ అప్పుడు వాండ్రు మింటిదెస కడ్డముగా నొకగింత పోల్కిఁ జై
కప్పిన రేకువాకిలిఁ బ్రకాశయుతం బగు మేల్తిదిక్కుకై
ద్రిప్పుచు యంత్రరాజమును ద్రిప్పి దివాకరుఁ డల్లవాఁడె నే
డొప్పఁగనుంగొనుండనుచు నొయ్యన ద్రోవఁదొలంగి నిల్వఁగన్

క॥ ఒక్కొకరె చూచి వచ్చిరి
మిక్కుట మగుహర్ష మొదవ మిత్రుని నేనున్
జక్కఁగఁ గనుగొంటి నచటఁ
బెక్కనచిన్నద్ద మొకటి [illegible]గొనకతనన్॥

ఆ॥ వె॥ ఎడమకన్ను మూసి కుడమకన్ను తెఱచి
యద్దమందు లక్ష్య మమర నిలిపి
చూడ సరనిముసము గోడఁగా నుండి యా
వెనుకఁ గొంత వెలుఁగు గనఁబడియెను॥

ఉ॥ బింబము చందమామకును బెద్దదియై కనుపట్టె దానితే
జం బతిశాంతతం బౌరసెఁ జల్లని తెల్లనిరూపు తోఁచె దా
నం బరికింప నీలములనందగుఁ జుక్కలు కొన్నితోఁచె న
య్యంబరచారి నట్లు గని యందఱము న్వన ముగ్గనుంగొనన్॥

క॥ మది నెంచి మేడ మెట్లన్
ముదమున డిగి కొంత నడువ మునుశృంగారా
స్పదములగుపూలమొక్కలు
పొదలె నినుపతీవె తమకుఁ బొలిమేఱనిడన్॥

సీ॥ తీగె లల్లి నయట్లు తీర్చి కుంపట్లలో
నొకచోటఁ జెంగల్వ లొప్పుచుండె
నాకులుఁ బూవులు నందంద విలసిల్ల
నొకచోటఁ బొదరిండ్లు నొప్పుచుండె
గలువలుఁ దామరల్గడుఁ దావు లీనంగ
నొకచోటఁ గొలఁకులు నొప్పుచుండె
రాణివాసోఁటనఁ బోలె రాజిల్లి చలువకై
యొకచోటఁ [illegible] లొప్పుచుండె

నక్షత్రశాల.

గీ॥ సొగసగు చిగురుటాకులసొంపు లొకట
విచ్చితావుల వెదజల్లు విరులు నొకటఁ
బండి ఘుమఘుమవాసించుఫలము లొకటఁ
గన్నుగవపండువొనరింపఁ గల్గి వెల్గె॥

క॥ తరువాత రాజనగరుం
బరికించితి మపుడు మబ్బుపాయుట రిక్కల్
విరివిగఁ గనఁగు నన స
త్వరముగఁ జని కాంచితిమి హితంబగుకతనన్॥

మ॥ ప్రభతో వెల్గుశనిగ్రహం బపుడు గన్పట్టెన్ నభోవీథి స
త్సభలో రాజకిరీటమో యనఁగ మధ్యన్వజ్రము ల్గూర్చిన
ట్లుభయప్రాంతము లిందనీలములతో నున్నట్లు మేల్ముత్యముం
శుభలీల న్సరముల్ ఘటించి తుదలం జుట్టించి నట్లొప్పగన్॥

క॥ ధగధగ వెల్గెడి తేజం
బగణిత మగుకిరణజాల మార్యస్తుతమై
మిగుల నొకవంక నొకమెలి
కిగ శుక్రగ్రహము కంటికి న్గన్పించెన్॥

ఆ॥ వె॥ మినుకుమినుకు మనుచు మింట నొక్కొకచుక్క
వెలిఁగి తిరుగులాడు[illegible]తోఁ జెం

విడిచఁ జంద్రబింబ ముదయింపదానిపై
పున సమర్చ్చయంత్రమున గనునెడ॥

క॥ మనమెప్పు డాకసంబునఁ
గనుంగొనెడిదానికంటె ఘనమై బింబం
బు నెగడెఁ సుధారస మొలుకు
ను నాఁగ సొగ సగుచుందోచె నొక్కొకచోటన్॥

శా॥ రాజై పుట్టి తశేషజీవతతి సంరక్షింప రంచు న్సుర
త్రాజత్కీర్తియుతు న్సుధాబ్ధితనయుం బ్రార్థింపనన్నంబిడన్
రాజుత్స్వేచ్ఛఁగ శాశ్వతంబుగ యథార్థం బట్లుగాకుండినన్
జేజేలువ్వాయటంచుఁ బల్కుదురె చర్చింపన్ బుధు ల్చందురిన్॥

భు॥ మది స్వేచ్ఛచుం బందమూమఁ గనుం గొ
న్నదిక్కుం దొలంగించిన్ యాత్రిరాజం
బు దివ్యంబుగా వెల్గు పూజ్యస్వరూపుం జూ
పుదుం జూపుఁ డన్నట్లు పొల్చె న్విరానన్॥

ఉ॥ పున్నమచందురుంగళలఁ బోలి బృహస్పతి మింట వెల్గఁగాఁ
జన్నివిభూతిరేఖలను జెల్వగుమోమునఁ దీర్చి దిద్దిన
ట్లున్నవి కొన్ని చుక్కలట నున్నవిలే వసుస్నాతోచెన్
ట్లన్నియుఁగాంచి వచ్చితిమి [illegible] బరమాత్మ నీకృపన్॥

నక్షత్రశాల.

క॥ చుక్కలు, మొలుకులు గ్రహలు
సక్కజముగఁ గానవచ్చు ననువిశదమ్ముగ్
జక్కఁగ విమర్శఁ జేసిన
నొక్కొక మండల మనఁగ నొప్పునది తగఁగా

మ॥ శివుని న్వేడుటయో, జగజ్జనని సంసేవించుటో, లేక కే
శవునిం గొల్చుటొ శ్రీసతిం గనుటొ, యబ్జ్వోటరు ల్చాలఁ బె
ద్దవియు న్నైహాయటంచు నవ్వకుఁడి చిత్రంబుం గనుంగొన్నచో
నెవరెద్దాని నుతింప కుండ్రినుచు మీరీక్షింపుఁడీ సత్కవుల్!



శ్రీ వాణ్యై నమః.

సంపెఁగ

ఏకోనవింశత్పుష్పము.

ఢిల్లీ పట్టాభిషేకోత్సవ నవరత్నములు.

క॥ శ్రీఁ బలె సత్క్షత్రియ
వీరార్హస్థానమై భు • విం దగు పీఠం
బారోహించు ధరాధిపు
భూరి సుగుణగణ నిధానుఁ • బ్రోవుము వాణీ!॥

సీ॥ శిథిలమౌ కోటలెఁగి ర • క్షించి యుద్గ్రంథంబు
లొప్పు భాండారంబు • లుంచినారు
బహు దేశజనుల సం • భావించి పోషించు
విద్యాలయములు స్థా • పించినారు
ప్రజల సత్సౌఖ్య సం • పద నెంచుకొని ధర్మ
వైద్యశాలలు గట్టఁ • బంచినారు
పరిశుభ్ర మారోగ్య • పరిపాకమని మున్సి
[illegible]పాలిటీ సంఘ[illegible] • ర్పరచినారు

సంపెంగ.

గీ॥ పుడమి నింగ్లీషువారి ప్ర • భుత్వమందు
గలుగు మేళ్ళెన్ని తెల్ప శ • క్యంబుగాదు
దానికి ఫలంబు విశ్వాస • ధర్మమొకటె
సద్గుణాన్విత! ధరఁబ్రోవు • సార్వభౌమ!

సీ॥ సర్వశాస్త్రజ్ఞాన • నిర్వాహణక్రియా
సాధనంబని తెల్ప • జాలెనెద్ది
హృద్యానవద్య స • ద్విద్యాధికుల కున్న
తోద్యోగ దాతమై • యొప్పెనెద్ది
ఆర్య నిశ్చలమనో • ధైర్య సద్గుణరాజి
ఘంటాపథంబుఁగాఁ • గ్రాలెనెద్ది
భరతఖండ ప్రజా • పరిపాలనక్రియా
దక్షనైపుణిఁగల్గి • తనరెనెద్ది

గీ॥ పరమధర్మ నిరూఢితోఁ • బఱఁగెనెద్ది
శాశ్వతైశ్వర్య లక్ష్మీప్ర • శస్తమెద్ది
యట్టి పలాణరాజ్యము నేలు • గట్టితేని
సమ్మతిని గావు పంకజా • సనుని రాణి!॥

సీ॥ మతమెట్టిదైన స • మ్మతమె మాకని తెల్పి
ప్రజకిచ్చునభయ సంపద • హితంబు
వరపూర్ణ విద్యా ప్ర • వరులు వాద మొనర్ప
సభ న్యాయ్యమొనరించు • సమరసంబు

సంఘమునకు మేలు • సంఘటించుటకుం గా

స్సి ల్మెంబరులుగఁ జే • ర్చిన విధంబు

విశ్వాదరణరాజ • విశ్వాస మొసరించు

ఘనులకు బిరుదులి • గల బలంబు

గీ॥ బరగ నినుఁడ స్తమింపని • ధరణి నేలి

జనులపై ననురాగ ని • శ్చలతనూని

ప్రభుత నెరపెదరింగ్లాండు • ప్రభువులార

యట్టి రాజేంద్రుఁ బ్రజతోడ • వర్ణ ము మన్ము॥

సీ॥ అధికమౌ పైరు ప • స్యాధారమగువాదు

రదిలేకయును బండు • టద్భుతంబు

భూమి పండని దేశ • ములకు దుర్భిక్షమ

ప్రదది కానఁబడమి య • త్యద్భుతంబు

వివిధ సంగరము లు • ర్వీనాయకుల కందు

రది శూన్యమై తోఁచు • టద్భుతంబు

కుంభినీపతిమ్రోలఁ • గొల్వుభీకరమటం

ప్రదది సౌఖ్యమగుట య • త్యద్భుతంబు

గీ॥ వసుమతినిఁగాలువలు మంచి • వర్తకంబు

వీరరాజ్ఞ్యాత్రి జీవిత • వేతసంబు

లమర! నిమ్మాండ్కి ప్రజఁబ్రోచు • టదిదిగాదె?

యట్టి ప్రభుశక్తి రక్షింపు • మమరవాణి!

సంహారం

సీ॥ లేఖరి లేని మే • లిమి నచ్చు గ్రంథ
ములఁ జూపు యంత్రము • ల్వెలిసె నేఁడు
చెంగట లేని నె • చ్చెలుల పోలికఁ దూపు
ములఁ జూపు యంత్రము • ల్గలిగె నేఁడు
స్థానము లేని చ • క్కని బొమ్మ నాటకం
బులఁ జూపు యంత్రము • ల్వెలిసె నేఁడు
అలసట లేని గా • యకుల కంఠస్వరం
బులఁ జూపు యంత్రము • ల్వెలఁగె నేఁడు
గీ॥ దూరమగు వార్త • చేరువై తోఁచె నేఁడు
మఱియు నెన్నెన్ని మేల్పను • ల్వఱలె నేఁడు
సత్ప్రభుని భూప్రజను వారి • సంతతులను
జగము లెఱుఁగ సంరక్షింపు • నిగమవేద్య!॥

సీ॥ తాళపత్ర గ్రంథ • తతి మూలఁబడె ముద్ర
ణా యంత్రశాలలు • స్థితి వహింప
కాల్నడ బండ్లమా • ర్గములు దూరములయ్యె
ధూమయానముల సం • తోష మొప్ప
చమురు దివ్వెల కాంతి • సద్దుసద్దుగ దోఁచె
గాలిదీపంబు ల • గ్గలికఁ జూప
కూప జలంబు లె • క్కువ కష్టముగనుండె
జలయంత్రమార్గము • ల్సౌఖ్యమీయ

స ం పె (గ.

గీ॥ ఏ ప్రభువు వంశకర్తల • యేలుబడిని
నిట్టి సౌఖ్యంబులొందవె నీ • యిండియాకు
నట్టి మొదవజార్జి వి • ఖ్యాత యశుఁడు
చక్రవర్తియగాఁ బోషింపు • శారదాంబ!॥

సీ॥ తండ్రికిఁ బూర్వమే • తన యవ్వకైవసం
బైన దేశముమీఁది • హర్షమేమొ
తనతండ్రియాజ్ఞ చేఁ • బినతండ్రి పాలించు
గౌరవశ్రీ సదా • చాగమేమొ
తాము దేశాటనా • ర్థమువచ్చి స్వప్రజా
దరము మెచ్చిన నాఁటి • ధర్మమేమొ
రాజకుటుంబము • పై జను ల్జూపించు
భక్తివిశ్వాసాను • రక్తియేమొ

గీ॥ యిదివరకు హూణరాజన్యు • లిడని ప్రేమ
శ్రీకరంబగు పట్టాభి • షేకదీక్షఁ
గరిపురంబునఁ గావింపఁ • గలిగె నేఁడు
దంపతుల నింద్రప్రేమ ర • క్షింపుమమ్మ!॥

ఉ॥ గౌరవసీమయై భరత • ఖండ నివాసుల నేలినట్టి వి
క్టోరియ మానుమన్నఁడు కఁడున్నద మెప్ప జనాళిభక్తికై
వారము సేయ ధర్మజుని • వై ఖరిఁగీర్తిగడింప సన్నుతా